మన సమగ్ర

# ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY








| రాజన్న సిరిసిల్ల | మంగళవారం | 07.07.2026 | సంపుటి : 01 | సంచిక : 182 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | TUESDAY | 07.07.2026 | Volume : 01 | Issue : 182 | Pages : 12 | Cost : 2/- |


## ముఖర్జీ సేవలు నిరుపమానం

**- దలైలామాతో అనుబంధం గుర్తు చేసుకున్న కిషన్ రెడ్డి**



**హైదరాబాద్,జూలై 6 :** శ్యామప్రసాద్ జయంతి, దలైలామా జన్మదినం సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. మిగతా2లో...

### ముగ్గురు పిల్లలున్న జంటలకు
## 5వేల నజరానా

**- ఎపి ప్రభుత్వం కీలక ఆదేశాలు**

**అమరావతి,జూలై 6 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జనాభా సమ తుల్యతను కాపాడటం , కుటుంబ సంక్షేమాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఒక వినూత్న నిర్ణయాన్ని తీసుకుంది. రాష్ట్రంలో ఎక్కువ సంతానాన్ని మిగతా2లో...



## బండి భగీరత్ బెయిల్‌పై ముగిసిన వాదనలు

**- తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు**

**హైదరాబాద్,జూలై 6 :** పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో వాదనలు ముగిశాయి. భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేయవద్దని బాధితురాలి తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. మిగతా2లో...

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట

**- ఎకో టూరిజం పార్కుల అభివృద్ధికి చర్యలు: పర్యాటకంపై సమీక్షలో సిఎం రేవంత్**



**హైదరాబాద్,జూలై 6 :** తారామతి బారాదరి, దుర్గం చెరువులను పూర్తిస్థాయి పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పర్యాటక కేంద్రాలను గుర్తించి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధికి అసవరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో పర్యాటకశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. మంజీరా, దిల్‌కుషా గెస్ట్ హౌస్‌లను ఆధునికీకరించాలని.. టూరిజం హబ్ డెవలప్‌మెంట్ పథకం మిగతా2లో...



### కాళేశ్వరం ఎనిమిదో వింత అన్న పెద్దమనిషి
## అసెంబ్లీకి రావాలి: పొంగులేటి

**హైదరాబాద్,జూలై 6:**కాళేశ్వరం కట్టింది, ఓపెన్ చేసింది బిఆర్‌ఎసేనని.. కూలింది తమ హయాంలోనే అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. బిఆర్‌ఎస్ కు చిత్తశుద్ధి, నిజాయితీ ఉంటే..కాళేశ్వరానికి ఈ గతి పట్టేది కాదని అన్నారు. మాజీ సిఎం కెసిఆర్, బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పై పొంగులేటి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మిగతా2లో...

### బిజెపి కార్యాలయంలో శ్యామాప్రసాద్
## ముఖర్జీ జయంతి

**- ఘనంగా నివాళి అర్పించిన నేతలు రాంచంద్రరావు, దత్తాత్రేయ**

**- కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల తీరుపై మండిపడ్డ రాంచంద్రరావు**

**హైదరాబాద్,జూలై 6 :** జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయతో పాటు పలువురు పార్టీ నాయకులు మిగతా2లో...



### ఆరు రోజుల పాటు ప్రధాని
## విదేశీ పర్యటన

**● ఇండోనేషియాకు చేరుకున్న ప్రధాని మోడీ ● గగనతలంలో యుద్ధవిమానాల ఎస్కార్ట్ ● ఘనంగా స్వాగతం పలికిన ఇండోనేసియా అధ్యక్షుడు**



**న్యూఢిల్లీ,జూలై 6 :**ప్రధాని నరేంద్రమోదీ ఇండోనేసియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనకు అరుదైన గౌరవం లభించింది. మోదీని ఆ దేశం ప్రత్యేకంగా స్వాగతించింది. ఆయన ప్రయాణిస్తున్న విమానం జకార్తా గగతనలంలోకి ప్రవేశించగానే.. ఆ దేశ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాలు ఎస్కార్ట్‌గా వచ్చాయి. ప్రధాని మోదీ విమానాశ్రయానికి చేరుకోగానే ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పంచుకున్నారు. తాను జకార్తా చేరుకున్నానని.. ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికిన తీరు తనను ఎంతగానో కదిలించిందని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో ఇరు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత పెంచే లక్ష్యంతో ముందుకు వెళ్తామన్నారు. ఇండోనేసియాలో పర్యటన ముగిసిన అనంతరం ప్రధాని మోదీ జులై 8న ఆస్ట్రేలియా మిగతా2లో...



## అయోధ్య విరాళాల దోపిడీ వ్యవహారం

**దేశానికి బిజెపి క్షమాపణలు చెప్పాలన్న పొన్నం**

**సిద్దిపేట,జూలై 6 :** అయోధ్య విరాళాల చోరీపై బిజెపి దేశానికి క్షమాపణలు చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. జేపీ నాయకులు.. రాముని పేరుతో, అక్షింతలపై విరాళాలు అడుక్కున్నారని విమర్శించారు. బీజేపీ నాయకుల అవినీతిని గుర్తించి అయోధ్య ప్రజలే ఆ పార్టీ ఎంపీని ఓడించారన్నారు. ఈ విషయంలో బీజేపీ స్పందించి.. దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శ్రీరామునికి రామ జన్మభూమిలో రామ మందిర విరాళారం నిర్మాణానికి ప్రజలు ఎవరి స్థితికి తగ్గట్టు వారు విరాళాలు ఇచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. విరాళాల్లో కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని ఆరోపించారు. రాజకీయంగా ఎదగడానికి రాముని పేరును కమలం పార్టీ వాడుకుందని ఆరోపించారు. రాజకీయం వేరు, భక్తి వేరని మంత్రి తెలిపారు. ఈ విషయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా, యూపీ ముఖ్యమంత్రిదే బాధ్యత అని అన్నారు. రాముడి హుండీలోని విరాళాలను ఎత్తుకెళ్లడం దేశ ప్రజలకు అవమానకరమన్నారు. భక్తి పేరుతో, రాముని పేరుతో రాజకీయం చేసే వారి రంగును మిగతా2లో...

## జూన్ 2028 నాటికి ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి

**● కార్మికుల భద్రతకు ఎలాంటి రాజీ లేదు ● ప్రాజెక్టు పూర్తితో 4.01 లక్షల ఎకరాలకు సాగునీరు ● టన్నెల్, రిజర్వాయర్లు, కాలువల పనులు సమాంతరంగా పూర్తి ● మూడింతలు పెంచిన సిబ్బంది... ఆధునిక యంత్రాలతో పనులు వేగవంతం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్,జూలై 6 :** దక్షిణ తెలంగాణ రైతుల దశాబ్దాల కల అయిన ఎలిమినేటి మాధవరెడ్డి శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టును జూన్ ?2028 నాటికి తప్పకుండా పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అదే సమయంలో టన్నెల్ పనుల్లో పాల్గొంటున్న కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని ఆయన తేల్చిచెప్పారు. ÷రిళిమవారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన మంత్రి, ఈ ప్రాజెక్టు కేవలం ఇంజినీరింగ్ నిర్మాణం మాత్రమే కాదని, దక్షిణ తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షకు రూపం ఇవ్వడమేనని పేర్కొన్నారు. ప్రభుత్వం అవసరమైన నిధులు, భూసేకరణ, సాంకేతిక అనుమతులు, పరిపాలనా అనుమతులను వేగంగా పూర్తి చేసి పనులు నిరంతరాయంగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. టన్నెల్‌తో పాటు డిండి ప్రాజెక్టు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, కాలువల నిర్మాణాన్ని మిగతా2లో...

### కాళేశ్వరంను కూలేశ్వరం
## చేసింది ఎవరు?

**● లక్ష కోట్లు పెట్టి ప్రజల సొమ్ము దుబారా చేశారు**

**● కాళేశ్వరంపై కెటిఆర్ డ్రామాలు కట్టిపెడితే మంచిది**

**● బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి సీతక్క**



**మహబూబాబాద్,జూలై 6 :** కాళేశ్వరం పేరుతో కెటిఆర్ డ్రామాలు చేస్తున్నారని మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ తీరుపై పై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మహబూబాబాద్‌లో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. కేటీఆర్‌కు అధికార దాహమే తప్ప... ప్రజలపై ప్రేమ లేదని విమర్శించారు. మిగతా2లో...

# ముగ్గురు పిల్లలున్న జంటలకు 5వేల నజరానా

(మొదటి పేజీ తరువాయి)

ప్రోత్సహించేలా సరికొత్త నగదు బహుమతులను, ప్రోత్సాహకాలను ప్రకటిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. దక్షిణాది రాష్ట్రాల్లో మారుతున్న జనాభా రేటు, వృద్ధుల సంఖ్య పెరుగుతుండటం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ అడుగులు వేస్తోంది. నూతన విధానం ప్రకారం? ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న కుటుంబాలను ప్రభుత్వం ప్రత్యేకంగా అభినందించనుంది. ఇందులో భాగంగా ప్రతి జిల్లాలో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు కలిగిన మూడు ఉత్తమ జంటలను ఎంపిక చేసి, వారికి రూ. 5,000 చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేయనున్నారు. వైద్య ఆరోగ్య శాఖ సమక్షంలో ఈ ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరగనుంది. కేవలం సంతానాన్ని పెంచడమే కాకుండా, తల్లి మరియు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందులో భాగంగా ఒక కాన్పుకు, మరో కాన్పుకు మధ్య కనీసం రెండేళ్ల కాలం పాటు విరామం పాటించిన దంపతులకు సైతం రూ. 5,000 నగదు ప్రోత్సాహకాన్ని అందించాలని నిర్ణయించారు. ఇది తల్లుల శారీరక ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు. సరికొత్త విధానాలు , కుటుంబ నియంత్రణ/సంక్షేమ మార్పులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాల కోసం పబ్లిసిటీ బ్జడెట్ కింద రూ. 56 లక్షల నిధులను విడుదల చేసింది. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రతి ఒక్కరికీ ఈ పథకాలపై స్పష్టత వచ్చేలా సమాచార శాఖ, ఆరోగ్య శాఖలు కలిసి పనిచేయను న్నాయి. ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక వారోత్సవాన్ని నిర్వహించనుంది. ఈ నెల 11వ తేదీ నుండి 18వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రత్యేక అవగాహన ప్రచార కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు మరియు ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొని అర్హులైన దంపతులను గుర్తించి, ప్రభుత్వ మార్గదర్శకాలపై అవగాహన కల్పిస్తారు. ఈ ప్రతిపాదనలు భవిష్యత్తులో ఏపీ జనాభా స్థిరీకరణకు, మానవ వనరుల అభివృద్ధికి ఎంతో తోడ్పడతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

# ఆరు రోజుల పాటు ప్రధాని విదేశీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

చేరుకుంటారు. జులై 9న అక్కడ జరిగే 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుంచి న్యూజిలాండ్‌కు వెళ్లనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల పర్యటనకు బయలుదేరారు. జులై 6 నుంచి 11 వరకు కొనసాగనున్న ఈ ఆరు రోజుల పర్యటనలో ఆయా దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు మోదీ. ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించడంతో పాటు వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇండో-పసిఫిక్ ప్రాంతీయ సహకారం వంటి అంశాలపై కీలకంగా చర్చించనున్నారు. అలాగే భారతీయ ప్రవాసులను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు ప్రముఖ వ్యాపారవేత్తలతోనూ సమావేశం కానున్నారు. పర్యటనకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ ఓ కీలక ప్రకటన విడుదల చేశారు. ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనలు భారత యాక్ట్ ఈస్ట్ పాలసీ, మహాసాగర్ విజన్‌కు మరింత బలం చేకూరుస్తాయని ఆయన తెలిపారు. స్వేచ్ఛాయుత, బహిరంగ, సమ్మిళిత ఇండో-పసిఫిక్ ప్రాంత నిర్మాణంపై భారత్ నిబద్ధతను ఈ పర్యటన మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ జులై 6 నుంచి 8 వరకు ఇండోనేషియాలో పర్యటించనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగుతోంది. ప్రధానిగా నరేంద్ర మోదీ నాలుగోసారి ఇండోనేషియాలో పర్యటిస్తున్నారు. జకార్తాలో అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతోతో ప్రధాని మోదీ సమావేశమై ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించనున్నారు. అనంతరం భారతీయ ప్రవాసులను ఉద్దేశించి భారీ సభలో ప్రసంగించను న్నారు. అలాగే యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో ఉన్న యోగ్యకర్తలోని ప్రంబనన్ ఆలయ సముదాయాన్ని సందర్శించనున్నారు. ఇండోనేషియా పర్యటన అనంతరం జులై 8 నుంచి 10 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. అలాగే ఆ దేశ గవర్నర్ జనరల్ సామ్ మోస్టిన్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకోనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే ఇండియా-ఆస్ట్రేలియా సీఈఓల ఫోరంలో పాల్గొని ఇరు దేశాల ప్రముఖ పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. భారతీయ ప్రవాసులతోనూ ప్రత్యేకంగా సమావేశమవుతారు. ఆస్ట్రేలియాపర్యటన అనంతరం జులై 10, 11 తేదీల్లో న్యూజిలాండ్‌లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆ దేశ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగనుంది. మరోవైపు దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత న్యూజిలాండ్‌ను సందర్శిస్తున్న తొలి భారత ప్రధానమంత్రిగా మోదీ నిలవనున్నారు. ఆక్లాండ్‌లో ప్రధాని లక్సన్‌తో సమావేశమై వాణిజ్యం, పెట్టుబడు లు, రక్షణ, ద్వైపాక్షిక సహకారం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు. గత రెండేళ్లలో ఇరు దేశాల మధ్య ముఖ్యంగా వాణిజ్యం, రక్షణ రంగాల్లో నమోదైన పురోగతిని సమీక్షించ నున్నారు. అదే సమయంలో ప్రముఖ వ్యాపార, క్రీడా రంగాల ప్రముఖులతోనూ ప్రధాని నరేంద్ర మోదీ సమావేశం కానున్నారు. ఆ తర్వాత భారతీయ ప్రవాసులను ఉద్దేశించి భారీ సభలో ప్రసంగించనున్నారు.

# బిజెపి కార్యాలయంలో శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొని శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ.. అఖండ భారత సాధన కోసం జీవితాంతం కృషి చేసిన మహానేత శ్యామా ప్రసాద్ ముఖర్జీ సేవలను స్మరించు కున్నారు. దేశ సమైక్యత, జాతీయత కోసం ఆయన చేసిన త్యాగాలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదా యకమని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర రాజకీయా లపై స్పందించిన ఆయన కాళేశ్వరం ప్రాజెక్టు అంశం లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయ నాటకాలు ఆడుతున్నాయని ఆరోపించారు. కాళేశ్వరం డ్యాం భద్రతపై జాతీయ డ్యాం భద్రతా సంస్థ హెచ్చరికలు చేసినప్పటికీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇప్పటికీ మరమ్మతులు ప్రారంభించక పోవడం ప్రభుత్వ ఘోర నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును ఏటీఎంలా మార్చుకుని భారీ అవినీతికి పాల్పడిందని ఆరోపించిన రాంచందర్ రావు, ఆ అవినీతి అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. అవినీతిపై నామమాత్ర చర్యలతో ప్రభుత్వం చేతులు దులుపుకుందని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. మరోవైపు హైడ్రా చర్యలపై కూడా ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను మాత్రమే కూల్చివేస్తున్నారని, అయితే ఎంఐఎంకు చెందిన అక్రమ నిర్మాణాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఫాతిమా విద్యాసంస్థలలో నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు అధికారులే కోర్టుకు తెలిపారని, హైకోర్టు కూడా అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఆక్రమణలు జరిగినట్లు అంగీకరించినప్పటికీ అక్రమ నిర్మాణాలను తొలగించకపోవడం వెనుక కాంగ్రెస్, ఎంఐఎం దోస్తీ కారణమని రాంచందర్ రావు ఆరోపించారు. హైడ్రా నిష్పక్షపాతంగా పనిచేసి అందరికీ ఒకే విధమైన న్యాయం చేయాలని, హైకోర్టు ఆదేశాల మేరకు ఎంఐఎంకు చెందిన అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కాంగ్రెస్, ఎంఐఎం, హైడ్రా వైఖరికి వ్యతిరేకంగా బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజాపోరాటం చేపడుతుందని రాంచందర్ రావు అన్నారు.

# జూన్ 2028 నాటికి ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి



(మొదటి పేజీ తరువాయి)

ఒకే సమగ్ర ప్రాజెక్టుగా భావించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో టన్నెల్ పనులు పునఃప్రారంభించిన తర్వాత ఇప్పటికే అర కిలోమీటర్‌కు పైగా పురోగతి నమోదైందని తెలిపారు. దేవరకొండ వైపు నుంచి పనులు సంతృప్తికరంగా కొనసాగుతున్నాయని, శ్రీశైలం వైపు కూడా అన్ని భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పనులు సాగుతున్నాయని చెప్పారు. టన్నెల్ పనులను మరింత వేగవంతం చేసేందుకు మూడు అత్యాధునిక ఆర్మ్ బూమర్ యంత్రాలు ముంబై పోర్టుకు చేరాయని, ఈ నెలాఖరులో పనుల ప్రదేశానికి చేరుకుని నిర్మాణ వేగాన్ని మరింత పెంచనున్నాయని వెల్లడించారు. ఎస్ఎల్‌బీసీ ద్వారా శ్రీశైలం జలాశయం నుంచి 40 టీఎంసీల నీటిని తరలించి 4.01 లక్షల ఎకరాలకు సాగునీరు, 618 ఎ÷-లోరైడ్ ప్రభావిత గ్రామాలకు సురక్షిత తాగునీరు, అలాగే పారిశ్రామిక అవసరాలకు నీటి సరఫరా అందుతుందని మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుకు సవరించిన పరిపాలనా అనుమతి వ్యయం సుమారు రూ.12,718 కోట్లు అని తెలిపారు. పనుల వేగం ఎంత ముఖ్యమైనదైనా, కార్మికుల భద్రత దానికంటే ముఖ్యమని మంత్రి స్పష్టం చేశారు. టన్నెల్ అంతటా తగిన లైటింగ్, సమర్థవం తమైన వెంటిలేషన్, సీనియర్ జియాలజిస్టులు, అథారిటీ ఇంజినీర్లు, నిపుణుల నిరంతర పర్యవేక్షణతో పనులు కొనసాగించాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలపై ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. న్నెల్ వద్ద పనిచేసే సిబ్బందిని ఇప్పటికే మూడింతలు పెంచినట్లు, అదనపు యంత్రాలు, ప్రత్యేక పరికరాలు, సాంకేతిక నిపుణులను సమీకరిస్తున్నట్లు తెలిపారు. యంత్రాల రవాణా, కస్టమ్స్ అనుమతులు, సాంకేతిక సిబ్బంది నియామకం వంటి అంశాల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిండి ప్రాజెక్టు, నక్కలగండి రిజర్వాయర్, పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, కాలువల నెట్‌వర్క్ పూర్తయితేనే ఎస్-ఎల్‌బీసీ పూర్తి ప్రయోజనాలు రైతులకు అందుతాయని మంత్రి తెలిపారు. భూసేకరణ పరిహారాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. హై లెవల్ కెనాల్, లో లెవల్ కెనాల్, ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం, కాలువల సామర్థ్య పెంపు పనులపైనా సమీక్ష నిర్వహించిన మంత్రి, అవసరమైన చోట కాలువలను విస్తరించి భవిష్యత్తులో అదనపు నీటి ప్రవాహాలను సురక్షితంగా మోయగల విధంగా రూపకల్పన చేయాలని అధికారులను ఆదేశించారు. 'ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులను జూన్?2028 నాటికి అన్ని విధాలుగా పూర్తి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రాజెక్టులు దక్షిణ తెలంగాణ రైతాంగానికి శాశ్వత సాగునీటి భరోసా, బాధిత ప్రాంతాలకు సురక్షిత తాగునీరు అందించి ఆ ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ చూపిస్తాయి' అని అన్నారు. సమీక్షలో నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఈ. శ్రీధర్, టన్నెల్ నిపుణుడు కల్నల్ పరిక్షిత్ మెహ్రా, ఇంజినీర్-ఇన్-చీఫ్ (జనరల్) వి. రమేష్ బాబు, ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

కింద వికారాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నారు. అక్కడ వీరభద్ర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు యాదగిరిగుట్ట తరహాలో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. క్యూర్ పరిధిలోని అటవీశాఖ భూములను ఎకో టూరిజంగా అభివృద్ధి చేయాలన్నారు. గుర్రంగూడ ఎకో పార్కు తరహాలో నగరంలో మరిన్ని పార్కులను తీర్చిదిద్దాలని సూచించారు. ఫ్యూచర్ సిటీలోని అటవీ భూములను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలి. అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టుల కోసం ప్రత్యేకాధికారులను నియమించాలన్నారు. పురానాపూల్, హెరిటేజ్ బ్రిడ్జిలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలి. ట్రాఫిక్‌ను మళ్లించి బ్రిడ్జిపై పర్యాటకుల కోసం ఏర్పాట్లు చేయాలి. డిసెంబర్‌లో జరిగే గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమిట్ ఏర్పాట్లు ప్రారంభించాలని సీఎం రేవంత్ దిశానిర్దేశర చేశారు.

# అయోధ్య విరాళాల దోపిడీ వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు గుర్తించాలని తెలిపారు. దేవుడి పేరుపై బీజేపీ స్కాం చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. అయోధ్యలో రామ జన్మభూమి నిర్మాణం జరగాలనీ శిలాన్యాసం రాజీవ్ గాంధీ గారు వేశారు..అయోధ్య ట్రస్ట్ నిర్వాహకులు ప్రధాని మోడీ, అమిత్ షా,ముఖ్యమంత్రి గారికి సన్నిహితులు వారు ఎందుకు స్పందించడం లేదన్నారు. హుండీలు కొల్లగొట్టారు..రాముని పేరు మీద దేశ వ్యాప్తంగా వసూలు చేసిన చందాలు ఎత్తుకొని పోయారు.. ఇక్కడ ప్రతి ఊర్లో అక్షింతలు పంచి ఓట్లు అడిగారు.. మీకు రామునికి వ్యతిరేకం కాదు..మేము శ్రీరాముడి కళ్యాణంలో పాల్గొంటాం..ఇల్లంతకుంట రామాలయంలో నేను ఎంపీగా ఉన్నప్పుడు ప్రారంభించిన బోజన కార్యక్రమం ఇప్పటికీ నడుస్తుంది..రామాలయం పై బీజేపీ పెద్దలు స్పందించాలి...భక్తి పేరు మీద రాముని పేరు మీద రాజకీయాలు చేసే వారు మాట్లాడాలని పొన్నం అన్నారు. అక్కడ జరిగిన దానిపై పొరపాటు అని దేశ ప్రజలకు క్షమాపణలు అడగాలి..రామ జన్మభూమి అయోధ్య ఆలయంలో సొమ్ములు దొంగిలించడంపై హిందువులు అందరికీ అవమానం..దేవుడి పేరు మీద జరిగిన స్కాం.. దేవుడి స్కాం కి వాడుకున్న పార్టీ బీజేపీ అన్నారు. మజ్లిస్ పేరు తీయంది కిషన్ రెడ్డి బతకడు..కిషన్ రెడ్డి గెలవాలంటే మజ్లిస్ ను తిట్టాలి ఇది వారి రాజకీయాలు అంటూ విమర్శించారు. రాష్ట్రంలో ఓటరు సవరణ పక్రియ జరుగుతుంది. ఓటరు సవరణ ప్రజాస్వామ్యంలో చాలా ముఖ్యమైంది..ప్రతి ఇంటింటా ఎన్యూమరేషన్ ఫారాలు చేరాయి.. బిఎల్‌వోలతో సమన్వయం చేసుకుంటూ అర్హత కలిగిన ఒక ఓటు కూడా మిస్ కాకుండా చూడాలన్నారు. నేను స్వయంగా ఏడు మండలాలు ప్రత్యక్షంగా తిరిగాను..మా పార్టీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చాం..హైదరాబాద్ ,సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో బతిస పై ఉప ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరిగింది..ఓటరు సవరణ పక్రియ విజయవంతంగా జరగాలని అన్నారు.

# ముఖర్జీ సేవలు నిరుపమానం

(మొదటి పేజీ తరువాయి)

ముఖర్జీ సేవలను ఆయన కొనియాడారు. అలాగే దలైలామా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలలని ఆకాంక్షించారు. దలైలామాతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ .. హైదరాబాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి సర్కారుకు మజ్లిస్ పార్టీ అంటే భయమా, ప్రేమా లేక రెండూ ఉన్నాయా అని ఆయన ప్రశ్నించారు. భూములు, రియల్ ఎస్టేట్ వ్యవహారాల్లో కమిషన్ల కోసం ఆరాటపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఇందుకోసం సామాన్య ప్రజల జీవనోపాధిని బలిచేస్తోందని ఆరోపించారు. అదే సమయంలో మజ్లిస్ పార్టీ అగ్రనేతల ప్రయోజనాలను కాపాడేందుకు ఈ ప్రభుత్వం ఎంత దూరమైనా వెళ్లేందుకు వెనుకాడటం లేదని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ సాగిస్తున్న పక్షపాత పాలనకు హైడ్రా చర్యలే ప్రత్యక్ష ఉదాహరణ అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# బండి భగీరత్ బెయిల్‌పై ముగిసిన వాదనలు

(మొదటి పేజీ తరువాయి)

భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశముందని కోర్టులో పేట్ బషీరాబాద్ పోలీసులు కౌంటర్ దాఖలు చేశారు. నిందితుడిపై బాలిక తల్లి ఫిర్యాదు చేయగా పోక్సో కేసు నమోదు చేశామని తెలిపారు. బాలిక వాంగ్మూలాన్ని నమోదు చేశాక ఆరోపణలు తీవ్రంగా ఉండట ంతో అభియోగాలను సవరించినట్లు పోలీసులు చెప్పారు. బాధితురాలి వాంగ్మూలం ప్రకారం నిందితుడు స్నేహం పేరుతో పరిచయం చేసుకుని, పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడంటూ ప్రభు త్వం తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. బండి భగీరథ్ తండ్రి కేంద్ర మంత్రి కాబట్టి కేసుపై ప్రభావం చూపుతోందని బాధితురాలి తరఫు న్యాయవాది వాదించారు. దర్యాప్తు దశలో బెయిల్ మం జూరు చేయవద్దని కోరారు. ఇంకా ఈ కేసులో సాక్షులను విచారణ చేయాల్సి ఉందని.. బెయిల్‌పై బయటకు వస్తే సాక్షులు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి నిరాకరించే అవకాశం ఉందని పేర్కొన్నారు. బండి భగీరథ్ జైల్లో ఉన్నప్పుడే కేసు విచారణ పారదర్శకంగా జరుగుతుందని కోర్టులో బాధితురాలి తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు ముగియడంతో తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది.

# కాళేశ్వరం ఎనిమిదో వింత అన్న పెద్దమనిషి అసెంబ్లీకి రావాలి: పొంగులేటి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ..కాళేశ్వరం కట్టడానికి బిఆర్ఎస్ ప్రభుత్వానికి రూ.లక్షల కోట్లు వచ్చాయి కానీ పేదవా డికి ఇల్లు కట్టించి ఇవ్వడానికి వారికి మనసు రాలేదని పొంగులేటి మండిపడ్డారు. బిఆర్ఎస్ సలహా లు, సూచనలు ఇస్తామంటే అసెంబ్లీ పెడతామని, కాళేశ్వరం ఎనిమిదో వింత అన్న పెద్దమనిషి అసెంబ్లీకి రావాలని సూచించారు. బిఆర్ఎస్ చేసిన పాపాలన్నీ చెప్పి అసెంబ్లీ సాక్షిగా కడుక్కోవాలని, ఇప్పటికైనా అసెంబ్లీకి వచ్చి కాళేశ్వరంపై వివరణ ఇవ్వాలని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

# కాళేశ్వరంను కూలేశ్వరం చేసింది ఎవరు?

(మొదటి పేజీ తరువాయి)

పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారని మంత్రి ప్రశ్నించారు. కాళేశ్వరం కట్టింది.. కూలిపోయింది బీఆర్ఎస్ హయాంలోనే అని ప్రస్తావించారు. కాళేశ్వరం పేరుతో లక్షన్నర కోట్లను వృథా చేశారని ఆరోపించారు. మళ్లీ అధికారం కావాలంటున్నారని.. ఆ ప్రాజెక్టులో నీటిని నిల్వచేస్తే పరివాహక గ్రామాలన్నీ కొట్టుకుపోవాలని కేటీఆర్ చూస్తున్నారా.. అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. పదేళ్లలో తెలంగాణ ప్రజల జీవితాలను బీఆర్ఎస్ తాకట్టు పెట్టిందని మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో నీటి పారుదల శాఖను నాశనం చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నాయకులు ఏది ముట్టుకుంటే అది నాశనమని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ఇరిగేషన్ శాఖను చక్కదిద్దామని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నాయకుల లాభం కోసం కాళేశ్వరం కట్టారు తప్ప.. తెలంగాణ ప్రజల కోసం కాదని చెప్పుకొచ్చారు. కోట్లు ఖర్చు చేసి నామమాత్రపు ఆయకట్టు ఇచ్చారని మంత్రి తెలిపారు. ఆ ప్రాజెక్టులు అన్ని అసంపూర్తిగా ఉన్నాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది కేసీఆర్ హయాంలోనే.. కూలిపోయింది వాళ్ల హయాంలోనే అని ఇంజినీర్లు రిపోర్ట్ ఇచ్చారని ప్రస్తావించారు. కన్నెపల్లి పంపు దగ్గరకు పోయి ప్రాణహిత పంపు ఆన్ చేసి నీళ్లు ఇవ్వాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ నాటకాలు ఆడుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు సరిగ్గా కడితే ఈ పరిస్థితి వచ్చేది కాదని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ వల్లే కాళేశ్వరం నీళ్లు ఉపయోగించలేక పోతున్నామని అన్నారు. నాసిరక నిర్మాణం వల్లే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు ఉపయోగించలేక పోతున్నామని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఫౌండేషన్ తప్పుగా ఉందని అధికారులు రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. కాళేశ్వరం ఇలానే కొనసాగిస్తే ప్రమాదమని అంతర్జాతీయ, జాతీయ నీటి నిపుణులు నివేదిక ఇచ్చారని అన్నారు.

## యువజన విభాగం అధ్యక్షుడు తేజరెడ్డి తమ్ముడి వివాహ రిసెప్షన్ లో పాల్గొన్న మండల జడ్పిటిసి భారతి మధు కుమార్.



**తవణంపల్లి జూలై 6 ప్రజావాణి :** తవణంపల్లి మండలం వైఎస్ఆర్సిపి మాజీ వైస్ ఎంపీపీ శోభ బాబు రెడ్డి కుమారుని వివాహ రిసెప్షన్ లో వేడుకలు ఐరాల క్రాస్ నారాయణద్రి కళ్యాణ మండపంలో ఆదివారం అత్యంత ఘనంగా జరిగాయి. వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు తేజ రెడ్డి తమ్ముడు వివాహ రిసెప్షన్ వేడుకలకు తవణంపల్లి మండల జడ్పిటిసి భారతి మధు కుమార్, రాష్ట్ర సోషల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ డాక్టర్ల విభాగం అధ్యక్షులు డా.మణిరాజ్, మాజీ యువజన విభాగ అధ్యక్షులు సాయి రెడ్డి, బంగారుపాళ్యం మండల యువజన విభాగ అధ్యక్షులు జగదీష్, ఐరాల ప్రచార విభాగ అధ్యక్షుడు భరత్, యుగంధర్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 125 వ జయంతి వేడుకలు

- పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత





**షాబాద్ //జూలై 06( ప్రజావాణి)**భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, జాతీయవాది మహానేత డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా సోమ వారం షాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ దేశభక్తి, జాతీయ సమైక్యత కోసం చేసిన త్యాగాలను స్మరించుకొని,వారి ఆశయాల సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం షాబాద్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ఆవరణలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటరు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూతురు మహేందర్, బీజేపీ సీనియర్ నాయకులు లంబాడి రాము, మండల ప్రధాన కార్యదర్శి దాదే హరీష్, దళిత మోర్చా అధ్యక్షుడు లింగాల మహేందర్, తాళ్ల నవీన్ గౌడ్, గోపాల్ నారాయణ, కృష్ణచారి, శేఖర్, విజయ్ కుమార్, అనంతం, రమేష్, విక్రమ్, వివేక్, రాఘవేందర్ శివ, శ్రీశైలం, మల్లేష్, రాధాకృష్ణ, మల్లికార్జున్, రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

## భారత దేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ శ్రీ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**మన ప్రజావాణి కమాన్ టౌన్ ప్రతినిధి జులై 6:** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్వర్యంలో భారత దేశ మాజీ ఉప ప్రధాని,స్వాతంత్ర్య సమర యోధులు స్వర్గీయ శ్రీ బాబు జగ్జీవన్ రామ్ 40వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్యే కోండబాల కోటేశ్వరరావు తో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు..భారత సమాజానికి, ముఖ్యంగా వ్యవసాయం మరియు కార్మిక రంగాలకు ఆయన చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని కొనియాడారు..దేశ స్వాతంత్ర్యం కోసం,సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత బాబు జగ్జీవన్ రామ్ అని రాయల నాగేశ్వరరావు అన్నారు..తర తరాలుగా సామాజిక ఆర్థిక వివక్షకు గురౌతున్న దళిత సమాజాభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతున్నదని తెలిపారు...ఈ కార్యక్రమంలో ఆర్.టి.ఎ మెంబర్ గజ్జెల వెంకన్న, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య,కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్,యస్.సి.సెల్ అధ్యక్షులు బోడ్డు బోందయ్య,సయ్యద్ హుస్సేన్,గౌస్,కిలారు అనిల్,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,గజ్జి సూర్య నారాయణ,అజ్గార్,శ్రీలత, తదితరులు పాల్గొన్నారు..

## యువజన విభాగం అధ్యక్షులు తేజ రెడ్డి తమ్ముడి వివాహ రిసెప్షన్లో వధూవరులను ఆశీర్వదించిన పెద్దిరెడ్డి.



**తవణంపల్లి జూలై 6 ప్రజావాణి:** తవణంపల్లి మండలంలోని పై పల్లికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ శోభబాబు రెడ్డి, కుమారుని వివాహ రిసెప్షన్లో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా తవణంపల్లి మండలంలోని ఐరాల క్రాస్ నారాయణాద్రి కళ్యాణ మండపంలో యువజన విభాగం తేజ రెడ్డి తమ్ముడి వివాహ రిసెప్షన్ ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. అనంతరం ఆయనతోపాటు చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానంద రెడ్డి, తవణంపల్లి మండలం సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు గురుకువారిపల్లి ప్రకాష్ రెడ్డి, మరియు మండల కన్వీనర్ సి పి హరి రెడ్డి, వారితో పాటు పలువురు నాయకులు పాల్గొని వివాహ రిసెప్షన్లో వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయమా? నివాసగృహమా?

- భవనంపై పేరు రాయించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు



**రాయికల్: జూలై 06(ప్రజావాణి)** రాయికల్ పట్టణంలో ప్రభుత్వం నిర్మించిన స్త్రీ స్వశక్తి భవనంపై పేరు రాయించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .ఐకేపీ(మహిళా సంఘాలు), వీబీజీ రాంజీ డిపార్ట్మెంట్ కార్యాలయంగా ఉపయోగిస్తున్న ఈ భవనానికి బయట పేరు బోర్డు లేకపోవడంతో 32 గ్రామపంచాయతీల నుంచి మొదటిసారి వచ్చే స్వశక్తి సంఘాల మహిళలు, కూలీలు "ఇదేనా ఆఫీసు?" అంటూ గందరగోళానికి గురవుతున్నారు.కొందరు ఈ భవనాన్ని చూసి సాధారణ నివాసగృహంగా భావించి వెళ్లిపోతున్నారు. పైగా పేరు బోర్డు కూడా లేకపోవడంతో ప్రభుత్వ కార్యాలయ ప్రతిష్టకే మచ్చ వచ్చే ప్రమాదం ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి స్త్రీ శక్తి భవనంపై స్పష్టమైన పేరు బోర్డు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## బోయకొండ గంగమ్మ సన్నిధిలో ఎంపీ మిథున్ రెడ్డి.. ఘన స్వాగతం

**మన ప్రజావాణి చౌడేపల్లి: జూలై 06**అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, శ్రీ శక్తి క్షేత్రం శ్రీ బోయకొండ గంగమ్మ అమ్మవారిని రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పి. వెంకట మిథున్ రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. మండలంలోకి ఎంపీ అడుగుపెట్టిన క్షణం నుంచే పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున స్వాగతం పలికారు.బాణాసంచా పేలుళ్లు, జైకారాల నడుమ పూలమాలలతో ఘనంగా సత్కరిస్తూ బోయకొండ గంగమ్మ ఆలయ ఆర్చ్ వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అక్కడ ఎంపీకి భారీ గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. ఎంపీ రాకతో ఆలయ పరిసరాలు కార్యకర్తలు, అభిమానులతో కిక్కిరిసిపోయాయి.అనంతరం ఆలయానికి చేరుకున్న ఎంపీ మిథున్ రెడ్డికి ఆలయ ఈవో, ఉప కమిషనర్ జె. ఏకాంబరం ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అమ్మవారి దర్శనం కల్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ



సందర్భంగా ఎంపీ అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని రాష్ట్ర ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సకాలంలో వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంపీని కలిసి పలు స్థానిక అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి:

- జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 06**ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించిన డీఆర్ఓ ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను అత్యంత ప్రాధాన్యంతో సత్వరమే పరిష్కరించాలని, ఎలాంటి దరఖాస్తునూ పెండింగ్‌లో ఉంచకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించి, సంబంధిత శాఖలకు పంపిస్తూ తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.శ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామానికి చెందిన ఎ. లక్ష్మి తమ గ్రామంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ ఆయా పోస్టును తనకు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. దీనిపై



అవసరమైన చర్యలు తీసుకోవాలని వారధి సొసైటీకి సూచించారు.ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి చెందిన మహంకాళి వీరమ్మ, గొట్టె లింగమ్మలు సర్వే నంబర్ 294లో ప్రభుత్వ తరఫున ఉమ్మడి బోర్‌వెల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ అధికారులకు సూచించారు.మంథని పట్టణంలోని



రాఘవపూర్ నగర్‌కు చెందిన భీమనపల్లి సురేందర్ తన కుమార్తెకు బీసీ గురుకుల పాఠశాలలో 8వ తరగతిలో ప్రవేశం కల్పించాలని దరఖాస్తు చేశారు. దీనిపై గురుకుల విద్యాసంస్థల సొసైటీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డీఆర్ఓ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాశ్, సంబంధిత జిల్లా అధికారులు, కలెక్టరేట్ డి-విభాగం పర్యవేక్షకులు ఈశ్వర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో షీ టీమ్ అవగాహన సదస్సు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 6:** రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి షీ టీమ్ ఆధ్వర్యంలో ఎలిగేడు మండలంలోని జెడ్పీహెచ్ఎస్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీమ్ సభ్యురాలు స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత, బాలల రక్షణ, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, యుక్తవయస్సులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలు, యాంటీ డ్రగ్స్ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.మహిళల భద్రత కోసం షీ టీమ్ ప్రతిరోజూ బస్టాండ్లు, ప్రధాన కూడళ్లు, జనసమ్మర్ధ ప్రాంతాలు, కళాశాలల పరిసరాల్లో నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తోందని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురైతే మహిళలు, విద్యార్థినులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదుదారుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.అలాగే అత్యాశకు లోనై సైబర్ మోసాలు, లోన్ యాప్‌ల బారిన పడవద్దని సూచించారు. ఎవరైనా



ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని కోరారు. మహిళలు ఏదైనా ప్రమాదం లేదా బెదిరింపులను ఎదుర్కొంటే వెంటనే



100/112 అత్యవసర సేవల నంబర్లకు కాల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేందర్, షీ టీమ్ సభ్యులు సురేష్, మౌనికతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పన్నూర్ లో ఘనంగా వన మహోత్సవం

- పర్యావరణ పరిరక్షణకు పిలుపునిచ్చిన ఎంపీడీఓ శైలజ రాణి.
- భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలి.
- గ్రామ సర్పంచ్ చిందం మహేష్.

**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జులై 06** వన మహోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచ్ చిందం మహేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగిరి మండల ఎంపీడీఓ శైలజ రాణి హాజరై పంచాయతీ ఆవరణలో స్వయంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి



ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటి, వాటిని కంటికి రెప్పలా సంరక్షించాలని సూచించారు.అనంతరం సర్పంచ్ చిందం మహేష్ మాట్లాడుతూ..వన మహోత్సవం వంటి కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందుతుందన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం తమ బాధ్యతగా భావించాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రామగిరి ఈసీ మౌనిక,రామగిరి టీఏ అఖిల, పన్నూర్ కార్యదర్శి



ప్రేమలత గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ప్రదీప్,అరుణ, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పొలానికి వెళ్లే దారి మూసివేత.. పోలీసుల నిర్లక్ష్యంపై రైతు ఆవేదన



**మన సమగ్ర ప్రజావాణి జూలై 06 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం పైడిగుమ్మల్ గ్రామానికి చెందిన రైతు కాడి నర్సయ్య (72) తన పొలానికి వెళ్లే దారిని గత మూడు సంవత్సరాలుగా మూసివేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నానని ఆరోపించారు.ఈ మేరకు ఆయన పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం, దారి మూసివేయడం వల్ల తన పొలంలో పంటలు సాగు చేయలేక తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు. అంతేకాకుండా తన పొలంలోని హద్దు బండలను కూడా తొలగించారని ఆరోపించారు.
ఈ ఘటనకు కొత్తూరు బాగయ్య, కొత్తూరు అంతయ్య, వారి కుమారులు ప్రవీణ్ కుమార్, మోహన్ కుమార్, నవీన్ కుమార్,



అలాగే గంగాపురం సుభాష్ కారణమని ఆయన ఆరోపించారు. తమను అసభ్య పదజాలంతో దూషిస్తూ, గొడ్డలితో దాడి చేసేందుకు ప్రయత్నించారని, అదృష్టవశాత్తు తాము తప్పించుకున్నామని తెలిపారు.ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని నర్సయ్య వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి తనకు న్యాయం చేయడంతో పాటు దారిని పునరుద్ధరించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



## భారత మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే అండ్ తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట, మన ప్రజావాణి జూలై 6:** భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయానికి జీవితాంతం అంకితభావంతో కృషి చేసిన మహానేత డా. బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే మరియు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, యువ నాయకులు శ్రీరాం చిన్నబాబు స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)మాట్లాడుతు డా. బాబు జగ్జీవన్‌రామ్ భారత రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే మహానేత అని కొనియాడారు. సమాజంలోని అణగారిన, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు దేశానికి చిరస్మరణీయ మని పేర్కొన్నారు. సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాసేవే లక్ష్యంగా ఆయన సాగించిన రాజకీయ ప్రస్థానం నేటి తరానికి ఆదర్శ ప్రాయమని అన్నారు. స్వాతంత్ర్య సమరంలో చురుకుగా పాల్గొని దేశ స్వేచ్ఛ కోసం విశేష సేవలు అందించిన ఆయన, అనంతరం కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా వివిధ కీలక బాధ్యతలు నిర్వహిస్తూ దేశ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. వ్యవసాయ రంగం, కార్మిక సంక్షేమం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో ఆయన అందించిన సేవలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. డా. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని,ప్రతి ఒక్కరూ ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సామాజిక సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కుల,మత,వర్గ భేదాలకు అతీతంగా సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఆయన సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం, సంక్షేమం, అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అణగారిన వర్గాల సాధికారత, విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర,అన్నెపాక దుర్గ మహేశ్వరరావు, మారేపల్లి బాషా, మార్కపూడి వంశీ,కర్ల జోజి,వల్లపుదాసు తిరుపతిరావు, మల్లెల సాయి, కోటా ప్రభోజి మరియు కౌన్సిలర్లు, వివిధ హోదాలలో ఉన్న స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని డా. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## వైభవంగా శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత కళ్యాణోత్సవం

- శ్రీ వేణుగోపాలస్వామి అధ్యయనోత్సవాలు



**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జులై -06 (ప్రజావాణి)** ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి నరసింహ స్వామి. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో లోకకళ్యాణార్థం జూలై 2 నుండి జూలై 6, 2026 వరకు నిర్వహించిన అధ్యయనోత్సవాలు మరియు శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి కళ్యాణోత్సవం -- భక్తోత్సవం సోమవారం అత్యంత వైభవంగా ముగిశాయి .ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ఉదయం 6:30 గంటల నుంచి స్వామివారికి పంచోపనిషత్ మంత్రాలతో అభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 4:05 గంటల నుంచి తొళ్లెర్కం, ద్రావిడ వేదపారాయణం, నీరాజనం, మంత్రపుష్పం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. సోమవారం ఉదయం 11:30 గంటలకు శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి దివ్య కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి, సదస్యం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. రాత్రి 8:30 గంటలకు ఏకాంత సేవతో ఐదు రోజుల ఉత్సవాలు సంపూర్ణంగా ముగిశాయి. ఈ దివ్య కళ్యాణ మహోత్సవానికి కన్యాదాతలుగా శ్రీ భాను ఆచార్య శ్రీమతి క్రాంతి దంపతులు సేవలందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) శ్రీమతి ఎల్. రమాదేవి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట ఏఈవో శ్రావణ్ కుమార్, పర్యవేక్షకులు నరేందర్, ఆలయ ఇన్‌చార్జి స్థానాచార్యులు, ఆలయ అర్చకులు, వేదపండితులు, వైష్ణవ అర్చకులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు ఉత్సవాలకు హాజరై స్వామివారి దివ్య ఆశీస్సులు పొందారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## కేశవాపురం సమ్మక్క గద్దెల పరిసర ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమం

- పాల్గొన్నమున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
- స్థానిక కౌన్సిలర్ పాతకాల మౌనిక అనిల్







**జమ్మికుంట జులై 6 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణ పరిధిలో వనమహోత్సవంలో భాగంగా కేశవాపురం సమ్మక్క గద్దెల పరివాహక ప్రాంతంలో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోనీ సమ్మక్క గద్దెల పరివాహక ప్రాంతంలో మొక్కలు నాటడం జరిగిందని తెలుపుతూ ఇక్కడున్న టువంటి విశాల ప్రదేశంలో ఎక్కువగా అల్లెనేరేడు,జమ వంటి మొక్కలు నాటడం ద్వారా ముగజివలకు ఆహారం అందించనవరం అవుతామని ఇలా పండ్ల మొక్కలు నాటడం ద్వారా కోతులు కూడా మానవ నివాస ప్రాంతాల్లోకి రాకుండా ఉంటాయని అలాగే దుబ్బ మల్లన్న దగ్గర ప్రభుత్వ స్థలాలు ఎక్కడున్న మొక్కలు నాటడం జరిగిందని తెలుపుతూ ప్రతి పౌరుడు ప్రతి మహిళ అందరు కూడా వారి నివాసం ఉంటున్నటువంటి గృహాలలో ప్రతి ఒక్కరు భాగస్వాములై మొక్కలు నాటాలి తల్లి జన్మనిస్తే మొక్కలు పునర్జన్మ ఇస్తాయంటూ తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పాతకాల మౌనిక అనిల్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్,అర్పి స్వరూప అంగన్వాడీ టీచర్ శివ భారతి ఆశ వర్కర్ స్వప్న రమేష్ సతీష్ సురేష్ అంజి కమలాకర్ అజయ్ సాయికిరణ్ నందు రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## వేములవాడ అర్బన్ మండలంలో డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు...!



**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జులై -06 (ప్రజావాణి)** ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి నరసింహ స్వామి. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో భారతీయ జన సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ సమైక్యత, సాంస్కృతిక విలువల కోసం ఆయన చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు:బిజెపి రాష్ట్ర నాయకులు: ఎర్రం మహేష్, లింగంపల్లి శంకర్ మండల ప్రధాన కార్యదర్శి: చంద్రగిరి ప్రశాంత్ సీనియర్ నాయకులు: గుండెకర్ల లక్ష్మణ్, సురావు వెంకట్, రేగుల పరుశురాం కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు: గోనె భాస్కర్ మండల ఉపాధ్యక్షులు: ఎరు గోక్కుల రమేష్, తిప్పర వేణి రాజు మండల కార్యదర్శి: సంజీవరెడ్డి నాయకులు: పల్లెబోయిన శేఖర్, పెరంగని మల్లేశం, పోచంపల్లి భాను, కంసాని రాము, చింతకుంట నరసయ్య, దామోదర్ రెడ్డి తదితరులు.

## 15వ వార్డు సంతోష్ నగర్ లబ్ధిదారులకు ఉపశమనం.. రూ. 4 వేల రూపాయల కనెక్షన్‌కు కిలోమీటరు మేర ఉచితంగా విద్యుత్ స్తంభాల ఏర్పాటు

- పనులను స్వయంగా పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు..



**ప్రజావాణి వేములవాడ టౌన్ 6 జులై 2026** వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు సంతోష్ నగర్ ప్రాంతంలో ప్రజల దీర్ఘకాలిక విద్యుత్ సమస్యలకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించింది. ఎన్పీడీసీఎల్ (NPDCL) నిబంధనల ప్రకారం నాలుగు వేల రూపాయలు చెల్లించి విద్యుత్ కనెక్షన్ తీసుకున్న లబ్ధిదారుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపింది. ఇందులో భాగంగా దాదాపు కిలోమీటర్ మేర ఉచితంగా నూతన విద్యుత్ స్తంభాలను (కరంట్ పోల్స్) మంజూరు చేసి, వాటిని ఏర్పాటు చేసే పనులను ప్రారంభించారు. సోమవారం సంతోష్ నగర్ లో ఏర్పాటు చేసిన ఈ నూతన విద్యుత్ స్తంభాలను, లైన్ల పునరుద్ధరణ పనులను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలో, ఆయన సహకారంతో పట్టణంలో మౌలిక వసతుల కల్పనే ప్రధాన లక్ష్యంగా మున్సిపల్ పాలకవర్గం పనిచేస్తోందని స్పష్టం చేశారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడమే కాకుండా, ప్రతి వార్డులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. నిబంధనల ప్రకారం రుసుము చెల్లించిన లబ్ధిదారులకు అదనపు భారం పడకుండా, దాదాపు కిలోమీటరు మేర ఉచితంగా స్తంభాలు వేయించి విద్యుత్ కనెక్షన్లు ఇప్పించేందుకు విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి ఈ ప్రక్రియను పూర్తి చేయించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో పట్టణంలో ఇంకా ఎక్కడైనా విద్యుత్, డ్రైనేజీ, తాగునీరు వంటి సమస్యలు ఉంటే వాటన్నింటినీ వార్డుల వారీగా, ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వార్డుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పుల్కం రాజు పేర్కొన్నారు. ?తమ వార్డులో ఎన్నో ఏళ్లుగా వేధిస్తున్న విద్యుత్ సమస్యను పరిష్కరించి, కిలోమీటరు మేర ఉచితంగా కొత్త స్తంభాలు వేయించినందుకు 15వ వార్డు ప్రజలు, స్థానిక నాయకులు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజుకు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ విద్యుత్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.11 లక్షల విరాళం...!

- రూ.11 లక్షల విరాళాన్ని అందజేసిన దంపతులు చంద్రమౌళి -- కమల పర్కాల్.



**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జులై -06 (ప్రజావాణి)** ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి నరసింహ స్వామి. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నిత్యాన్నదాన ట్రస్టుకు హనుమ కొండ జిల్లా పరకాలకు చెందిన చంద్రమౌళి - కమల దంపతులు రూ.11 లక్షల విరాళాన్ని అందజేశారు. దేవస్థానం పీఆర్వో కార్యాలయంలో ఆలయ కార్యనిర్వహణాది, కారి (ఈవో) ఎల్. రమాదేవి కి వారు చెక్కు రూపంలో విరాళాన్ని అందించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేదపండితులు వారికి స్వామివారి శేషవస్త్రం, లడ్డు ప్రసాదం అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రోటోకాల్ అధికారి అశోక్ కుమార్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. "అన్నదానం మహాదానం" అనే సనాతన ధర్మ సూత్రాన్ని ఆచరిస్తూ నిత్యాన్నదాన ట్రస్టుకు ఉదారంగా విరాళం అందించిన దాతలను ఆలయ అధికారులు అభినందించి, స్వామివారి అనుగ్రహం వారికి, వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## ఏజెన్సీ ఆదివాసీల అవస్థలు పాలకులకు కనిపించవా?

- వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య ఆగ్రహం




**ప్రజావాణి ప్రతినిధి కూనవరం, మండలం జూలై 6:** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలంలోని మార్త శ్రీరామమూర్తి భవనంలో నిర్వహించిన సమావేశంలో వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీల సమస్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కుటూరు పంచాయతీ పరిధిలోని కారుమాను కొండ గ్రామానికి చెందిన చుంద్రు లక్ష్మణ్ రెడ్డి కుమార్తె చుంద్రు సమ్మక్క ప్రియ (18) పాము కాటుకు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పటికీ, గ్రామానికి సరైన రహదారి లేక డోలీ మోతలతో 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న కూటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాల్సిన పరిస్థితి నెలకొనడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఇది పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఒకవైపు ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి పేరుతో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటిస్తుండగా, మరోవైపు క్షేత్రస్థాయిలో ఆదివాసీల జీవన పరిస్థితుల్లో ఎలాంటి మార్పు కనిపించడం లేదని అన్నారు. అభివృద్ధి పేరుతో నిధులు దుర్వినియోగం అవుతున్నాయని, గిరిజనుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆదివాసీలకు కేటాయించిన నిధులను పూర్తిగా వారికే వినియోగించి, గ్రామాల్లో రహదారులు, విద్యుత్, మంచినీటి సౌకర్యం, వైద్యం, విద్య వంటి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి బాటలో నడిపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ ప్రజాప్రతినిధులు పెద్దర్కూర్ ఎంపీటీసీ అమ్మాజీ, చుచి రేవులగూడెం ఎంపీటీసీ జయసుధ, కుటూరు మాజీ సర్పంచ్ వెంకమ్మ, పెద్దర్కూర్ మాజీ సర్పంచ్ నాగమణి, లింగాపురం మాజీ సర్పంచ్ సోడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలి

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





**మంథని నియోజక వర్గం, జూలై 07, ప్రజావాణి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఘనంగా నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో జీవించాలని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని ప్రార్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేవాలయాలు ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రాలుగా నిలుస్తాయని, ప్రజల్లో ఐకమత్యం, సోదరభావం, మానవతా విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ధన్వాడ గ్రామ ప్రజలు ఐక్యంగా కలిసి దేవాలయ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని అన్నారు. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్రంలో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని, రైతులు పంటలతో సుభిక్షంగా ఉండాలని, యువతకు మంచి అవకాశాలు లభించాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఆడపడుచులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది.

## బాబూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం: ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి



**ప్రజావాణ,నంగునూరు, జూలై 6 :** స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధానమంత్రి స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ (ఏఎంసీ) చైర్మన్ దేవులపల్లి యాదగిరి ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ... అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం బాబూ జగ్జీవన్ రామ్ జీవితాంతం చేసిన కృషి భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొని దేశ నిర్మాణంలో విశేష సేవలందించిన ఆయన, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం కోసం అంకితభావంతో పనిచేసిన మహనీయుడిగా దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడంలో, అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేయడంలో బాబూ జగ్జీవన్ రామ్ చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని దేవులపల్లి యాదగిరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అచ్చిన సత్తయ్య, విక్రమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాండ్ల రమేష్, యువజన కాంగ్రెస్ నాయకుడు బాగు శ్రీకాంత్ యాదవ్, చేర్యాల బాలయ్య, మైనార్టీ సెల్ నాయకుడు ఎండి ఎజాస్, నాగరాజుపల్లి సర్పంచ్ ముక్కెర లింగం, కందికట్ల రాజు, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# హమాలీ కార్మికులు సంక్షేమం భద్రత కోసం బి ఆర్ ఎస్ కట్టుబడి ఉంటుంది

● రాష్ట్ర బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రేసిడెంట్ కె టి రామారావు







**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 6 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** సివిల్ సప్లై హమాలి కార్మికుల ఆవిర్భావ దినోత్సవ సభ ను సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు మల్లాపూర్‌లోని వీఎన్ఆర్ గార్డెన్‌లో హాల్ 1 లో సివిల్ సప్లై హమాలీ కార్మికుల ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హమాలీ కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సంక్షేమం కోసం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హమాలీ కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న హమాలీ కార్మికుల సేవలు అమూల్యమైనవని అన్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా కష్టపడి ప్రజలకు అవసరమైన సరుకుల సరఫరాలో హమాలీ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. హమాలీ కార్మికుల సంక్షేమం, భద్రత, జీవనోపాధి మెరుగుదలకు తమ పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, వారి అభ్యున్నతికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షుడు హమాలీ శ్రీనివాస్ , భువనగిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంఛార్జి క్యమ మల్లేశం మల్కాజ్ గిరి పార్టీ పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి , నాయకులు రాము బాబు యాదవ్, హమాలీ సంఘం నాయకులు, కార్మికులు, మాజీ కార్పొరేటర్ లు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం సమాన హక్కులు కోసం అలుపెరుగని పోరాటయోధుడు

● ఉప్పల్ ఎమ్ ఎల్ ఎ బండారి లక్ష్మా రెడ్డి



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 6 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం, సమాన హక్కుల సాధన కోసం జీవితాంతం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయ సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కుషాయిగూడ లో అలాగే మీర్ పేట హౌసింగ్ బోర్డు లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. సామాజిక సమానత్వం, ప్రజాస్వామ్య విలువలు, ప్రజా సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు .దేశాభివృద్ధిలో, ప్రజాసేవలో ఆయన అందించిన విశిష్ట సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ అసోసియేషన్ నాయకులు సభ్యులు శ్రమదానంతో ముళ్ళ పొదలను తొలగించారు

● శ్రమదానంతో ముళ్లపోదలను తొలగించిన వాకర్స్



**జమ్మికుంట జూలై 6 (ప్రజావాణి):** హుజురాబాద్ ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా హుజురాబాద్ మునిసిపల్ పరిధిలోని సైదాపూర్ రోడ్ లో గల ఎస్సారెస్పీ కెనాల్ వాకర్స్ అసోసియేషన్ నాయకులు సభ్యులు శ్రమదానంతో ముళ్ళ పొదలను తొలగించారు. గత కొన్నాళ్లుగా కెనాల్ వాకర్స్ కు వాకింగ్ చేసేందుకు ముళ్ళ చెట్లు ఇతర చెట్ల కొమ్మలు గుంతలు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని సంబంధిత మున్సిపల్ అధికారులకు సిబ్బందికి వాకర్స్ నాయకులు పలుమార్లు తెలిపినప్పటికీ పట్టించుకోకపోవడంతో వారే స్వయంగా సమాధానంతో ముళ్లపదలను ఇతర చెట్ల కొమ్మలను తొలగించి బురద ఉన్నచోట మొరంతో నింపారు కెనాల్ వాకర్స్ సుమారు వందమంది నిత్యం వాకింగ్ చేస్తూ తమకు ఎదురయ్యే ఇబ్బందులపై మున్సిపల్ సిబ్బంది దృష్టికి పలమాలు తీసుకువెళ్లిన కుంటి సాకులు చెబుతూ ముళ్లపొదలను తొలగించకపోవడంతో వాకర్స్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రైతులకు ఇప్పల నర్సింగాపూర్ కాట్రపల్లికి కెనాల్ మీదుగా వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు లేకుండా శ్రమదానంతో రోడ్డును బాగు చేశారు. అయినప్పటికీ పెద్దపెద్ద ముళ్ళ చెట్లు అక్కడక్కడ ఈదురు గాలులకు రోడ్డుపైకి వచ్చి ఇబ్బంది కలిగిస్తున్నాయని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు సిబ్బంది తక్షణమే స్పందించి పూర్తిస్థాయిలో జెసిబితో ముళ్ళ చెట్లను తొలగించి వాకర్స్ కు వాకింగ్ చేసేలా సౌకర్యాలు కల్పించాలని వాకర్స్ నాయకులు మండల యాదగిరి రవీందర్ రెడ్డి రవీందర్రావు బుచ్చి రాజం మహేంద్ర చారి పెద్దన్న చారి సోము కనుకయ్య రాజు ఇస్మాయిల్ మొగిలి శ్రీకాంత్ శ్రీధర్ చారి విజేందర్ తదితరులు విజ్ఞప్తి చేశారు

# పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ జన్మదిన వేడుకలు

● బొమ్మల గుడిశివాలయంలో ప్రత్యేక పూజలు చేసి మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

● కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు



**జమ్మికుంట జూలై 6 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ జన్మదినం సందర్భంగా పట్టణం లోని బొమ్మలగుడి వద్ద మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు సాయిని రవి కౌన్సిలర్ ఒగ్గు రమేష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మంచి పదవులు అవిరోధిస్తూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరారుఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ కౌన్సిలర్స్ పొనగంటి విష్ణు.కుతాటి తిరుపతి.మాచర్ల రాజు.శ్రీపతి నరేష్.దుబ్బ మల్లన్న దేవస్థాన చెర్మన్ ముద్దమల్ల రవి.పురెల్లి రాకేష్.పిట్టల రమేష్.యూత్ కాంగ్రెస్ కుమ్మరి శ్యామ్ ఎన్ ఎస్ యు ఐ తడిగొప్పుల వంశీ.వినయ్.భాస్కర్ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలి ఇవ్వాలి సిపిఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా డిమాండ్



**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు జులై 6 (ప్రజావాణి)** శ్రీశైలం నియోజకవర్గం లో రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ జులై 6న ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ యం యల్ మాస్ లైన్ ఏలూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 400మంది పోడు సాగు దారులతో ధర్నా జరిగింది. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిపిఐ యం యల్ మాస్ జిల్లా కార్య దర్శి sk గౌస్, జిల్లా నాయకులు బాచినేని సత్య నారాయణ, pow జిల్లా కార్యదర్శి sk మున్ని, డివిజన్, మండల నాయకులు k. కల్లయ్య, m. మల్లేష్, p. వీరబాబు m. ప్రశాంత్, S. రాణి, పట్ల బాబురావు, అర్జున్,అదెయ్య, దేవయ్య, మంగయ్య, కోసయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులకు హార్దిక సహాయం అందజేసిన బాల్యమిత్రులు



**జమ్మికుంట జులై 6 (ప్రజావాణి):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామానికిచెందిన పాషాణం లింగమూర్తి వయసు 38 సంవత్సరాలు 30 తారీకు రోజున అనారోగ్యంతో మృతి చెందడం వలన బిజిగిరి షరీఫ్ పాపయ్య పల్లె నాగంపేట గ్రామాల ప్రజల్లో విషాదం నెలకొల్పిందని తెలిపారు మృతుని కి.భార్య పద్మ ఇద్దరు కుమారులు ఉన్నారు మృతిని మరణాన్ని తెలుసుకున్న బాల్య మిత్రులు ఘటన స్థలానికి వచ్చి కుటుంబాన్ని పరామర్శించి ప్రహడ సానుభూతి తెలియజేసి తన కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి తన కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చినట్టుగా తెలిపారు

# బూరగాము లో అల్లూరి సీతారామరాజు జయంతి ఘనంగా జరిగింది









**పలాస ప్రజావాణి ప్రతినిధి :** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 129వ జయంతి సందర్భంగా సోంపేట మండలం బురగం బూరగాం గ్రామంలో శ్రీరాములు ప్రజా కళామండలి బృందం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి ప్రజా కళామండలి నాయకులు కొర్రాయి నీలకంఠము పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో పలువురు వక్తలు అల్లూరి సీతారామరాజు గిరిజనుల హక్కులు, భూమి-- అడవుల పరిరక్షణ కోసం బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా సాగించిన వీరోచిత పోరాటాన్ని స్మరించుకున్నారు. ఆయన త్యాగస్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం.. శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుమ మాట్లాడుతూ, మహిళల సమాన హక్కులు, రైతు--కూలీ-- గిరిజనుల సమస్యల పరిష్కారం, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అల్లూరి ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సామాజిక కార్యకర్త అరుణ మాట్లాడుతూ, శ్రీకాకుళం ఉద్యమాల నేల అని, ఈ నేలకు పోరాటాల చరిత్ర కొత్తది కాదన్నారు. ప్రస్తుతం కార్పొరేట్ అనుకూల విధానాల కారణంగా తూర్పు కనుమల కొండలు, అడవులు, సహజ వనరులు కనుమరుగయ్యే ప్రమాదంలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాటిని పరిరక్షించే బాధ్యత ప్రజలందరిపై ఉందని, కార్పొరేట్--ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర ప్రజా గొంతుక ప్రతినిధి అమ్మ రామకృష్ణ మాట్లాడుతూ, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఆశయాలు నేటి ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజల హక్కులు, భూమి, అడవులు, సహజ వనరుల పరిరక్షణ కోసం ప్రజలందరూ సంఘటితమై పోరాడాలని, కార్పొరేట్ దోపిడీ విధానాలను ప్రజా ఉద్యమాల ద్వారానే ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బురగం గ్రామ ప్రజలు మాట్లాడుతూ, ప్రస్తుతం అమలవుతున్న కార్పొరేట్, ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వారసత్వాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజల హక్కులు, అడవులు, సహజ వనరుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రీరాములు ప్రజా కళామండలి బృందం విప్లవ, చైతన్య గీతాలను ఆలపించి అమరుల స్ఫూర్తిని ప్రజల్లో నింపింది. ఆ గీతాలు సభకు హాజరైన వారిలో ఉద్యమ చైతన్యాన్ని పెంపొందించాయి. ఈ కార్యక్రమంలో శ్రీరాములు ప్రజా కళామండలి బృందం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువత, రైతులు, కూలీలు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తు లను వెంటనే జాప్యం లేకుండా పరిష్కారం

● మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి

● పాల్గొన్న జిల్లా రెవిన్యూ అధికారి మాలతీ





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై 6 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అధికారులను ఆదేశించారు.

సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్ఓ మాలతి లతో కలిసి అదనపు కలెక్టరు (79) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# మానేరు ఇసుకను ప్రజలకే ఇళ్లకు సులభంగా తక్కువ ధరకు అందించాలని డిమాండ్

● బిజెపి నాయకులుఒకరోజునిరసన దీక్ష చేపట్టారు ● బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు కొలకాని రాజు





**జమ్మికుంట జులై 6 (ప్రజావాణి):** జమ్మికుంట కి తలమానికంగా ఉన్నటువంటి మానేరు ఇసుకను స్థానిక ప్రజలకు ప్రభుత్వం నిర్మిస్తున్నటువంటి ఇళ్ళకు ఇసుకను సులభంగా తక్కువ ధరకు అందించాలని జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆకుల రాజేందర్ కౌన్సిలర్ శీలం శ్రీనివాస్ టంగుటూరి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఇసుక కొరతను సృష్టించి స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వం మానేరు నుంచి హైదరాబాద్ తో పాటు ఇతర పట్టణాలకు ఇసుకను అక్రమంగా లారీల్లో తరలించి కోట్ల రూపాయలను దోచుకుంటున్నారని విమర్శించారు ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్ళకు ఇసుకను బ్లాక్ మార్కెట్లో 8000 వేల రూపాయల వరకు ఇస్తూ పేద ప్రజల నుంచి దాదాపు ఐదు వేల రూపాయలు దోపిడీ చేస్తున్నారని ఒక ఇళ్లు నిర్మాణానికి ఇరువై ట్రిప్పులు ఇసుక అవసరమైతే ఐదు వేల చొప్పున దాదాపు లక్ష రూపాయలు కుడి చేతితో ఇచ్చి ఎడమ చేతితో తీసుకుంటున్నారని ఎద్దేవా చేసారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని జమ్మికుంట ప్రజలకు గతంలో లాగా వేయ్యి రూపాయల లోపు ఇసుకను అందివ్వాలని డిమాండ్ చేశారు లేనట్లయితే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇసుక మాఫియా పై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈకార్యక్రమంలో పట్టణ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు

మంగళవారం,
జూలై 07, 2026
ప్రజావాణి
తెలుగు డైలీ



# ఐటిఐ విద్యార్థులకు బంగారు భవిష్యత్ ఇస్తున్న భవానీ ఐటిఐ కళాశాల

- నిబంధనలకు అనుగుణంగా నడుస్తున్న భవానీ ఐటిఐ కాలేజీ
- అధికంగా ఫీజులు వసూలు అంటూ అసత్య ప్రచారం చేయడము తగదు..
- 17 ఏళ్లుగా నడుస్తున్న భవానీ ఐటిఐ కళాశాల
- పక్కా భవనంలో సాంకేతిక పరిజ్ఞానం తో విద్యార్థులకు పాఠాలు
- వేలాది మంది విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఇస్తున్న భవానీ ఐటిఐ కాలేజీ
- కాలేజీ పై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి..
- విద్యార్థులు , మరియు తల్లి తల్లిదండ్రులు వివరణ













**పలాస ప్రజావాణి ప్రతినిధి** (కంచిలి)శ్రీకాకుళం జిల్లా కంచిలి లోని భవానీ ప్రైవేటు ఐటీఐ కళాశాల పక్కా భవనంలో నడుస్తుంది..17 ఏళ్లుగా ఐటీఐ కళాశాల ఎలాంటి ఆరోపణలు లేకుండా రన్ చేస్తున్నారు.ఇక్కడ విద్యార్థుల నుంచి నిబంధనలు అనుసరించి ఫీజులు వసూలు చేస్తున్నారని విద్యార్థులు, ఎం. సిద్దార్థ్ (కంచిలి ఎలక్ట్రీషియన్ ఫస్ట్ ఇయర్) తెప్పల దిలీఫ్ ( కంచిలి ఎలక్ట్రీషియన్ ఫస్ట్ ఇయర్)కర్రి. మధు (కంచిలి ఎలక్ట్రీషియన్ ఫస్ట్ ఇయర్) తల్లి తల్లిదండ్రులు వివరణ ఇచ్చారు.. ఐటిఐ విద్యార్థులకు బంగారు భవిష్యత్ ఇస్తున్న భవానీ ఐటిఐ కాలేజీ అయితే ఇటీవల వారము రోజులుగా కొంత మంది కాలేజీ పై తప్పుడు ప్రచారం చేస్తూ విద్యార్థులను గందరగోళానికి గురిచేస్తున్నారని అవేదన వ్యక్తము చేస్తున్న విద్యార్థులు, వారి తల్లి తల్లిదండ్రులు తెలిపారు.. ఈ కాలేజీ లో ఇంతవరకు చదివిన విద్యార్థులుకు ఉపాధి అవకాశాలు ఇచ్చిన ఘనత భవానీ ఐటిఐ కలశాల అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. వేలాది మందికి ఉపాధి అవకాశాలు పొందామని లబ్ధి దారులైన్ విద్యార్థులు తెలిపారు.అలాగే విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ప్రాధాన్యతనిస్తూ వృత్తి విద్యా కోర్సులతో పాటు క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహం ఇస్తున్నారు. విద్యార్థుల కోసం కళాశాల ఆవరణలో ఆటలు అందిస్తున్నారు.క్రీడలను ఆడేందుకు ప్రత్యేకంగా క్రీడా ప్రాంగణాలు ఉన్నాయి.ఇక్కడ ఐటిఐ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన ఉపాధి అవకాశాలు పొందామని లబ్ది దారులైన్ విద్యార్థులు తెలిపారు.

ఉన్నత విలువలతో హుందాగా నడుస్తున్న భవానీ ఐటిఐ కాలేజీ పై తప్పుడు ప్రచారం తగదు..

కాలేజీ కరస్పాండెంట్ బేసి. తవిటి రాజు

శ్రీకాకుళం జిల్లాలోని కంచిలి లోని ప్రైవేటు భవానీ ఐటిఐ కాలేజీ 17 సంవత్సరాలుగా ఎంతో హుందాగా నడుస్తున్న కాలేజీ పై తప్పుడు ప్రచారం చేస్తూ విద్యార్థులను గందరగోళానికి గురి చేస్తున్నారని భవాని ఐటిఐ కాలేజీ కరస్పాండెంట్ బేసి . తవిటి రాజు స్పష్టం చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదలలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రెండు దశాబ్దాలుగా కాలేజీ హుందాగా నడుస్తున్న సంగతి అందరికీ తెలిసినది అని ఆయన అన్నారు..ఇటీవల కొంత మంది కావాలనే కాలేజీపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన



తెలిపారు.విద్యార్థులు ఉపాధి అవకాశాలు అందిస్తూ అందరి మన్నన్నలు పొందుతున్న కాలేజీపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన అవేదన వ్యక్తము చేశారు...

# ఉప్పల్ లో ఘనంగా జనసంగ్ పార్టీ అధినేత శ్యాం ప్రసాద్ ముఖర్జి జయంతి



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 6 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** భారతీయ జనతా పార్టీ ఉప్పల్ డివిజన్ ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, మహోన్నత జాతీయవాది, గొప్ప విద్యావేత్త, దేశభక్తుడు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా, ఉప్పల్ బీజేపీ డివిజన్ కార్యాలయంలో వారి చిత్రపటానికి ఘనంగా పూలమాల వేసి నివాళు లర్పించిన కార్యక్రమం, ఉప్పల్ బీజేపీ డివిజన్ అధ్యక్షులు మర్నేని ఫనీంద్ర అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్ పాల్గొని శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులు అర్పించగా బీజేపీ సీనియర్ నాయకులు ధర్మ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉప్పల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్ ఉపాధ్యక్షులు కోనేటి అంజి రెడ్డి సీనియర్ నాయకులు చోలేటి బ్రహ్మచారి షామీర్పేట్ హనుమంత్ రెడ్డి గారు ఈగ లక్ష్మణ్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మద్దెల పద్మ ఓబీసీ మోర్చా అధ్యక్షులు అమరేందర్ యువ మోర్చా అధ్యక్షులు ఆడెపు రమేష్ దళిత మోర్చా అధ్యక్షులు భాజా జయరాం గిరిజన మోర్చా అధ్యక్షులు బానోత్ రాజు నాయక్ వెంకట్ సాయి ముదిరాజ్, నరసింహ గౌడ్, గురువయ్య, మమత, నిశాంత్ బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను స్మరించుకున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు

# కల్లేపల్లి గ్రామ అభివృద్ధి పనులకు ప్రజావాణిలో వినతి



**బెజ్జంకి, జూలై 6 (ప్రజావాణి):**సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం కల్లేపల్లి గ్రామ ప్రతినిధులు గ్రామ అభివృద్ధి పనుల కోసం వినతిపత్రంనమర్పించారు. గ్రామానికి నూతన తాగునీటి బావి, ప్రభుత్వ పాఠశాల భవనం, అంగన్వాడీ కేంద్రం మంజూరు చేయడంతో పాటు ఆశా వర్కర్‌ను నియమించాలని అధికారులను కోరారు.గ్రామ ప్రజల మౌలిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బిగుల్ల మోహన్, ఉపసర్పంచ్ శేషి వినీత్, వార్డు సభ్యులు మంకాళి మిథున్, ఒగ్గు కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం డివిజన్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని సీఎంసీ కమిషనర్‌కు వినతి




**రామచంద్రపురం, జూలై 6 (ప్రజావాణి):**రామచంద్రపురం డివిజన్‌లో మిగిలి ఉన్న అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ కాలనీవాసులతో కలిసి సీఎంసీ కమిషనర్ శ్రీజనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన హయాంలో డివిజన్‌లోని అన్ని కాలనీల్లో అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. అయితే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల కారణంగా పలు ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిన్నాయని, వాటికి సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే సాయినగర్ కాలనీలో పార్కు ఏర్పాటు, మల్లికార్జున నగర్, సాయినగర్ కాలనీల్లో రిటైనింగ్ వాల్ నిర్మాణం, మల్లికార్జున నగర్, శ్రీ సాయినగర్, రామచంద్రారెడ్డి నగర్‌లలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.వినతిపత్రాన్ని స్వీకరించిన సీఎంసీ కమిషనర్ సానుకూలంగా స్పందించారు. సమస్యలు ఉన్న ప్రాంతాలను పరిశీలించి వెంటనే నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. అవసరమైన నిధులు మంజూరు చేసి ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# స్వచ్ఛ కలెక్టరేట్ , మనందరి బాధ్యత

- కలెక్టరేట్ కార్యాలయాలు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి
- స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన మెదక్ అధికారులు ప్రజల భాగస్వామ్యమే బలం.
- వ్యర్థాలను సక్రమంగా వేరు చేయండి - శుభ్రమైన మెదక్ కు సహకరించండి.
- ప్రభుత్వ కార్యాలయాల నుండే సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిబంధనలు పక్కా ప్రణాళికతో అమలు
- వివిధ శాఖల అధికారులకు నాలుగు రకాల డస్ట్ బీన్స్ పంపిణీ
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్




**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి. జూలై 5** స్వచ్ఛ కలెక్టరేట్ మనందరి బాధ్యత అని వ్యర్థాలు సక్రమంగా వేరు చేయండి పరిశుభ్రమైన కలెక్టరేట్ గా తీర్చిదిద్దాలని. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి హాల్ నందు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిబంధనలు అనుసరిస్తూ అధికారులకు అవగాహన కల్పిస్తూ జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో నాలుగు రకాల డస్ట్ బిన్స్ను అధికారులకు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పక్కా ప్రణాళికతో కలెక్టరేట్ కార్యాలయాల్లో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా స్వచ్ఛ మెదక్ తీర్చిదిద్దేందుకు అధికారులు ప్రజలు కంకణబద్ధులై పని చేయాలన్నారు.ప్రతి కార్యాలయాల్లో నాలుగు డస్ట్ బిన్స్ అందుబాటులో ఉంచాలని ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మీ కార్యాలయాల్లో పేర్కొన్న చెత్తను వీరి వీరి గా సపరేట్ చేసి డస్ట్ బీన్స్ లలో వేయాలన్నారు. పర్యవేక్షణకు ప్రతి కార్యాలయంలో ఒకరు బాధ్యత తీసుకోవాలి అన్నారు ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రతపై బాధ్యతగా మెలిగి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం దిశగా భాగస్వామ్యం కావాలన్నారు ఇంటి వద్దనే ఘన వ్యర్థాలు నాలుగు విభాగాలుగా వేరుచేసి గ్రామపంచాయతీ సిబ్బందికి ఇవ్వాలని , సూచించారు. నాలుగు రకాల చెత్త తడి చెత్త, పొడి చెత్త, సానిటరీ చెత్త ప్రత్యేక జాగ్రత్త చెత్త గా వేరుచేసి ఇవ్వాలని ,తడి చెత్తకు ఆకుపచ్చ రంగు డస్ట్ బిన్, పొడిచేతకు బ్లూ కలర్ డస్ట్ బిన్, సానిటరీ చెత్తకు రెడ్ కలర్ డస్ట్ బిన్ మరియు ప్రత్యేక జాగ్రత్త చెత్తకు వాడా బ్లాక్ కలర్ డస్ట్ బిన్ లను వాడాలని తెలియజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ (BLA) బూత్ లెవెల్ ఏజెంట్లకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన SIR (Special Intensive Revision) పై సమీక్ష సమావేశం నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,







**మనప్రజావాణి మెదక్ జిల్లా ప్రతినిధి. జూలై 5** నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి, మెదక్ పార్లమెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.వి వెన్నెల గద్దర్ గార్లు....ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటరు జాబితా సవరణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా క్షేత్రస్థాయిలో బీఎల్ఎలు ఎస్ఐఆర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొని,అర్హుల ఓట్లు తొలగి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ నెలాఖరులో విడుదలయ్యే డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాకు ముందే ప్రతి బూత్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఓటర్ల జాబితాలో ఏవైనా పొరపాట్లు లేదా అభ్యంతరాలు ఉంటే వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేయించాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు, బూత్ కమిటీలు, దీూాలు సమన్వయంతో పనిచేసి ఒక్క అర్హుడి ఓటు కూడా కోల్పోకుండా చూడాలని పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైన రాజ్యాంగ హక్కు అని పేర్కొన్న ఆయన, ప్రజల ఓటు హక్కును పరిరక్షించే విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎలాంటి రాజీ పడదని స్పష్టం చేశారు. ప్రతి అర్హుడి ఓటును కాపాడేందుకు క్షేత్రస్థాయిలో నిరంతరం పనిచేస్తామని, ప్రజలు కూడా తమ ఓటర్ల జాబితాను తప్పనిసరిగా పరిశీలించి అవసరమైన సవరణలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, దీూాలు, బూత్ కమిటీ సభ్యులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పత్తి ఉత్పాదక మిషన్ కింద రైతులకు పత్తి విత్తనాల పంపిణీ

**ప్రజావాణి,నంగునూరు, జూలై 6 :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పత్తి ఉత్పాదక మిషన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నంగునూరు మండల కేంద్రంలో అర్హులైన రైతులకు పూర్తి సబ్సిడీపై పత్తి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ దేవులపల్లి యాదగిరి, మండల వ్యవసాయ అధికారి (ఏఓ) గీత పాల్గొని రైతులకు పత్తి విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విత్తనాలను సద్వినియోగం చేసుకుని శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు అందించే సూచనలు పాటిస్తూ పంట నిర్వహణ చేపట్టాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అచ్చిన సత్తయ్య, గౌరబోయిన సంపత్,విక్రమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాండ్ల రమేష్, యువజన



కాంగ్రెస్ నాయకుడు బాగు శ్రీకాంత్ యాదవ్, చేర్యాల బాలయ్య, మైనార్టీ సెల్ నాయకుడు ఎండి ఎజాస్, నాగరాజుపల్లి సర్పంచ్



ముక్కెర లింగం, కందికట్ల రాజు, పంగ రాజశేఖర్, వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న కార్యదర్శి కి ఆత్మీయ వీడ్కోలు

**రాయికల్; జులై 06 (ప్రజావాణి):**రాయికల్ మండలంలోని వద్దెర కాలనీ (శివాజీ నగర్) గ్రామం నుండి బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శి వెల్ది దివ్య జ్యోతికి సోమవారం సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్, పాలకవర్గం, గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ అమీర్‌కు స్వాగతం పలికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్, గ్రామస్తులు మాట్లాడుతూ దివ్య జ్యోతి గ్రామ అభివృద్ధికి చేసిన కృషి అభినందనీయమని, ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.నూతన పంచాయతీ కార్యదర్శి అమీర్ ను గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్, ఉప సర్పంచ్ బోదాసు రాజేష్, వార్డు సభ్యులు బోదాసు లక్ష్మి, వెంకటి, సూర మాధురి, మురళి, పల్లపు అశోక్, బోదాసు రాజేశ్వరి, రాజారెడ్డి, పల్లపు వెంకట్, బోదాసు వెంకవ్వ, రాజయ్య, బోదాసు లక్ష్మీనారాయణ,మాజీ సర్పంచ్ మన్నెగుండ్ల వెంకమ్మ-నర్సయ్య, ప్రధానోపాధ్యాయులు బేతి మోహన్, ఉపాధ్యాయులు నవ్యశ్రీ, కారోబార్ జలంధర్, అంగన్వాడీ బియ్యని సుజాత, ఆశవర్కర్ సుమలత, గ్రామ పెద్దలు అల్లెపు గంగాధర్, దేవల్ల నర్సయ్య,వివోఏ రోజా, మహిళా సంఘాల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# జర్నలిస్టుల పిల్లల ఫీజు రాయితీకై ఎంఈఓ కి వినతిపత్రం అందజేత



ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం జులై 06మండల జర్నలిస్టుల యూనియన్ సభ్యులు సోమవారం మండల విద్యాశాఖాధికారిని వరలక్ష్మికి వినతిపత్రాన్ని సమర్పించారు.?ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ సమాజంలో ప్రభుత్వం,ప్రజల మధ్య వారధిగా ఉంటూ, నిరంతరం ప్రజల సమస్యలను వెలుగులోకి తెస్తూ శ్రమిస్తున్న జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుకుంటున్న జర్నలిస్టుల పిల్లల విద్యాభ్యాసానికి 50% ఫీజు రాయితీ (ఫీజు కన్సెషన్) కల్పించేలా ప్రభుత్వ పరంగా తగిన ఆదేశాలు జారీ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగానే అడవిదేవులపల్లి మండలంలో కూడా ఎంఈఓ కి వినతి పత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు.ఈ వినతిపత్రాన్ని ఉన్నతాధికారులైన జిల్లా విద్యాశాఖాధికారి డిఈఓ దృష్టికి తీసుకెళ్లి,జర్నలిస్టుల పిల్లలకు న్యాయం జరిగేలా చూడాలని వారు అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో అడవిదేవులపల్లి జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు కొట్టే శ్రీనివాసరావు,కేశబోయిన.నరసింహ,పోలు పుల్లారెడ్డి, రామకృష్ణారెడ్డి, చింతల కోటి,సన్నాయిల రాము,కొత్త జయానందరావు,ముళ్లపాటి అనిల్,కొత్త.గోవర్ధన్,కలకొండ హరీష్,నారాయణ,శీలం వీరాంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం పై మరియు ఎలినినో ప్రభావం పై రైతులకు అవగాహన కార్యక్రమం.




వత్సవాయి జులై 6 మన ప్రజావాణి :మండలలోని డబ్బాకుపల్లి , పోలంపల్లి, వత్సవాయి, కంభంపాడు గ్రామాలని సొసైటీ లో మండల వ్యవసాయ అధికారి జి. సత్యనారాయణ ప్రకృతి వ్యవసాయం పై మరియు ఎలినినో ప్రభావం పై రైతులు కి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, ఎలినినో ప్రభావం గురించి రైతులు చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికల గురించి వివరించారు, నవధాన్యాల సాగు,ఆరుతడి పంటలు వేసుకోవడం ద్వారా బెట్ట పరిస్థితులను తట్టుకొని పంటలను కాపాడుకోవచ్చని రైతులకు సూచించారు. విత్తన గుళికల తయారీ గురించి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది డెమో ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లోపోలంపల్లి సొసైటీ అధ్యక్షులు మన్నే బాలకృష్ణ గారు సొసైటీ సెక్రటరీ లు సుధాకర్, సయ్యద్ మోహన్ బాబు, హరికృష్ణ, రామకృష్ణ,సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రాణి,సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి

- ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి ఆర్యుపిపిటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ వినతి.

రాయికల్; జులై 06 (ప్రజావాణి) ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో లోపాలు లేదా ఫుడ్ పాయిజనింగ్ వంటి ఘటనలు జరిగిన సందర్భాల్లో ఉపాధ్యాయులను బాధ్యులను చేస్తూ చర్యలు తీసుకోవాలనే ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ కోరారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి జిల్లా శాఖ తరపున జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఎనగందుల రాజేంద్రప్రసాద్,జిల్లా శాఖ గౌరవ అధ్యక్షులు అలకట్టు సత్యనారాయణలు వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇప్పటికే విద్యాబోధనతో పాటు అనేక పరిపాలనా బాధ్యతలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆన్‌లైన్ నివేదికలు,పరీక్షల నిర్వహణ వంటి అనేక విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, ఆహార నాణ్యత, భద్రతకు సంబంధించిన పూర్తి బాధ్యతలను కూడా వారిపైనే మోపడం సమంజసం కాదని తెలిపారు.వారానికి ఒక రోజు లేదా ఒక పూట తరగతులను వదిలి భోజన పర్యవేక్షణ చేయాల్సి వస్తే విద్యాబోధనకు అంతరాయం ఏర్పడి, సిలబస్ పూర్తి చేయడం కష్టమవుతుందని, దీని ప్రభావం విద్యార్థుల అభ్యాస ప్రమాణాలపై పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను ప్రత్యేక ఏజెన్సీలకు అప్పగించాలి. ప్రతి పాఠశాలకు ప్రత్యేక మిడ్-డే మీల్ సూపర్వైజర్ లేదా హాస్టల్ వార్డెన్ తరహా సిబ్బందిని నియమించాలి. ఉపాధ్యాయులు కేవలం సాధారణ పర్యవేక్షణ మాత్రమే నిర్వహించేలా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలి. ఆహార నాణ్యత, పరిశుభ్రత, భద్రతలో లోపాలు జరిగితే సంబంధిత నిర్వహణ సంస్థ లేదా ఏజెన్సీనే బాధ్యులను చేయాలి. ఈ అంశంపై ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి ఆచరణ సాధ్యమైన నిర్ణయం తీసుకోవాలి. మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.10,000 గౌరవ వేతనం కల్పించాలి.ఒక్కో విద్యార్థికి రూ.15 చొప్పున నిర్వహణ వ్యయం చెల్లిస్తేనే నాణ్యమైన భోజనం అందించగలమని పేర్కొన్నారు.

ఉపాధ్యాయులకు కూడా టిఫిన్, భోజనం సంబంధించిన నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరారు. ఉపాధ్యాయులను అదనపు బాధ్యతల నుంచి విముక్తి కల్పించి, విద్యాబోధనపై పూర్తిస్థాయిలో దృష్టి సారించేలా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ విజ్ఞప్తి చేశారు.

# కుల వివక్షతపై నిర్విరామ పోరాటం చేసిన మహనీయులు డా.బాబు జగ్జీవన్ రామ్.

- ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పోచిరాం.
- కోటగిరిలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు.



కోటగిరి/ప్రజావాణి:-సమాజంలో కుల వివక్షతపై నిర్విరామ పోరాటం చేసిన మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని నిజామాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ సహాయ కార్యదర్శి సోంపూర్ పోచిరాం తెలిపారు. సోమవారం కోటగిరి మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద బాబు జగ్జీవ న్ రామ్ యూత్ ప్రతినిధులు, ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు ఘనం గా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్ర పటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సోంపూర్ పోచిరాం మాట్లాడుతూ.డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సమాజానికి చేసిన సేవలు మరువలేనివని.ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటా లు వెల కట్టలేనివని అన్నారు. ఆయన రాజకీయంగా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించి దేశ ప్రజలకు అనేక సేవలు చేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకువెళ్లాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు, కోటగిరి గ్రామ 16 వ వార్డు సభ్యులు కన్నం శ్రీనివాస్,కోటగిరి గ్రామ 17 వ వార్డ్ సభ్యులు సాజిదా బేగం నజీర్,మాదిగ ఎమ్మార్పీఎస్ కోటగిరి గ్రామ అధ్యక్షులు జెండా దినేష్,ఎమ్మార్పీఎస్ నాయకులు అస్కుల రవి,పేగు లాలయ్య,సుధాకర్, అశోక్,అబ్బయ్య,చరణ్,తదితరులు పాల్గొన్నారు.

# హమాలీలు వడ్ల బస్తాలు మోస్తే రేవంత్ రెడ్డి ఢిల్లీకి డబ్బుల మూటలు మోస్తున్నాడు

- బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టి రామారావు




మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 6 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి ) 18వ హమాలీ ఆవిర్భావ దినోత్సవ సభ హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు మీరు వడ్ల బస్తాలు మోసి కష్టపడ్డారు, కానీ ఇవాళ ముఖ్యమంత్రి సైతం కష్టపడుతున్నాడు, కానీ ఏ సంచులు మోస్తున్నాడో నాకంటే మీకే బాగా తెలుసు.అవి ఎక్కడికి మోస్తున్నాడో కూడా మీకే తెలుసు.ఢిల్లీలో ఉన్న పెద్దల కోసం డబ్బుల మూటలు మోసి మోసి తను కష్టపడుతున్నాడని కె టి ఆర్ అన్నారు అక్కడ రెండు పంపులు స్టార్ట్ చేస్తే తెలంగాణ మొత్తం సుభిక్షం అవుతుందని మేము చెప్పడం జరిగింది, కానీ తను చేయడం లేదు. ఎందుకంటే బిఆర్ఎస్ ను బద్నామ్ చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెట్టుకోవడం జరిగిందన్నారు . ఇక ఈ గొడవ అంతా ఎందుకని నీళ్లే ఇవ్వకపోతే ఏ గొడవ ఉండదని,ఇవాళ నీళ్లు ఉండి కూడా పంటలను ఎండబెడు తున్నాడు, రైతులను అరిగోస పెడుతున్నాడు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను తొక్కుతున్నాడని చెప్పారు బి ఆర్ ఎస్ హయాంలో ఉన్న రేట్లు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత భూములకు పూర్తిగా పడిపోయిన పరిస్థితి నెలకొంది. మా మీద ముఖ్యమంత్రి రెండు కేసులు పెడతారు, మాకేం పర్వాలేదు.ఒకవేళ మీ మీద కేసులు పెడితే మాత్రం తన వీపు సాపవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బాగా తెలుసన్నారు హమాలీ కార్మికులను ఉద్దేశించి గతం లో హమాలీలు ఎన్నో విధాలుగా ఇబ్బందులు పడ్డారు.కేసీఆర్ దయతో 8 రూపాయలు ఉన్న రేట్లను 26 రూపాయలకు పెంచడం జరిగింది, అది కేసీఆర్ ఘనతగా వారు బావించి సంతోషపడ్డారు.250 శాతం రేట్లు పెంచుకున్నామని హమాలీలు సంబర పడ్డారు.గతంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి రేట్లు పెరిగితే, కేసీఆర్ వచ్చాక రెండు సంవత్సరాలకు ఒకసారి రేట్లు పెంచుకొని చాలా సంతోషంగా ఉన్నాం అని హమాలీ కార్మికులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.హమాలీ కార్మికులకు ఆరోగ్య భద్రతతో పాటు ఏ రకమైన సమస్యలు ఉన్నా నెరవేర్చే బాధ్యత మనది. ఈ రాష్ట్రంలో గులాబీ జెండా ఎగరడం తథ్యం, అంతే కాకుండా హమాలీల సమస్యలు తీర్చడం సైతం జరుగుతుంద న్నారు ఒక్కటి కూడా వదిలి పెట్టకుండా అన్ని తీర్చే బాధ్యత నాది.తెలంగాణలో కేసీఆర్ వచ్చిన తర్వాత ఏ తీరుగా వడ్లు పండాయో మీ అందరికీ తెలుసు,ఏ విధంగా పంటలు సస్యశ్యామలంగా మారాయో మీ అందరికీ తెలుసు.సాగు విస్తీర్ణం సైతం ఎంతో పెరిగింది. కేసీఆర్ వచ్చాక ఈ రాష్ట్రంలో ప్రజలకు అన్నం పెట్టే విధంగా అటు రైతులు కష్టపడితే, ఇటు బస్తాలు మోసి మోసి హమాలీ కార్మికులు మీ వీపు కాయలు కాసిన పరిస్థితి నెలకొంది. నేడు రాష్ట్రంలో వర్షాలు లేక రైతులు ఆకాశాన్ని దిగాలుగా చూస్తున్న పరిస్థితి నెలకొంది.నిన్న మేము కాళేశ్వరం లోని కన్నెపల్లి పంప్ హౌస్ సందర్శించడం జరిగిందని , కానీ అక్కడ లక్ష క్యూసెక్కుల నీరు వృధాగా సముద్రంలో కలుస్తుందిన్నారు కేసీఆర్ రాష్ట్రంలో ఎక్కడైతే నీళ్లు ఉంటాయో గోదావరిలో, ఆ పాయింట్ ని వెతికి మరి పట్టుకొని అక్కడ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం జరిగింది.నిన్న మేము అక్కడి నుండి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది, మా పైన ఏమైనా కోపం ఉంటే ఏమైనా కేసులు పెట్టుకోండి, అంతే కాకుండా మా మీద కోపం రైతుల మీద తీయొద్దని రిక్వెస్ట్ చేయడం జరిగింది.ఇప్పుడు నీళ్లిస్తే యూరియా ఇవ్వాలి, యూరియా ఇస్తే పంటలు పండుతాయి, పంటలు పండితే మద్దతు ధర ఇవ్వాలి, మద్దతు ధర ఇస్తే మళ్ళీ బోనస్ ఇవ్వాలి. ఇదంతా ఎందుకు అని నీళ్లు ఇవ్వడం లేదన్నారు రాష్ట్రాన్ని నడిపే వ్యక్తి మంచి బుద్ధి కలిగిన వాడు ఉంటే, రాష్ట్రంలో పేదలు, పెద్దలు, హమాలీలు, మిల్లు యజమానులు అందరూ సంతోషంగా ఉంటారు.పది సంవత్సరాలు కేసీఆర్ హయాంలో మనం అదే చూసాం, రైతులు బాగున్నారు, పారిశ్రామిక వేత్తలు బాగున్నారు, హమాలీలు బాగున్నారు, అందరూ బాగున్నారు.బి ఆర్ ఎస్ కు అధికారం లేకపోయినప్పటికి ప్రజల్లో మమకారం మాత్రం పోలేదు.ఈ కష్ట సమయంలో ఎవరైతే బి ఆర్ ఎస్ పార్టీకి అండదండగా ఉన్నారో వారందరినీ కాపాడుకుంటాం ఈరోజు 18వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నామని హమాలీలు ఆహ్వానించారని, మా గుండెల్లో కేసీఆర్‌ను పెట్టుకున్నామని మీరు ఇక్కడికి రావాలని పిలిచిన హమాలీ కార్మికులకు కృతజ్ఞతలు.మీ రుణం ఖచ్చితంగా తీర్చుకుంటానని మీ ప్రతి సమస్యను తీర్చే బాధ్యత నాదేనని నేను వెల్లడిస్తున్నాను.మీరంతా ఐక్యమత్యంగా గట్టిగా ఉండాలని కోరుతున్న.ఇంకా రెండు సంవత్సరాల్లో ఖచ్చితంగా కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందాం.ఏ చిన్న సమస్యలు ఉన్నా తప్పకుండా పరిష్కరించుకుందామని మీ అందరికీ తెలియజేస్తున్న అన్నారు

# సైబరాబాద్ పరిధి మున్సిపల్ వర్కర్లకు సీఎంసీ స్థాయి వేతనాలు అమలు చేయాలి: సీఐటీయూ

- వర్కర్లులకు కనీస వేతనం 18800 చెల్లించాలి: నాగేశ్వరరావు






అమీన్పూర్, జూలై 6 (ప్రజావాణి): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అమీన్పూర్, పటాన్చెరు సర్కిళ్లలో పనిచేస్తున్న మున్సిపల్ వర్కర్లకు సీఎంసీ పరిధిలో అమలవుతున్న వేతనాలు, చట్టబద్ధమైన సౌకర్యాలను వెంటనే కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ, అమీన్పూర్, బొల్లారం, తెల్లాపూర్ మున్సిపాలిటీలను గ్రేటర్ పరిధిలో విలీనం చేసి తొమ్మిది నెలలు గడిచినా కార్మికులకు ఇప్పటికీ పాత వేతనాలే చెల్లిస్తున్నారని విమర్శించారు.సైబరాబాద్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ వర్కర్లకు నెలకు రూ.18,800 కనీస వేతనం వెంటనే అమలు చేయాలని కోరారు. డ్రైవర్లు, ఎలక్ట్రిషియన్లు, అటెండర్లు, పారిశుద్ధ కార్మికులు, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ వేతనాల పెంపు లేకపోవడం అన్యాయమన్నారు.పారిశుద్ధ కార్మికులకు సబ్బులు, నూనెలు, యూనిఫాంలు, గ్లౌజులు, చీపుర్లు వంటి కనీస భద్రతా సామగ్రి కూడా అందించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే మున్సిపల్ వర్కర్లను సమీకరించి సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. జయరాం, ఆగమ్మ, వెంకటమ్మ, కె. లక్ష్మి, సంతోష్ శ్రీ, లక్ష్మి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

- టీయూడబ్ల్యూజే మండల అధ్యక్షులు షేక్ మౌలాలి



ప్రజావాణి వేములపల్లి జూలై 6 వేములపల్లి, నల్లగొండ జిల్లాలో జర్నలిస్టుల కుటుంబ సభ్యుల పిల్లలకు పాఠశాల విద్య కోసం ఫీజు రాయితీ సర్క్యులర్ జారీ చేయడంలో విద్యాశాఖ నిర్లక్ష్యన్ని నిరసిస్తూ సోమవారంమండలకేంద్రంలోనితహశీల్దార్,మండలవిద్యాధికారి కార్యాలయాలలోటియుడబ్ల్యూజె ఐజేయు మండల అధ్యక్షుడు షేక్ మౌలాలి, ఆధ్వర్యంలో వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మౌలాలి,మాట్లాడుతూ టియుడబ్ల్యూజె-ఐజేయు ఆధ్వర్యంలోరాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా నల్లగొండ జిల్లాకలెక్టరేట్, లో డిఆర్ఓకు,జిల్లా విద్యాశాఖ అధికారికి జూన్ 5న వినతి పత్రంఇవ్వడంజరిగిందన్నారు. పాఠశాలలు ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నప్పటికీ ఫీజు రాయితీ సర్కులర్ ఇవ్వడంలో జిల్లా విద్యాశాఖ కాలయాపనచేస్తుదన్నారు. రాష్ట్రంలోని అనేక జిల్లాలలో జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో 75శాతం రాయితీ కల్పించేందుకు సర్కులర్ ఇవ్వగా, నల్లగొండ జిల్లాలో మాత్రం కమిషనరేట్ నుంచి అనుమతి రావాలంటూ జిల్లా విద్యాశాఖ అధికారులుపేర్కొనడం సమంజసం కాదన్నారు. సర్కులర్ జారీ అయ్యేవరకు టియుడబ్ల్యూజే -ఐజేయు ఆధ్వర్యంలో దశలవారిగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని అయన స్పష్టంచేశారు.ఈకార్యక్రమంలో టుటియుడబ్ల్యూజే మాడ్గులపల్లి మండల అధ్యక్షుడు షేక్ రసూల్, జిల్లా కమిటీ సభ్యుడు దైద వెంకటేశ్వర్లు,వేములపల్లి మండల కమిటీ ఉపాధ్యక్షుడు వంగాల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి తండు వెంకన్న గౌడ్, కోశాధికారి ముండ్ల కళ్యాణ్ యాదవ్, జర్నలిస్టు షేక్ అబ్జాల్,ముండ్ల లింగయ్య యాదవ్,తోపాటు కట్టా ఆనంతారెడ్డి, గాదె వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి.



ప్రజావాణి మడుగులపల్లి జూలై 6:మాడ్గులపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, కోరారు.సోమవారం మండల వ్యాప్తంగా ఉన్న 32 ప్రభుత్వ పాఠశాలలను సీపీఎం పార్టీ మండల నాయకత్వంతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో తరగతి గదులకు సంబంధించి ఇందుగులలో 3, పాములపాడులో 2 ,చిరుమర్తి లో ఒకటి,పూసలపాడులో 2, కుక్కడంలో 3,గారకుంటపాలెం లో 2 గదుల కొరత ఉందన్నారు.కన్నెకల్లు పాఠశాల స్థలం 8 ఎకరాల్లో ఉన్నందున మండలానికి రావాల్సిన ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను అక్కడే నిర్మించాలి అన్నారు.మండలంలోని మొత్తం 32 పాఠశాలల్లో త్రాగునీటి సమస్య ఉందన్నారు.మంచినీరు లేక బయటి నుంచి తెచ్చుకోవాల్సి వస్తున్నందున పాఠశాల అధ్యాపకులకు ఇబ్బంది కలుగుతుందన్నారు.వెంటనే అన్ని పాఠశాలల్లో మంచినీటి సదుపాయం కల్పించాలన్నారు.దాదాపుగా సగం వరకు పాఠశాలల్లో టాయిలెట్స్ సమస్య ఉన్నందున విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు.అదేవిధంగా అన్ని పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.కొన్ని హై స్కూల్లలో ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు.కొన్ని గ్రామాల్లో పాఠశాల ఆవరణలోనే గ్రామ పంచాయతీ భవనాలు ఉన్నాయన్నారు.వాటిని వెంటనే అక్కడి నుంచి తొలగించాలని కోరారు.అన్ని పాఠశాలల్లో గ్రంథాలయాలకు మరియు కంప్యూటర్ ల్యాబ్ లకు గదులు లేవన్నారు.ప్రస్తుతం జరుగుతున్న డిజిటల్ క్లాసులకు అనుగుణంగా అన్ని పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూంలు మరియు ల్యాబ్ లు ఏర్పాటు చేసి టీచర్లను నియమించాలన్నారు.మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ భవనం చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం వలన విద్యార్థినులకు రక్షణ లేదన్నారు.ప్రహరీ గోడ నిర్మాణానికి ముగ్గు పోసి వదిలేశారన్నారు.విద్యార్థుల రక్షణ దృష్ట్యా వెంటనే నిర్మాణం పూర్తి చేయాలన్నారు.వారి వెంట సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, మండల నాయకులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి,పుల్లెంల శ్రీకర్,పఠాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు అపోజిట్పల్లి సురేష్ డిమాండ్

- మెదక్ జిల్లాలో ఉన్నటువంటి విద్యాసంస్థలను బందుకు పిలుపునిస్తాం ఎస్సీ ఎస్టీ విద్యార్థుల. సమస్యలు. పరిష్కారం అయ్యేవరకు విద్యాసంస్థలను బంధు కార్యక్రమాన్ని నిర్వహిస్తం

**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి జూలై 5.** మెదక్ జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో బెస్ట్ అవైలేబుల్ సీట్స్ కొరకు ప్రైయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలల్లో 1986-జాతీయ విద్యా విధానంలో భాగంగా, 2009 - విద్యా హక్కు చట్టం ద్వారా ఉచిత నిర్బంద విద్యా మరియు ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో 25% శాతం సీట్లను (రాజ /రా లకు , బాలికలకు మరియు జుటొా ) కేటాయించాలని చట్టం చేయబడింది కానీ పెట్టుబడి దారి వ్యవస్థ శ్రామిక, పీడత మరియు సామజికంగా, ఆర్థికంగా అణచివేయబడిన నిరు పేద ప్రజల అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారు పెత్తందారి అధికార వర్గాలు చాలా వివక్షను చూయిస్తున్నారు. పెత్తందారి ప్రభుత్వాలు, పెట్టుబడి దారులు కలిసి బలహీన వర్గాలను క్రమక్రమంగా రాజ్యాంగ కల్పించిన హక్కులను విధానాలను కూడా లెక్కచేయడం లేదు ఈ



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ఆయన పర్యవేక్షణ లో ఉన్నటువంటి విద్యాశాఖలో బెస్ట్ అవైలేబుల్ విద్యార్థులను ప్రైవేట్, కార్పొరేట్ యాజమాన్యాలు అకాడమిక్ ఇయర్ స్టాట్ అయి నెల రోజులైనా ఇప్పటి వరకు వారిని తీసుకోలేదు ప్రతి రోజు వందలాది మంది విద్యార్థులు తల్లిదండ్రులు స్కూల్ ప్రాంగణం బయట పడిగాపులు కాస్తున్నారు అంతే కాకుండా కలెక్టర్ కార్యాలయానికి తీరుగుతున్నారు అయినా ప్రయివేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు స్పందించట్లేదు కాబట్టి విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా సంఘాల నాయకులు కలిసి ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ గారికి వినతీ పత్రము



అందజేశారు ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణా రాష్ట్ర నాయకులు అప్పాజీపల్లి సురేష్ మాట్లాడుతూ తక్షణమే అధికారులు పరిస్కారం చూపించకపోతె విద్యార్థుల తల్లి దండ్రులు,ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలతో కలిసి మెదక్ జిల్లా లో ఉన్నటువంటి విద్యా సంస్థలను బంద్ కు పిలుపునిస్తాం పరిష్కారం అయ్యే వరకు విద్యా సంస్థలను బంద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని సంబంధిత అధికారులకు హెచ్చరించడం జరిగింది ఈకార్యక్రమంలో జూవీ మల్లేశం గారు జిల్లా నాయకులు మరియు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు పాల్గొనడం జరిగింది

# నేరేడుచర్ల జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపల్ గా నీరజ.




**నేరేడుచర్ల ప్రజావాణి జూలై 7:**నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా పూసం నీరజ సోమవారం నాడు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈమె ఇప్పటివరకు ఖమ్మం జిల్లా ఇల్లందులో కెమిస్ట్రీ లెక్చరర్ గా,ఖీూజ ప్రిన్సిపల్ గా పనిచేస్తూ ఇటీవల పదోన్నతి పొందింది. ఈ మేరకు ఆమె ఈరోజు ఇంచార్జి ప్రిన్సిపల్ పి.వెంకటరమణ నుంచి ప్రిన్సిపల్ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నీరజ మేడంను రాష్ట్రGJLA అధ్యక్షులు, ఇంటర్ విద్య జాక్ చైర్మన్ డాక్టర్ పి మధుసుదన్ రెడ్డి, రాష్ట్ర ప్రిన్సిపల్స్ సంఘం గౌరవాధ్యక్షులు కేవిస్ రామారావు, ప్రిన్సిపల్ సంఘ నాయకులు శేషు బాబు పి శంకర్, GJLA నాయకులు ఖుర్షీద్ హమ్మద్, ప్రమీల, ఆయా కళాశాలల ప్రిన్సిపల్ పవన్,గీతాబాయి, నాగేశ్వరరావు,విజయలక్ష్మి, ధనమ్మ, నవీన జ్యోతి,GJLA జిల్లా జనరల్ సెక్రెటరీ డాక్టర్ మద్దిమడుగు సైదులు, కళాశాల అధ్యాపకులు అధ్యాపకర సిబ్బంది పాల్గొని ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.

# విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలి:

- ఎస్ఎఫ్ఐ




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 6:**రాష్ట్రంలో విద్యారంగం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోం దని, విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి, వినతిపత్రం సమర్పించింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అర్ల సందీప్, జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో పేద విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను తగ్గించే ప్రతిపాదనలను ప్రభుత్వం విరమించుకోవాలని, వాటి బలోపేతానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు రెండు జతల యూనిఫార్ములు, పాఠ్యపుస్తకాలు సకాలంలో అందించడంతో పాటు మధ్యాహ్న భోజన పథకానికి తగిన నిధులు కేటాయించాలని కోరారు.ఖాళీగా ఉన్న ఉపాధ్యాయు లు, ఎంఈఓ, డీఈఓ, లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని అన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రైవేట్ విద్యాసంస్థల్లో పుస్తకాలు, యూనిఫార్ములు, నోట్‌బుక్స్ విక్రయాలను నియంత్రించాలని, ఇంటర్మీడియట్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరారు. శిథిలావస్థలో ఉన్న, అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, జూనియర్ కళాశాలలకు శాశ్వత భవనాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం ఈ డిమాండ్లను వెంటనే అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని ఎస్ఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తాండ్ర గౌతమ్ సాహూ,తాళ్లపల్లి రాజు, రాజ్‌కుమార్, నరేష్,అభిలాష్,రాహుల్,వినయ్, నితిన్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి. జూలై 5**రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ లు, ఏ.ఈ.ఆర్.ఓ లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 25వ తేదీ నుండి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ తుది దశకు చేరుకుందని తెలిపారు. పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను ఓటర్లు వివరాలు నమోదు చేసిన పిదప తిరిగి తీసుకొని సంబంధిత బిఎల్ఓ యాప్ లో డిజిటైజేషన్ చేపట్టాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలలో ఓటర్ల వివరాల నమోదుకు వాలంటీర్లను ఉపయోగించుకొని ఓటర్లకు సహాయ పడాలని తెలిపారు. డిజిటైజేషన్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జూలై 20 వ తేదీ నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. డిజిటైజేషన్ పూర్తయిన తర్వాత పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ చేపట్టాలని, ఒక పోలింగ్ కేంద్రంలో 1 వేయి 200 ఓటర్లకు మించి ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్లు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో



భాగంగా తప్పుడు సమాచారం సమర్పిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డిజిటైజేషన్ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులకు సూపర్వైజర్లు, వాలంటీర్లు సహాయం అందించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో నేటి వరకు 95 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ చేయడం జరిగిందని, 6.8 శాతం డిజిటైజేషన్ పూర్తయిందని, వచ్చే సోమవారం నాటికి 50 శాతం డిజిటైజేషన్ పూర్తి చేస్తామని, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ పకడ్బందీగా చేపడతామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు, బూత్ స్థాయి ఏజెంట్లకు కార్యాచరణ ప్రకారంగా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతం చేసేలా కృషి చేస్తున్నామని





తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమాదేవి, ఎన్నికల విభాగం సూపరిండెంట్ గఫర్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా కేజీ వీల్స్ నడిపితే జరిమానా



**మంథని నియోజక వర్గం, జూలై 07, ప్రజావాణి:**మంథని మండలం ఖానాపూర్ గ్రామంలోని ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లకు నిబంధనల ప్రకారం కేజీ వీల్స్ రోటవేటర్ నడపాలని గ్రామపంచాయతీ విజ్ఞప్తి చేసింది పోలీస్ శాఖ, ఎంపీడీఓ కార్యాలయ అధికారుల సూచనల మేరకు, కేజీ వీల్స్ ట్రాక్టర్లను నూతనంగా నిర్మించిన దాంబర్ రోడ్డుపై ఎక్కించరాదన్నారు.ఈ నిబంధనను ఉల్లంఘించిన వారిపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తారని హెచ్చరించారు.అలాగే, రూటివేటర్ వాహనాలు ఒకే వైపు నుంచి వెళ్లి, అదే వైపు నుంచి తిరిగి రావాలన్నారు. ఇరువైపులా ప్రయాణించడం వల్ల బైకులు,ఆటోలు, ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందన్నారు.అందువల్ల గ్రామ ప్రజలందరూ, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ గ్రామపంచాయతీకి సహకరించాలని తన ప్రకటనలో కోరింది.

# బాధ్యతతో ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి...!

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- పదవి విరమణ పొందిన ఉద్యోగులను ఘనంగా సన్మానించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ప్రభుత్వ ఉద్యోగం ఒక బాధ్యతతో కూడినదని, బాధ్యతతో ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ లో జూన్ 30 నాటికి పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు.ఇంటర్మీడియట్ విద్యాశాఖ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, పెనుబల్లిలో ప్రిన్సిపాల్‌గా పనిచేసిన సయ్యద్ యూసుఫ్, రెవెన్యూ శాఖలో తహసీల్దార్‌గా పనిచేసిన ఎస్.వి. నారాయణమూర్తి, హౌసింగ్ శాఖలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేసిన పి. సాయిరాం రెడ్డి, పశుసంవర్ధక శాఖ పరిధిలో మధిర ఏరియా ఆసుపత్రిలో నర్సింగ్ సూపరింటెం డెంట్‌గా పనిచేసిన ఎస్. చంద్ర భగీరథి దేవి, రెవెన్యూ శాఖలో గిర్దావర్‌గా పనిచేసిన అల్లం రవికుమార్, విద్యాశాఖలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేసిన షేక్ మదార్, ఇంటర్మీడియట్



విద్యాశాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన అయూబ్ ఖాన్, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేసిన కె. వెంకన్న, గిరిజన సంక్షేమ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన షేక్ హసన్ పాషా, ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేసిన తేజావత్ పెంటయ్య, జిల్లా ఉపాధి కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేసిన ఎం. సిద్దిక్ పదవీ విరమణ పొందారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ,లి ప్రభుత్వ ఉద్యోగం ఒక బాధ్యతతో కూడినదని, సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో అంకితభావంతో సేవలందించిన ప్రతి ఉద్యోగి అభినందనీయుడని అన్నారు. 30 నుంచి 40 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా విధులు



నిర్వహించి పదవీ విరమణ పొందిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతతో ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండి పోతాయని పేర్కొన్నారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులందరికీ శు భాకాంక్షలు తెలియజేస్తూ, వారి భవిష్యత్ జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కొనసాగాలని కోరుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి -- రాష్ట్ర మంత్రులకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారి విజ్ఞప్తి..





**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** సిద్దిపేట జిల్లా ములుగులో నిర్వహించిన ఇందిరమ్మ గృహాల పథకం కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామిలతో కలిసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు,డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టా ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు.దుబ్బాక నియోజకవర్గంలో పేద కుటుంబాలు అధిక సంఖ్యలో ఉన్నందున ఇందిరమ్మ గృహాల కేటాయింపులో ప్రత్యేక ప్రాధాన్యం కల్పించి,మరిన్ని ఇళ్లను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.అలాగే గతంలో ఇందిరమ్మ పథకం కింద ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేయాలని మంత్రులకు విజ్ఞప్తి చేశారు. బిల్లులు విడుదలైతే పేద కుటుంబాలకు ఎంతో ఊరట కలుగుతుందని అన్నారు.ఇందిరమ్మ గృహాల అమలులో పూర్తి పారదర్శకత పాటించాలని, అర్హులైన వారికే లబ్ధి చేకూరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంపిక ప్రక్రియ నుంచి నిధుల విడుదల వరకు ఎలాంటి అవినీతికి తావు లేకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని కోరారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు నిజమైన అర్హులకు అందినప్పుడే వాటి లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్న ఎమ్మెల్యే, దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రీ ప్రైమరీ టీచర్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం..

- చివరి తేదీ 15
- లక్ష్య డిస్టెన్స్ అకాడమీ కో ఆర్డినేటర్ అనంతుల సతీష్..



**కోదాడ, జూలై, 06/ ప్రజావాణి** కోదాడలోని లక్ష్య ఎడ్యుకేషన్ అకాడమీ ద్వారా ప్రభుత్వ వృత్తి విద్య కోర్సులకు దరఖాస్తులనుఆహ్వానిస్తున్నట్లు కోఆర్డినేటర్ అనంతుల సతీష్ తెలిపారు. ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్, యోగా, ల్యాండ్ సర్వేయర్, హెల్త్ కేర్ మల్టీపర్పస్ అసిస్టెంట్, ఎలక్ట్రిషన్, బ్యూటిషన్, ఆఫీస్ ఆటోమేషన్ తదితర కోర్సులకు ఈనెల 15 వరకు దరఖాస్తులుస్వీకరించనున్నట్లు పేర్కొన్నారు.10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రభుత్వ ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా సర్టిఫికెట్లు జారీ చేయబడతాయని తెలిపారు. ఆసక్తి గల వారు పదోతరగతి మెమో,ఆధార్ కార్డు, ఫోటో తీసుకొని రాగలరు నయా నగర్‌లోని బ్రిలియంట్ స్కూల్ పక్కన ఉన్న లక్ష్య డిస్టెన్స్ అకాడమీని సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9542107771 నంబర్‌ను సంప్రదించవచ్చనీ తెలిపారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

ప్రజావాణి
తెలుగు డైలీ
మంగళవారం, జూలై 07, 2026


# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన చేర్యాల తహశీల్దార్ దిలీప్ నాయక్

- చేర్యాల ఎమ్మార్వో ఆఫీసు లో నాలా కన్వర్షన్ కోసం 70 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఎమ్మార్వో దిలీప్ నాయక్
- చేర్యాల ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ సోదాలు -- 70 వేల రూపాయల లంచం స్వాధీనం




**ప్రజావాణి సిద్దిపేట , జూలై 06**సిద్దిపేట జిల్లా చేర్యాల మండల తహశీల్దార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు సోమవారం ఆకస్మికంగా సోదాలు నిర్వహించారు.ఈ సోదాల్లో తహశీల్దార్ దిలీప్ నాయక్ 70 వేల రూపాయల లంచం తీసుకుంటూ పట్టుబడినట్లు సమాచారం.భూమి సంబంధిత పనుల కోసం వచ్చిన ఒక వ్యక్తి నుంచి అక్రమంగా డబ్బులు డిమాండ్ చేసినట్లు వచ్చిన ఆరోపణల ఆధారంగా ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. ముందస్తు ప్రణాళికతో ఏర్పాటు చేసిన ట్రాప్‌లో తహశీల్దార్ లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడినట్లు తెలుస్తోంది.తక్షణమే కార్యాలయంలో సోదాలు నిర్వహించిన అధికారులు, పలు రికార్డులు, పత్రాలను పరిశీలించారు. లంచం వ్యవహారానికి సంబంధించిన మరిన్ని ఆధారాలు సేకరించేందుకు విచారణ కొనసాగుతున్నట్లు సమాచారం.ఏసీబీ అధికారులు తహశీల్దార్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ప్రాథమిక సమాచారం. పూర్తి వివరాలపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.ఈ ఘటనతో చేర్యాల మండలంలో కలకలం రేగింది. ప్రభుత్వ కార్యాలయంలో లంచం ఆరోపణలు బయటపడటంతో స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి దర్మేంద్ర ప్రధాన్ రాజీనామ చేయాలి

- శ్రీకాకుళం జిల్లా ఐసా, ఆర్వైయ్యే డిమాండ్.
- ఢిల్లీలో జరుగుతున్న ధీక్షలకు సంఘీభావం..






**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస కాశీబుగ్గ పట్టణంలో ఐసా, అర్వైయ్యే అద్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ప్రధానంగా దేశంలో నీట్, టెట్ పేపర్ల తో సహా అన్ని రకాల కాంపెటేటివ్ పేపర్ల లీక్ అవుతుంటే కంట్రోల్ చేయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మనకు పాలన చేస్తున్నాయి.. జబాబు తరం లేని నాయకులు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేసారు.డిల్లీలో జంతర్ మంతర్ వద్ద గత కొద్దిరోజులుగా జరుగుతున్న ఉద్యమంలో బాగంగ విద్యార్ధిని, విద్యార్థులు రిలే దీక్షలు చేస్తున్నారు., కేంద్ర ప్రభుత్వం కానీ, రాష్ట్ర ప్రభుత్వం కాని స్పందించలేదు. దేశంలోనీట్ విద్యార్థులు సుమారు 17 విద్యార్ధిని, విద్యార్థులు మరణించారు. వారికోసం కనీసం భాద్యత వహించని కేంద్ర విద్యాశాఖమంత్రి దర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని జంతర్ మంతర్ వద్ద ఆమరణ నిరాహార దీక్షలు చేస్తుఉన్నారు.. ఈ దేశంలో కనీసమైన రాజ్యాంగం, కాని ప్రజాస్వామ్యం గాని ఉందా అని విద్యార్థి , యువజన నాయకులు మద్దిల కైలాస్, కుత్తుం. అజాద్,బత్తిని నాగమణి,మద్దిల నారాయణలు ప్రశ్నించారు..ఆమరణ నిరహార దీక్షలు చేపడుతున్న విద్యార్ధిని, విద్యార్థులకు ఏమైన జరిగితే భవిష్యత్ ఉద్యమాలు చేపడతామని హెచ్చిరించారు. విద్యాశాఖ మంత్రి దర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. వారితో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు సన్యాసిరావు, రామారావు, ఎఐసిసిటియు జిల్లా నాయకులు కెలోకనాదం, పి నాగేశ్వరావు, కె దుష్యంత్, యమ్ వెంకటరమణ, పి. అప్పారావు, వల్లభరావు, పాపారావు, తదితరులు పాల్గొని ఢిల్లీలో జరుగుతున్న ఆమరణ నిరహార దీక్షలకు సంఘీభావం తెలిపారు..

# జమ్మికుంటలో గోవులకువెంటనే ప్రభుత్వ స్థలం లోగోశాల ఏర్పాటు చేయాలి

- గోవుల సంరక్షణ కోసమే కాదు మన సంస్కృతి మానవత్వం పర్యావరణ పరిరక్షణకు కూడా ఎంతో అవసరం
- కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్




**జమ్మికుంట జూలై 6 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణ ప్రజలారా ప్రజాప్రతినిధులారా అధికారులు దాతలు ప్రముఖులారా ఒక్కసారి ఆలోచించండినిత్యం గోమాతను పూజించే మన సంస్కృతిలో నేడు జమ్మికుంట వంటి అభివృద్ధి చెందుతున్న పట్టణంలో ఒక శాశ్వత గోశాల లేకపోవడం నిజంగా ఎంతో బాధాకరంరోడ్లపై తిరుగుతున్న అనాథ గోవులు ప్రమాదాలకు గురవుతున్నాయిఆకలి దాహంతో అవి ఎన్నో ఇబ్బందులు పడుతున్నాయి ప్లాస్టిక్ వ్యర్థాలను తిని అనారోగ్యానికి గురవుతున్నాయి ఒకవైపు గోవును దైవంగా భావిస్తూనే మరోవైపు వాటికి కనీస రక్షణ కల్పించలేకపోవడం మనందరం ఆలోచించాల్సినవిషయంజమ్మికుంట పట్టణానికి ఒక ఆధునిక గోశాల అత్యవసరంఇది కేవలం గోవుల సంరక్షణ కోసమే కాదు మన సంస్కృతి మానవత్వం పర్యావరణ పరిరక్షణకు కూడా ఎంతో అవసరంఅందువల్ల మా వినమ్ర విజ్ఞప్తి ఏమిటంటేజమ్మికుంటలో వెంటనే ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి గోశాలఏర్పాటుచేయాలి ప్రజాప్రతినిధులు మున్సిపల్ అధికారు లు సంబంధిత శాఖలు ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంతో తీసుకోవాలిదాతలు పారిశ్రామిక వేత్తలు సేవా సంస్థలు తమ వంతు సహకారం అందించి ఈ మహత్తర సేవలో భాగస్వాములు కావాలిప్రతి పౌరుడు గో సంరక్షణను తన సామాజిక బాధ్యతగా భావించి ముందుకు రావాలిగోసేవ అంటే కేవలం ఒక సంప్రదాయం కాదుఅది మన సంస్కృతికి ప్రతీక మానవత్వానికి నిదర్శనంజమ్మికుంటకు గోశాల కావాలి ఇప్పుడే కావాలిఇది ఒక్కరి కోరిక కాదు జమ్మికుంట ప్రజల సమిష్టి ఆకాంక్షగోమాతను కాపాడుదాం జమ్మికుంట లోగో శాలసాధిద్దాంగోసేవే మహాసేవగోరక్షణే మనందరి ధర్మం

# భూవివాదాలు లేకుండా భూములు రీ సర్వే చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- ల్యాండ్ రికార్డ్ ఏడి శ్రీనివాసులు.
- సాంకేతికత పరిజ్ఞానంతో కూడిన భూ రీ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలి.
- కోటగిరి ఎమ్మార్వో గంగాధర్.
- వివాదరహిత భూ రికార్డులను రూపొందించడమే ప్రభుత్వ లక్ష్యం.
- పోతంగల్ ఎమ్మార్వో సందీప్.
- భూభారతి భూముల రీ సర్వేపై రైతులకు అవగాహన సదస్సు.




**కోటగిరి/ప్రజావాణి:-**తెలంగాణ రాష్ట్రంలో భూ వివాదాలు లేకుండా భూములను రీ సర్వే చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని అసిస్టెంట్ ల్యాండ్ రికార్డ్ డైరెక్టర్ శ్రీనివాసులు అన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వాసిస్తున్న భూముల రీ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోటగిరి ఎమ్మార్వో గంగాధర్ పేర్కొన్నా రు.గ్రామాలలో భూ సమస్యలను పరిష్కరించి వివాదరహిత భూ రికార్డులను రూపొందించడమే ప్రభుత్వ లక్ష్యం అని పోతంగల్ మండల ఎమ్మార్వో సందీప్ పేర్కొన్నారు. సోమవారం కోటగిరి మండల కేంద్రంలోని రైతు వేదికలో అలాగే పోతంగల్ మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో భూభారతి భూముల రీ సర్వే కార్యక్రమాన్ని మొదటి దశలో భాగంగా పైలెట్ ప్రాజెక్ట్ అయిన రోజాపూర్ రెవెన్యూ శివార్ అలాగే తిరుమలాపూర్ గ్రామ రైతులతో జిల్లా,డివిజన్,మండల అధికారుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏడి శ్రీనివాసులు,కోటగిరి ఎమ్మార్వో గంగాధర్,పోతంగల్ ఎమ్మార్వో సందీప్, మాట్లాడుతూ.భూభారతి భూముల రీ సర్వే కార్యక్రమంలో భాగంగా నిజామా బాద్ జిల్లాలో పలు గ్రామాలను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక ఎంచుకోవడం జరిగిందనీ.అందులో భాగంగా కోటగిరి మండలంలోని రోజాపూర్ రెవెన్యూ శివార్ అలాగే పోతంగల్ మండలంలోని తిరుమలాపూర్ గ్రామం ఎన్నికైందని అన్నారు.మొదటగా గ్రామ హద్దులను సాంకేతిక పరిజ్ఞానంతో నిర్ధారించుకుని తదనంతరం గ్రామ కంఠం హద్దులను కేటాయించి అనంతరం పట్టాదారు భూములు,ప్రభుత్వ భూములు, ఎండోమెంట్ భూములు వంటి తదితర భూముల హద్దులను నిర్ణయించడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరీ భూమిని పక్కగా సర్వే చేసి భూమి హక్కుదారు కు సంబంధిత డిజిటల్ మ్యాపింగ్ ఇవ్వనున్నామని అన్నారు. అస్తవ్యస్తమైన భూ హద్దులకు స్పష్టమైన డిజిటల్ రూపంలో అక్షాంశాల ఆధారం గా భూమి హద్దులు నిర్ణయించబడత యన్నారు.వివాదాస్పద భూముల విషయంలో ఎమ్మార్వో సమక్షంలో గ్రామ పెద్దల సహకారంతో విచారణ చేయించి నిజమైన హక్కుదారునికి భూమి హద్దు లను కేటాయించడం జరుగుతుందని అన్నారు.ఇక నుండి భూ హక్కదారులం దరి కీ బై నంబర్లు లేకుండా ప్రతి ఒక్కరికి ఒక నంబర్ కేటాయించడం జరుగుతుం దన్నారు.ఈ సర్వే కి ఆయా గ్రామ పెద్ద లు,ప్రజలు సహకరించాలి కోరారు.ఈ కార్యక్రమంలో ఎక్లాస్పూర్ గ్రామ సర్పంచ్ పడిగల ఈర్వంత్ రావు,తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ బోయి సైదవ్వ,బోధన్ డి. ఐ దత్తు,హెడ్క్వాటర్ డి.ఐ జగన్నాథం, ల్యాండ్ సూపరిండెంట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగదీష్,సర్వేయర్లు శ్రీనివాస్, ప్రథమ్,ఎం.పోశట్టి, కోటగిరి, పోతంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్ హుస్సేన్,పుప్పాల శంకర్, పిఎసిఎస్ కోటగిరి అధ్యక్షులు కూచి సిద్దు,తాజా మాజీ ఎంపిటిసి కొట్టం మనోహర్,ప్రజా ప్రతినిధులు,నాయకు లు,రైతులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి....!

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ప్రజావాణిలో ప్రజలు సమర్పించే దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సత్వరమే పరిశీలించి, పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన ప్రతి దరఖాస్తును సానుకూల దృక్పథంతో పరిశీలించి, అర్హత ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఖమ్మం అర్బన్ మండలం 15వ డివిజన్‌కు చెందిన సయ్యద్ రహమత్ బీ తాను అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నానని, సొంత ఇంటి స్థలం కూడా లేదని, డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు పంపిస్తూ, నిబంధనల మేరకు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.తిరుమలాయపాలెం మండలానికి చెందిన భానురేఖ టేకులపల్లి మహిళా ప్రాంగణంలో ఏఎన్ఎం కోర్సు పూర్తి చేసినప్పటికీ, ఏఎన్ఎం సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ విషయంలో అధికారులు స్పందించడం లేదని దరఖాస్తు సమర్పించగా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి విచారించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నేలకొండపల్లి మండలం రెవెన్యూ గ్రామానికి చెందిన లక్కం వెంకన్న, బక్కయ్య, శ్రీనివాస్ లు సర్వే నంబర్లు 993లో 23 గుంటలు, 616లో 15 గుంటలు, 1004లో 12 గుంటలు, 1005లో 12 గుంటల భూమి ఉందని, సాధా బైనామా కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ పాస్ పుస్తకాలు అందలేదని తెలపగా, సంబంధిత తహసీల్దార్‌కు పంపిస్తూ విచారించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన వంగర రమాదేవి తన కుమార్తెకు కళ్యాణలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ మంజూరు కాలేదని తెలపగా సంబంధిత తహసీల్దార్‌కు పంపిస్తూ అర్హత మేరకు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డిఆర్ఓ సిహెచ్ రామ్మూర్తి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ధాన్యాన్ని దోచుకునే వారిపై ఉక్కుపాదం..

- సీఎంఆర్ బియ్యం అక్రమ దారి మళ్లింపు నిందితుడిపై పీడీ యాక్ట్ అమలు.
- చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరినీ ఉపేక్షించం.
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.




**పెద్దపల్లి,మన సమగ్ర ప్రజావాణి జులై 06**ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ఆహార భద్రతా పథకాలకు భంగం కలిగిస్తూ, ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా దారి మళ్లించి ప్రజల హక్కులను హరిస్తున్న వారిపై రామగుండం పోలీస్ కమిషనరేట్ రాజీ లేని వైఖరిని అవలంబిస్తోంది. ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం కలిగించడమే కాకుండా,ప్రజలకు అందాల్సిన నిత్యావసర ధాన్య సరఫరా వ్యవస్థను దెబ్బతీసే వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో,కరీంనగర్ జిల్లా కట్టరాంపూర్‌కు చెందిన బండారి మారుతి (43), కాట్నపల్లిలోని సాయి మహాలక్ష్మి ఇండస్ట్రీస్, సౌభాగ్యలక్ష్మి ఇండస్ట్రీస్ మేనేజింగ్ పార్ట్నర్‌పై ప్రివెన్షన్ ఆఫ్ బ్లాక్ మార్కెటింగ్ అండ్ మెయింటెనెన్స్ ఆఫ్ సప్లైస్ ఆఫ్ ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ 1980 కింద ప్రివెంటివ్ డిటెన్షన్ పీడీ యాక్ట్ అమలు చేయబడింది.పోలీస్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు ఈరోజు సుల్తానాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.రంజిత్‌రావు, సుల్తానాబాద్ సబ్ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్,కరీంనగర్ జిల్లా జైలుకు వెళ్లి,జైలర్ సమక్షంలో నిందితుడికి పీడీ యాక్ట్ ఉత్తర్వులను అందజేసి, అనంతరం చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు.దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం,2023,24 రబీ,ఖరీఫ్ సీజన్లలో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థతో కస్టమ్ మిల్లింగ్ ఒప్పందం కుదుర్చుకున్న నిందితుడు మొత్తం 11,213.040 మెట్రిక్ టన్నుల వరిని స్వీకరించి, ప్రభుత్వానికి అప్పగించాల్సిన 7,624.867 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అందజేయకుండా అక్రమంగా ఇతర రైస్ మిల్లులకు విక్రయించినట్లు తేలింది.ఈ చర్యల వల్ల ప్రభుత్వానికి రూ.27 కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు దర్యాప్తులో నిర్ధారణ అయింది.నిందితుడిపై 2024 నుంచి 2026 వరకు పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లో నాలుగు క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ కేసులో అరెస్టై బెయిల్‌పై విడుదలైన అనంతరం కూడా అదే తరహా నేరాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.ప్రస్తుతం మరో కేసులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న అతను తిరిగి విడుదలైతే మళ్లీ ప్రజా పంపిణీ వ్యవస్థకు భంగం కలిగించే అవకాశం ఉన్నందున,ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పీడీ యాక్ట్ అమలు చేసినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ....ప్రభుత్వ ధాన్యం అనేది పేదల హక్కు. ఆ ధాన్యాన్ని అక్రమంగా దోచుకుని బ్లాక్ మార్కెట్‌కు తరలించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించము.ప్రజల ఆహార భద్రతకు భంగం కలిగించే వారిపై సాధారణ క్రిమినల్ కేసులతోనే ఆగిపోము. అవసరమైతే పీడీ యాక్ట్‌తో పాటు చట్టంలో ఉన్న అత్యంత కఠిన నిబంధనలను అమలు చేస్తాము.సీఎంఆర్ బియ్యం అక్రమ దారిమళ్లింపులో పాల్గొన్న ప్రతి వ్యక్తిని,నిర్వాహకుడిని, సహకరించిన వారిని,లబ్ధి పొందిన వారిని గుర్తించి చట్టం ముందు నిలబెడతాము. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా దారిమళ్లించే వారిపై ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. అక్రమాలకు పాల్పడే వారు వెంటనే తమ కార్యకలాపాలను విరమించుకోవాలి.లేకపోతే పీడీ యాక్ట్‌తో పాటు కఠినమైన చట్టపరమైన నిర్బంధ చర్యలు తప్పవు. అని హెచ్చరించారు.ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం,నిల్వ చేయడం,రవాణా చేయడం, విక్రయించడం లేదా ఇటువంటి నేరాలకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సహకరించే వారిపైనా సమానంగా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.ఈ కేసులో పీడీ యాక్ట్ అమలుకు కృషి చేసిన పెద్దపల్లి ఏసీపీ కృష్ణ, సుల్తానాబాద్ సీఐ పి. రంజిత్‌రావు,ఎస్సై చంద్రకుమార్‌లను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

# కొండగట్టు రోడ్డు ప్రమాదం.లో బావుసాయిపేట యువకుడు మృతి.

- గ్రామములో విషాద ఛాయలు



**ప్రజావాణి వేములవాడ టౌన్ 6 జులై 2026** సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన పోకల మధుకర్ సోమవారం జగిత్యాల జిల్లా కొండగట్టు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. మధుకర్ తన స్నేహితుడు అనిల్‌తో కలిసి స్కూటీపై కొండగట్టు అంజన్న స్వామి దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వారు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని వెనుక వైపు నుంచి వేగంగా దూసుకొచ్చిన టవేరా వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ భీకర ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మధుకర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, అతనితో ఉన్న అనిల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన అనిల్‌ను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ విషాద ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం ప్రమాదానికి కారణమైన వాహనంపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్...!

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ముఖ్యమంత్రి పర్యటన కోసం అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం జగన్నాథపురం (మత్కెపల్లి) వద్ద నిర్వహించనున్న బహిరంగ సభ కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు పి.శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పర్యవేక్షించి, ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కోసం పకడ్బందీ చర్యలపై వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జూన్ 30న భారీ బహిరంగ సభ నిర్వహించి రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించినప్పటికీ, అప్పటి భారీ వర్షాలు, వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కార్యక్రమాన్ని వాయిదా వేయాల్సి వచ్చిందని కలెక్టర్ గుర్తుచేశారు. ఉప ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన సమీక్షలో కూడా వాతావరణ పరిస్థితులు అనుకూలించిన తర్వాత కొత్త తేదీని నిర్ణయిస్తామని వెల్లడించినట్లు తెలిపారు.వాతావరణ శాఖ జూలై 6వ తేదీ వరకు భారీ వర్షాల సూచనలు ఇచ్చిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి పరిస్థితులను నిరంతరం పరిశీలించిందన్నారు. అయితే ఊహించినంతగా వర్షాలు నమోదు కాకపోవడంతో సభ నిర్వహించాల్సిన ప్రాంగణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రౌండ్ పరిస్థితులను అంచనా వేస్తున్నామని అన్నారు.ప్రస్తుతం సభా ప్రాంగణం దాదాపు పూర్తిగా ఎండిపోయి కార్యక్రమం నిర్వహించేందుకు అనుకూలంగా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం చేసిన



ఏర్పాట్లు, ప్రాంగణ పరిస్థితులు, ఇతర అంశాలపై వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదిక అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించిన తేదీని ప్రభుత్వం త్వరలో అధికారికంగా ఖరారు చేస్తుందని, తేదీ నిర్ణయమైన వెంటనే ప్రజలకు అధికారిక సమాచారం అందజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అప్పటివరకు అన్ని శాఖలు పూర్తి సన్నద్ధతతో ఉండి అవసరమైన ఏర్పాట్లను సిద్ధంగా ఉంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.సభకు భారీ సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లను ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని మిగిలిన పనులు సభా వేదిక నిర్మాణం, హెలిప్యాడ్ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ప్రోటోకాల్ ఏర్పాట్లు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అలాగే సభకు హాజరయ్యే రైతులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం





కలగకుండా తాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, భద్రతా బందోబస్తు వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్, రెవెన్యూ, పోలీసు, విద్యుత్, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ధర్నాకు బీసీఎస్సీ జేఏసీ తెలంగాణ విద్యావంతుల వేదిక సంపూర్ణ మద్దతు

- బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్





**జమ్మికుంట జులై 6 (ప్రజావాణి)** కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న బొగ్గు గనుల వేలం విధానానికి వ్యతిరేకంగాఅలాగే సింగరేణి ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కోసం కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ చేపట్టిన ధర్నాకు బీసీఎస్సీ జేఏసీ తెలంగాణ విద్యావంతుల వేదిక సంపూర్ణ మద్దతు ప్రకటించాయిఈ సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్ తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్ మాట్లాడుతూ సింగరేణి అధికారులుఉద్యోగులు చేస్తున్న డిమాండ్లు పూర్తిగా న్యాయమైనవనిపేర్కొన్నారువెంటనే జీతాల ఎక్స్‌గ్రేషియా పెంపును అమలు చేయాలని జీతంలో భాగమైన పీఆర్‌పీని పెంచి చెల్లించాలని పారదర్శకమైన ప్రమోషన్ పాలసీని అమలు చేయాలని సింగరేణికి రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుడిమాండ్.చేశారుసింగరేణి సంస్థ దేశ ఆర్థికాభివృద్ధికి కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థ అని, అలాంటి సంస్థలో పనిచేస్తున్న అధికారుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని కోరారు ఉద్యోగుల సంక్షేమం, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ ఉద్యమానికి అన్ని ప్రజాస్వామ్య శక్తులు, కార్మిక సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీజే ఏ సిజిల్లా కో కన్వీనర్ జోగుల సమ్మయ్య కొత్తూరి రవీందర్ జిల్లా కో ఆర్డినేటర్ జిల్లా నాయకులు శిలపాక హరీష్,మేకల ఓంకార్ రేణుకుంట్ల మహేష్ పక్కల రాజేందర్ పాల్గొన్నారు

# దుబ్బాక అభివృద్ధి లక్ష్యం-దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** దుబ్బాక నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు,పెండింగ్ ప్రాజెక్టులు మరియు ప్రజా అవసరాలపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారిని దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.దుబ్బాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే హబ్సిపూర్ నుంచి దుబ్బాక వరకు ఉన్న డబుల్ రోడ్ ను ఫోర్ లేన్‌గా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో నిర్మించనున్న ఆధునిక నాన్‌వెజ్ మార్కెట్ కోసం గతంలో మంజూరైన నిధులను తిరిగి విడుదల చేయాలని కోరారు.దుబ్బాక నియోజక వర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, నియోజకవర్గంలోని =ఒదీ రోడ్లు, పంచాయతీ రాజ్ రోడ్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులు మరియు నిధులను వెంటనే విడుదల చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.అలాగే నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను త్వరితగతిన విడుదల చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సహకరించాలని ముఖ్యమంత్రిని కోరారు.దుబ్బాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిని కోరారు..వారితో పాటు చేగుంట మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు,బి.కొండాపూర్ సర్పంచ్ రంగయ్యగారి రామకృష్ణారెడ్డి రాజిరెడ్డి, రణం శ్రీను,కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటుతో వేములవాడ కౌన్సిలర్ తండ్రి అకాల మృతి..

- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు
- ఏరియా ఆసుపత్రిలో రాజయ్య మృతదేహానికి నివాళు లర్పించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు

**ప్రజావాణి వేములవాడ టౌన్ 6 జులై 2026** పాముకాటుకు గురై కౌన్సిలర్ తండ్రి మృతి చెందిన సంఘటన వేములవాడ పట్టణంలో సోమవారం తీవ్ర విషాదాన్ని నింపింది. మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు కౌన్సిలర్ ఏల్ల శ్రీనివాస్ తండ్రి రాజయ్య అకస్మాత్తుగా పాముకాటుకు గురై ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వెంటనే ఆయన వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు కొక్కుల బాలకృష్ణ, కొండ రాజశేఖర్, మైలారం శ్రీనివాస్, నాయకులు సిరిగిరి శ్రీకాంత్, గుడిసె కరుణాకర్‌లతో



కలిసి వేములవాడ ఏరియా ఆసుపత్రికి చేరుకున్నారు. ఆసుపత్రిలో రాజయ్య పార్థివదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న కౌన్సిలర్ శ్రీనివాస్, ఆయన కుటుంబ సభ్యులను మున్సిపల్ చైర్మన్ తో పాటు ప్రజాప్రతినిధులు ఓదార్చారు. వారికి ధైర్యం చెబుతూ తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. కౌన్సిలర్ ఎల శ్రీనివాస్ కుటుంబానికి పితృవియోగం కలగడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాజయ్య మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కష్టకాలంలో శ్రీనివాస్ కుటుంబానికి తామంతా అండగా ఉంటామని, పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు ఎల్లప్పుడూ తోడుగా నిలుస్తారని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కేంద్ర బిందువుగా ప్రజావాణి

- ఫోర్జరీ సంతకాల దరఖాస్తులను నిలిపివేయాలని ప్రజావాణిలో దరఖాస్తు





**మంథని నియోజకవర్గ ప్రతినిధి ,జులై 06, ప్రజావాణి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా వాణి కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరి స్తూ నిష్పక్షపాతంగా పరిశీలిస్తున్నట్లు మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్ తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న నిర్వ హిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సమస్యల పరిష్కారానికి కేంద్ర బిందువుగా నిలిచిందని దరఖాస్తుదారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం చేపట్టిన సాదా బైనమా లపై పట్టాదారుల ఫోర్జరీ సంతకాలతో దర ఖాస్తులు సమర్పిస్తు న్న విషయమై కచ్చి తంగా పరిశీలించి పట్టాదారులకు న్యాయం చేయాలని కోరుతూ ప్రజావాణి లో సమర్పిస్తున్న దరఖాస్తులపై న్యాయం చేయాలని కోరుతున్నారు. మంథని మండలం బిట్టుపల్లి, జిల్లెల్ల పల్లి గ్రామ శివారు లో గల సర్వే నెంబర్ 56లోని 3 ఎకరాల 3 గుంటల భూమిపై ఫోర్జరీ సంతకాలతో సాదా బైనామ సమర్పించిన దరఖాస్తులను నిలిపివేయాలని కోరుతూ ఆధారాలతో సహా మహావాది సరోజినీదేవి కుమా రుడు సతీష్ కుమా ర్ ప్రజావాణిలో దరఖాస్తు సమర్పిం చారు. అలాగే బిట్టుపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 68/1లోని 5 ఎకరాల 17 గుంటలు, 68/2 లోని 4 గుంటల భూమి విషయంలో కూడా అన్ని రకాల ఆధారాలు సమ ర్పించినట్లు సతీష్ కుమార్ తెలిపారు.

# పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వ భరోసా...!

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదల పక్షాన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా భరోసాగా నిలుస్తోందని కాంగ్రెస్ జిల్లా నాయకులు కొనియాడారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) చెక్కులను సోమవారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు దీపక్ చౌదరి, తదితరులు హాజరై లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 300 మంది లబ్ధిదారులకు రూ. 88,78,600 మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమానికి, అభ్యున్నతికి విశేష కృషి జరుగుతోందని అన్నారు. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



ఎంతో శ్రద్ధ చూపి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో.. ప్రజలకు ఆరోగ్య లబ్ధి చేకూరేలాగా ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.

లబ్ధిదారులకు భోజన సదుపాయం

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పొందేందుకు వచ్చిన లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన సదుపాయాన్ని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి కల్పించారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్డేబోయిన నర్సింహారావు, నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, సత్యనారాయణ రెడ్డి, నాయకులు కోసూరి శ్రీను, మల్లెల నాగేశ్వరరావు, ఓబీసీ రాష్ట్ర నేత హారికా నాయుడు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు కొర్లపాటి అన్నపూర్ణ, శ్రీ కళా రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ అనుబంధ నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నెపల్లి పంపులు వెంటనే ప్రారంభించాలి:

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 06**రైతులకు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శ కన్నెపల్లి పంప్‌హౌస్‌ను వెంటనే ప్రారంభించి వృథాగా సముద్రంలో కలుస్తున్న గోదావరి జలాలను రాష్ట్రంలోని రిజర్వాయర్లు, చెరువులకు తరలించాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాలను పక్కనబెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయాలు చేస్తోందని ఆయన ఆరోపించారు.సోమవారం పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధుకర్, దాసరి మనోహర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, మాజీ జెడ్పీటీసీ గంట రాములు, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.నిన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కన్నెపల్లి లక్ష్మీ పంప్‌హౌస్‌ను సందర్శించి అక్కడ లక్ష క్యూసెక్కులకు పైగా నీరు వృథాగా ప్రవహిస్తున్నట్లు ప్రత్యక్షంగా పరిశీలించారని తెలిపారు. రాష్ట్రంలో వర్షాభావ



పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతుల ప్రయోజనాల దృష్ట్యా పంపులను వెంటనే ప్రారంభించి రిజర్వాయర్లను నింపాలని కోరారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం చేస్తున్న ప్రచారం అవాస్తవమని, మేడిగడ్డ బ్యారేజీలో కేవలం రెండు పిల్లర్లకే నష్టం జరిగిందని, వాటిని మరమ్మతు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రాజెక్టు మరమ్మతులకు నిర్మాణ సంస్థ ముందుకు వచ్చినప్పటికీ ప్రభుత్వం అనుమతి ఇవ్వడం లేదని ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 41 లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం వెంటనే నీటి ఎత్తిపోతల కార్యక్రమాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లక్ష మంది రైతులతో కలిసి కన్నెపల్లి పంప్‌హౌస్‌ను ముట్టడిస్తామ ని హెచ్చరించారు.ఈ వార్తకు మరింత ఆకర్షణీయమైన పత్రికా హెడ్డింగ్‌లు కూడా ఉపయోగించవచ్చు: కన్నెపల్లి పంపులు ఆన్ చేయాలి.. రైతులను ఆదుకోవాలి: కొప్పుల ఈశ్వర్"కాళేశ్వరంపై రాజకీయాలు మానాలి.. నీటిని ఎత్తిపోసాలి: కొప్పుల ఈశ్వర్" వృథా నీటిని వినియోగించి రైతులను కాపాడాలి: అని మాట్లాడారు ఈ కార్యక్రమములో మాజీ శాసన సభ్యులు దాసరి మనోహరెడ్డి కోరుగంటి చందర్ మాజీ గ్రంథాలయ ఛైర్మెన్ రఘు విర్ సింగ్ కౌన్సలర్ వెన్నం రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# బురదమయంగా మారిన పాఠశాల ప్రవేశ మార్గం

- విద్యార్థులు, తల్లిదండ్రుల అవస్థలు





**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి జూలై 06 (ప్రజావాణి):**జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లిలోని ప్రైవేటు రంగానికి చెందిన అక్షర హైస్కూల్ ఆవరణలో ప్రవేశ స్థలం (మెయిన్ గేట్ ఎంట్రన్స్) పూర్తిగా బురదమయంగా మారడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇటీవల కురిసిన వర్షాలకు పాఠశాల ప్రవేశ మార్గమంతా వరద నీటి తో నిండిపోయింది. దీనివల్ల ప్రతిరోజూ కాలినడకన పాఠశాలకు వచ్చే చిన్నారి విద్యార్థులు నడవలేక, జారిపడే ప్రమాదంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. బురద మార్గంలో ఇటుకలు వేస్తూ దాటుతూ వెళ్తున్నామని తెలుపుతున్నారు. ఇకపోతే స్కూల్ ముగిసిన అనంతరం పిల్లలను ఇంటికి తీసుకెళ్లడానికి వచ్చే తల్లిదండ్రుల వాహనాలు (ద్విచక్ర వాహనాలు) ఆ బురదలో స్కిడ్ అయ్యే ప్రమాదం ఉందని, ప్రవేశ ప్రాంతం అంతా అధ్వానంగా తయారవ్వడంతో రాకపోకలు సాగించడం నరకప్రాయంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలను స్కూల్ దగ్గర దింపాలన్నా, తీసుకెళ్లాలన్నా భయమేస్తోందని, ఈ తీవ్రమైన సమస్యపై పాఠశాల సిబ్బంది, యాజమాన్యం తక్షణమే స్పందించి, ప్రవేశ మార్గంలో మురము (మట్టి), గ్రావెల్ వేయించి రాకపోకలను పునరుద్ధరించాలని, విద్యార్థుల ఇబ్బందులను తొలగించాలని తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు.

## శాయంపేట చేనేత సహకార సంఘం ఎన్నికలు18 మంది అభ్యర్థులకు ఎన్నికల గుర్తుల కేటాయింపు






**ప్రజావాణి శాయంపేట:** మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం ఎన్నికల ప్రక్రియలో భాగంగా మొత్తం 21 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, అందులో ముగ్గురు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారని ఎన్నికల అధికారి ఎం. సునీల్ కుమార్ తెలిపారు.దీంతో ఎన్నికల బరిలో మిగిలిన 18 మంది అభ్యర్థులకు సోమవారం ఎన్నికల గుర్తులను కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం తదుపరి ప్రక్రియ కొనసాగుతుందని, ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

## సైనికుల సేవలను దేశం ఎప్పటికీ మరువబోదని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు.



**ప్రజావాణి శాయంపేట :** మండలం మైలారం గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ అరికిళ్ల ప్రవీణ్ ఏడాది మాసిక కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జవాన్ ప్రవీణ్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశ సరిహద్దుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించిన సైనికుల త్యాగాలు చిరస్మరణీయమన్నారు. అరికిళ్ల ప్రవీణ్ యువతకు ఆదర్శమని, ఇలాంటి వారిని సమాజం ఎప్పటికీ గౌరవించాల్సిన బాధ్యత ఉందన్నారు. అనంతరం జవాన్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ,వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జవాన్ తల్లిదండ్రులు అరికిళ్ల చేరాలు, భద్రమ్మ, జవాన్ సోదరుడు మాజీ సర్పంచ్ ప్రసాద్, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు,కుటుంబ సభ్యులు, యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రవీణ్ కు ఘనంగా నివాళులర్పించారు.

## కన్నెపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత సూచిరాత పుస్తకాల పంపిణీ



**ప్రజావాణి, కౌటాల, జూలై 6, కౌటాల:** మండలంలోని కన్నెపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత (ఎంపీయూపీఎస్), ఉన్నత పాఠశాల (యూపీఎస్) విద్యార్థులకు గ్రామ సర్పంచ్ మోర్లె పార్వతి ఆధ్వర్యంలో ఆదివారం ఉచితంగా సూచిరాత పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోర్లె పార్వతి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. గ్రామంలో విద్యాభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని, విద్యార్థులకు ఉపయోగపడే విద్యా సామగ్రిని అందించడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోర్లె సమత-రాజు, వార్డు సభ్యులు చెన్నూరి తిరుమలేష్, టాకిరే పార్వతి, యువ నాయకులు మోర్లె పాండురంగ్, జునారి భీంరావు, మందాడే విజయ్, జునారి శంకర్, మోర్లె ఈశ్వర్, ఉపాధ్యాయులు కృష్ణ, అవినాష్, క్రాంతి కుమార్ పాల్గొన్నారు. విద్యార్థులు సూచిరాత పుస్తకాలను ఆనందంగా స్వీకరించి సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే కళాశాల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్.. 12 మంది అస్వస్థత





**బీర్కూర్, ప్రజావాణి ప్రతినిధి:** బీర్కూర్ మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే కళాశాలలో ఆదివారం రాత్రి ఫుడ్ పాయిజన్ ఘటన చోటుచేసుకుంది. భోజనం చేసిన అనంతరం 20 మంది విద్యార్థులు విరేచనాలు, వాంతులు, అస్వస్థతకు గురయ్యారు.విద్యార్థుల పరిస్థితిని గమనించిన కళాశాల సిబ్బంది వెంటనే అప్రమత్తమై ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో అంబులెన్స్‌లో బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం.ఘటన విషయం తెలుసుకున్న బీర్కూర్ గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ సోమవారం ఉదయం బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులను పరామర్శించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ శివకుమార్‌ను కలిసి ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ ధర్మతేజ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించడంతో పాటు వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కళాశాల యాజమాన్యాన్ని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## పేద ప్రజలకు వరం-చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నవీన్



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** చేగుంట మండలంలోని బి.కొండాపూర్ గ్రామంలో పోటెల్ సిద్దిరాములు గారికి దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి చొరవతో వచ్చిన 19,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శ్రీనివాస్ రెడ్డి గారి ఆదేశాల మేరకు చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నవీన్ మాట్లాడుతూ ఒక మంచి సహాయం ఇది చెక్కును అందజేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కోండి శ్రీనివాస్,ఎఎంసి డైరెక్టర్లు మొజామిల్, అన్నం ఆంజనేయులు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్,సీనియర్ నాయకులు బాస రాజ్,తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పోషించని కొడుకు మనుమల పై ఆర్డీఓ కు ఫిర్యాదు

- మోసగించి భూమినీ కాజేసిన మనుమల నుంచి తిరిగి భూమి ఇప్పించాలని ఆర్డీవో ను వేడుకున్నా వృద్ధులు







**జమ్మికుంట జులై 6 (ప్రజావాణి)**వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పోషించని ఓ కొడుకు, మనుమల పై ఆర్డీఓ కు వృద్ధాప్యం, దానికి తోడు పక్షవాతంతో బాధపడుతున్న వృద్ధ దంపతులు సోమవారం ఫిర్యాదు చేయడం పలువురిని కలచివేసింది. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయిరెక్కలు ముక్కలు చేసుకొని సాది పెద్ద చేసిన తల్లిదండ్రులను కన్న కొడుకు, వారి వారసులైనా మనుమలు పట్టించుకోక పోగా తండ్రి లేదని మనుమలను సాది, పెద్ద చేసి అప్పులు చేసి మరీ ఉన్నత చదువులు చదివించి అప్పుల పాలైన ఆ వృద్ధులను సాధకపోగా వారి పేరున ఉన్న విలువైన భూమిని కాజేసి నిర్లక్ష్యంగా వదిలివేసి మోసం చేసిన మనుమలు వ్యవహరిస్తున్న తీరుఅత్యంతబాధాకరంఅంతేగాక వృద్ధాప్యంలో ఆసరాగా ఉంటుందని కొనుగోలు చేసిన భూమినిమోసగించి నామిని అయిన తాతకు తెలియకుండా ఆ భూమి ముగ్గురు మనుమలు కాజేశారని, మనుమల నుంచి తిరిగి తన భూమి తనకు ఇప్పించాలని ఆర్డీవో ను ఆ వృద్ధులు వేడుకుంటున్నారు హుజూరాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన ముషం వీరమల్లు, అతని భార్య ముషం బుచ్చి మల్లమ్మలు అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ ఆర్డిఓ కార్యాలయానికి చేరుకొని తమ గోడునువెళ్లబోసుకున్నారువృద్ధాప్యంలో కన్న తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం, మోసగించి ఆస్తిని లాక్కోవడం చట్టరీత్యా నేరం అయినప్పటికీ, మన దేశంలో వృద్ధుల రక్షణ కోసం "తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల పోషణ, సంక్షేమ చట్టం – 2007" (మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ యాక్ట్ 2007) ఉంది అన్నది వారు మరిచారు. ?ఈ చట్టం ప్రకారం బాధితులైన వృద్ధులు ఆర్డీఓ (ఆర్డిఓ రెవెన్యూ డివిజినల్ఆఫీసర్) కు ఫిర్యాదు చేసి న్యాయం పొందవచ్చునన్న ఆశతో వారు ఆర్డిఓను కలిసేందుకు వచ్చామన్నారుతాతకు తెలియకుండా భూమిని రీ రిజిస్ట్రేషన్ చేసుకున్న మనుమలుఆస్తిని తిరిగి (సెక్షన్ 23) అప్పగించాలని వేడుకలు?వృద్ధుల సంరక్షణ చూసుకుంటారనే నమ్మకంతో కొన్నేళ్ల క్రితం ఈ వృద్ధ దంపతులు వీరమల్లు, బుచ్చి మల్లమ్మలు రాంపూర్ గ్రామానికి సమీపంలో ఉండే జమ్మికుంట ప్రధాన రహదారికి రెండవ బిట్టు సర్వే నెంబర్ 170/బి లో 322.43 చదరపు గజాల ప్లాట్ ను కొనుగోలు చేసి ముషం వీరమల్లు(తాత) నామినిగా ఉండి కొడుకు(చిన్న కొడుకు చనిపోగా) కొడుకులు అయినా మనవళ్ళు ముగ్గురు ముషం ప్రదీప్, అరవింద్, ప్రశాంత్ పేరిట ఆస్తిని (భూమిని) రిజిస్ట్రేషన్ చేశామన్నారు. కానీ ఆ ముగ్గురు తాతకు తెలవకుండా కొన్ని నెలల క్రితం రీ రిజిస్ట్రేషన్ ముగ్గురి పేరున మార్చి చేసుకున్నారని వీరమల్లు పేర్కొన్నారు. అయినా ఆ ఒరిజినల్ భూమి పట్టా కాగితాలు తన వద్దే ఉన్నాయన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా వారు తాత, నానమ్మలను పట్టించుకోవడం లేదన్నారు. చిన్న మనవడు ముషం ప్రశాంత్ ను చదివించేందుకు రూ. 6,39,000 అప్పులు చేసి ఉన్నత చదువులు చదివించగా ప్రస్తుతం ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ గా కొనసాగుతూ ప్రశాంత్ తమను ఏనాడు పట్టించుకోవడం లేదన్నారు. తమకు తెలియకుండానే ముగ్గురు మనుమలు దొంగతనముగా రీ రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆ భూమిని తిరిగి తన పేరున మార్చాలని వీరమల్లు ఆర్డిఓ కు విజ్ఞప్తి చేశారు?ఆ ఆస్తి బదిలీని చెల్లనిదిగా వైడ్.ప్రకటించే అధికారం ఆర్డీఓ (ట్రిబ్యునల్) కు ఉంటుంది కనుక ?మోసగించి రీ రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమిని తిరిగి వృద్ధుల పేరిట మార్చాలని ఆర్డీఓకు విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రశాంత్ చదువులకు చేసిన అప్పులను రూ. 6,39,000 తిరిగి చెల్లించేలా చూడాలనినెలవారీ భరణం (పోషణ ఖర్చులు) ?తల్లిదండ్రులను సంరక్షించని కొడుకు, సంపాదన కలిగిన మనవళ్ల నుంచి వృద్ధులకు నెలవారీ పోషణ ఖర్చులు (గరిష్టంగా రూ. 10,000 లేదా కోర్టు ఆదేశాల ప్రకారం) ఇప్పించేలా ఆర్డీఓ ఆదేశాలు జారీ చేయాలని వారు ఆర్డిఓ కు ఇచ్చిన వినతి పత్రంలో వేడుకున్నారు.

# లక్ష క్యూసెక్కుల నీటిని వృథా చేస్తూ రైతుకు చుక్క నీళ్లు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం

- కాళేశ్వరం నడిస్తే రైతు గెలుస్తాడు కాంగ్రెస్ ప్రభుత్వం అందుకే ఆపుతున్నారా
- పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే









**జమ్మికుంట జులై 6 (ప్రజావాణి)**నేను మాట్లాడుతుండగానే కింద మీకు కనిపిస్తున్న వీడియోలో లక్ష క్యూసెక్కుల గోదావరి నీరు నేరుగా సముద్రంలో కలిసిపోతున్న దృశ్యాలను చూడవచ్చు. ఒకవైపు ఉమ్మడి కరీంనగర్, వరంగల్, నల్గొండ, మెదక్ జిల్లాల్లో వర్షాలు లేక రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తుంటే, మరోవైపు లక్ష క్యూసెక్కుల నీటిని సముద్రపాలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనంలక్ష్మీ పంప్‌హౌస్‌ను కేవలం ఒక బటన్ నొక్కితే, అన్నారం బ్యారేజ్ నుంచి సుందిళ్ల, అక్కడి నుంచి ఎల్లంపల్లి, నందిమేడారం, మిడ్ మానేరు, ఎస్ఆర్ఎస్పీ వరకు నీటిని తరలించవచ్చు. అలా కరీంనగర్ నుంచి కోదాడ వరకు, అలాగే మెదక్ జిల్లా వరకు వేలాది ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉంది. కానీ కేసీఆర్ కి క్రెడిట్ వస్తుందనే రాజకీయ కారణాలతో రైతులకు నీళ్లు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందిలక్ష క్యూసెక్కుల నీరు సముద్రంలో కలిసిపోతున్నా ప్రభుత్వం మాత్రం చూస్తూ ఊరుకుంటోంది. నేను ప్రభుత్వానికి సవాల్ విసురుతున్నాను. కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగించి తెలంగాణ రైతులకు సాగునీరు అందించండి. అది సాధ్యం కాకపోతే మేము రాజకీయాల నుంచి తప్పుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నాంనా హుజూరాబాద్ నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా రైతులు మాకు నీళ్లు కావాలి అని అడుగుతున్నారు వారి కోసం మేము నిరంతరం పోరాటం చేస్తున్నాంకేసీఆర్ ఆదేశాల మేరకు కేటీఆర్ నాయకత్వంలో నిన్న మేము కాళేశ్వరం లక్ష్మీ పంప్‌హౌస్‌కు వెళ్తుండగా అడుగడుగునా పోలీసులు అడ్డంకులుసృష్టించారుఅయినప్పటికీ కేటీఆర్ ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చిన రైతులతో కలిసి అక్కడికి చేరుకుని వాస్తవ పరిస్థితిని తెలంగాణ ప్రజలకు చూపించాంఅందువల్ల వెంటనే లక్ష్మీ పంప్‌హౌస్‌ను ప్రారంభించి సముద్రంలోకి వృథాగా కలిసిపోతున్న నీటిని రైతుల పొలాలకు మళ్లించాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నాను.

# షాబాద్ మండలంలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పర్యటన.. అభివృద్ధి పనులకు శ్రీకారం

- రైతులతో ముఖముఖి కార్యక్రమానికి హాజరు







**షాబాద్, జూలై 06( ప్రజా వాణి)** షాబాద్ మండలంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా సర్దార్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మండలంలోని మల్లా రెడ్డి గూడ, షాబాద్, అస్పల్లి గూడ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి తో కలిసి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, రోడ్లు, మార్కెట్ సదుపాయాల అభివృద్ధితో రైతులు, ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, ఎంపిడిఓ అపర్ణ, ఎంఆర్ఓ అన్వర్,సర్పంచులు సబితా గోవర్ధన్ రెడ్డి, గుండాల అశోక్, శ్రీనివాస్,మామిడి కీర్తి సురేష్,కార్యకర్తలు ,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, టీఆర్ఆర్, ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా నూతన వ్యవసాయ అధికారి.



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,జూలై 06:** హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నివాసంలో వికారాబాద్ జిల్లా నూతన వ్యవసాయ అధికారి కవిత,పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కి పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో వ్యవసాయ రంగ అభివృద్ధి,రైతులకు ప్రభుత్వ పథకాల అమలు, వ్యవసాయ శాఖ ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఎమ్మెల్యే నూతన వ్యవసాయ అధికారితో చర్చించారు.రైతులకు మెరుగైన సేవలు అందించేలా సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.

## ప్రజావాణిలో ప్రజల సమస్యలపై ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి.



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా జూలై 06:** ప్రభుత్వం ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాలులో నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ వినతులు,ఫిర్యాదులు మరియు సమస్యలకు సంబంధించిన 152 దరఖాస్తులను స్వీకరించారు.ప్రజల నుండి అందిన వినతులను స్వీకరించి, వాటిని సంబంధిత శాఖలకు పంపిస్తూ నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రజల సమస్యలను పెండింగ్ ఉంచకుండా పారదర్శకంగా,వేగవంతంగా పరిష్కరించా లని,ప్రతి వినతిని పరిశీలించి అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఉమా శంకర్ ప్రసాద్,వెంకటాచారి,జడ్ పి సి ఇ ఓ సుధీర్,డి ఆర్ ఓ స్వర్ణ లత,జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జెసిబి తో మురుగు నీటి సరఫరా కాలువల్లో మొక్కల తొలగింపు



**మంథని నియోజక వర్గం ప్రతినిధి, జూలై 6, ప్రజావాణి:** మంథని మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు గంగాపురిలో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వర్షపు నీటి పారుదల సక్రమంగా జరిగేలా మురుగు నీటి సరఫరా కాలువలో పెరిగిన పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని జేసీబీ సహాయంతో తొలగించారు. వర్షాల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టేందుకు సహకరించిన మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్‌కు 4వ వార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి--రమేష్ బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.“ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం.. వార్డు అభివృద్ధే మా ధ్యేయం” అని ఈ సందర్భంగా పేర్కొన్నారు

## శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

- దేశ సమైక్యత కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం: బీజేపీ నాయకులు



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 6:** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పట్టణ, మండల శాఖల ఆధ్వర్యంలో సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్, మండల అధ్యక్షుడు వెల్పుల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్ రాకేష్ మాట్లాడుతూ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ దేశ సమైక్యత, జాతీయ సమగ్రత కోసం విశేష కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. 1901 జూలై 6న కలకత్తాలో జన్మించిన ఆయన చిన్న వయసులోనే కలకత్తా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టి విద్యారంగంలో విశిష్ట సేవలందించారని తెలిపారు. రాజకీయ జీవితంలో శాసనసభ్యుడిగా, కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రిగా పనిచేసిన ఆయన, అనంతరం భారతీయ జనసంఘ్‌ను స్థాపించి దేశ రాజకీయాల్లో ప్రత్యేక ముద్ర వేశారని పేర్కొన్నారు. జమ్మూ--కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 రద్దు కోసం పోరాడిన శ్యామ ప్రసాద్ ముఖర్జీ 1953 జూన్ 23న కాశ్మీర్ జైలులో అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను నెరవేర్చుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ను రద్దు చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తంగే రాజేశ్వరరావు, పోల్సాని సంపత్‌రావు, ఈర్ల శంకర్, ప్రధాన కార్యదర్శులు గుడ్ల సతీష్, మామిడి ఉమేష్, కోశాధికారి గాదాసి సతీష్, కార్యదర్శి పోగుల రాజు, ముంజ రాజేంద్రప్రసాద్, కుష్ణపల్లి మధు, సండే శివసాయి, కుక్క అంజి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో హోంగార్డ్ గట్టక్క మృతి

- సంతాపం తెలిపిన పట్టణ పోలీసులు





**మన ప్రజావాణి మందమర్రి:- జులై 6 :** పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ గట్టక్క అనారోగ్యంతో సోమవారం అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆమె నివాసంలో మందమర్రి సిఐ పర్సా రమేష్, పట్టణ ఏఎస్ఐ మాజీద్ ఖాన్, మిలన్ లు ఆమె పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించి, ఆమె మృతికి సంతాపం తెలుపుతూ, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ పర్సా రమేష్ మాట్లాడుతూ, హోంగార్డు గట్టక్క మృతి పోలీస్ శాఖకు తీరని లోటుని, ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఇటువంటి కష్టకాలంలో ఆమె కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని, అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ హోం గార్డు సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

- రాయినిగూడెంలో నివాళులు అర్పిస్తున్న అంబేద్కర్ కమిటీ సభ్యులు, తదితరులు



**గరిడేపల్లి ప్రజావాణి జులై 6**

గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామంలో సోమవారం భారతరత్న డాక్టర్ బాబు జగ్జీవన్ రావు వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. బాబు జగ్జీవన్ రావు కమిటీ అధ్యక్షులు కడప ప్రేమ్ కుమార్ అమరారపు తిమోతి రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండు రామంజిగౌడ్, బెక్కం విజయ్ కుమార్ దోసపాటి బిక్షం, పిడమర్తి వెంకటనారాయణ, ఇరుగు ప్రశాంత్, గుండె పంగు శ్రీనివాస్, మామిడి పృధ్వీరాజు, కడప దానియేలు, పిడమర్తి గోపాలు, అమరారపు విజయ్ కుమార్, దోసపాటి అంజయ్య, ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు రెండు కమిటీల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన మండల కన్వీనర్ బుజిరెడ్డి



**ఐరాల జూలై 6 ప్రజావాణి** ఐరాల మండల కేంద్రంలోని పొలకల పంచాయతీ పాతపాలెం పంచాయతీ నందు ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో ఐరాల మండలం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ బుజ్జి రెడ్డి పాల్గొని పరిశీలించడం జరిగింది. ఆయనతోపాటు పూతలపట్టు నియోజకవర్గం వైసీపీ బూత్ కమిటీ కన్వీనర్ ప్రతాపరెడ్డి, మండల బూత్ కమిటీ కన్వీనర్ హరీష్ రెడ్డి, స్థానిక వైసీపీ నాయకులు కుమార్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, మరియు బూత్ తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన త్రిపురం అంజన్ రెడ్డికి ఘన సన్మానం



**గరిడేపల్లి ప్రజావాణి జులై 6:** గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన త్రిపురం అంజన్ రెడ్డి ని వెలిదండ గ్రామ కాంగ్రెస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాల వేసి,శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి అంజన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని, ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మండలంలో మరింత బలోపేతం అవుతుందని ఆకాంక్షించారు. రెండోసారి మండల అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలిదండ గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య మలిదశ ఉద్యమకారుల JAC అధ్యక్షులు మేకల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నగాని రామయ్య, వీసాల వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు జంగం కోటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు చెన్నగాని జగన్, వార్డ్ సభ్యులు కామళ్ళ వెంకటి, దుగ్గి తిరపయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు ఓంకార్, కామళ్ళ దైర్నప్ప తదితరులు పాల్గొని అంజన్ రెడ్డి కి అభినందనలు తెలియజేశారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో 8 వ తారీకున జరగవలసిన పార్ట్ టైం ఉద్యోగ నియామక డెమో మరియు ఇంటర్వ్యూ వాయిదా,...

- డాక్టర్ కే వెంకటేశ్వర్లు డి సి ఓ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.



**పాల్వంచ మండలం/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రజావాణి/న్యూస్ జులై6,..** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఈ నెల 8వ తారీకు జరగవలసిన పార్ట్ టైం ఉద్యోగం నియామక డెమో మరియు ఇంటర్వ్యూలను వాయిదా వేసినట్టు జోనల్ అధికారిని అపర్ణ తెలియజేశారని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి సీ ఓ డాక్టర్ కే వెంకటేశ్వర్లు గారు తెలియజేశారు. ఇట్టి డెమోలను, ఇంటర్వ్యూల తేదీలను త్వరలో పై అధికారులు ఆదేశానుసారం ప్రకటిస్తామని డి సి ఓ డాక్టర్ కే వెంకటేశ్వర్లు గారు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న వీటిని సాంఘిక సంక్షేమ గురుకుల కార్యదర్శి గారు నిలుపుదల చేయడం జరిగిందన్నారు. కావున అప్లై చేసిన అభ్యర్థులందరూ గమనించగలరని కోరుతున్నాము అన్నారు.

## రోజుకో చిన్న ముక్క అల్లం తింటే ఎన్నో బెనిఫిట్స్ - కొలెస్ట్రాల్, బీపీకి చెక్..!!



అల్లం.ప్రతీ ఇంటా కనిపిస్తుంది.వంటలోనే కాదు.. ఆరోగ్య పరంగానూ ప్రయోజనాలు అందిస్తుంది. అల్లంలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమెటరీ గుణాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పలు అనారోగ్య సమస్యలకు అల్లంతో చెక్ పెట్టొచ్చు. చిన్న సమస్యలతో పాటుగా దీర్ఘకాలిక వ్యాధుల అదుపు లోనూ అల్లం ఉపకరిస్తుంది. అయితే, అల్లం నిత్యం వాడవచ్చా..ఎంత మోతాదులో వాడాలి వంటి సందేహాలకు నిపుణులు స్పష్టత ఇస్తున్నారు .అల్లం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అల్లంలో అనేక జీవక్రియశీల సమ్మేళనాలతో పాటుగా జింజెరోల్, షాగావోల్ వంటికి నిక్షిప్తం అయి ఉంటాయి. వీటి లో యాంటీఆక్సిడెంట్, యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి హైబీపీని నియంత్రించడంలో సహాయపడతాయి. అల్లం తినడం వల్ల రక్తనాళాలు సాధారణ స్థితికి వస్తాయి. తద్వారా శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడటం సహా హైబీపీ సమస్యను తగ్గిస్తుంది. అదే విధంగా అల్లం వినియోగం ద్వారా జలుబు, దగ్గు, తలనొప్పి, మైగ్రేన్, నడుంనొప్పి, వెన్నుపూస నొప్పి, మోకాలి నొప్పులు, జాయింట్ పెయిన్స్ వంటివి నియంత్రణలోకి వస్తాయని చెబుతున్నారు. కాగా, ఇక ఆకలిని పెంచడంలో అల్లం పని చేస్తుంది. అల్లంలో వాపు నిరోధక గుణాలు ఉంటాయని చెబుతున్నారు. శరీరంలోని ఏ భాగంలోనైనా వాపును తగ్గించడంలో సహాయకారిగా ఉంటుంది.రోజు తీసుకోవటం ద్వారా ప్రయోజనాలు కీళ్లు, కండరాలలో నొప్పి ఉంటే.. అల్లం తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. అల్లంను క్రమం తప్పకుండా బరువు సైతం అదుపులోనే ఉంటుందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. రోజుకు 2 నుంచి 5 గ్రాముల అల్లంను రెండు వారాల పాటు తీసుకుంటే మంచి ఫలితం ఉంటుందని చెబుతున్నారు. జీర్ణక్రియను మెరుగుపరచి, మలబద్ధకం సమస్యలను తగ్గించడంలోనూ అల్లం మేలు చేస్తుంది. అదే విధంగా చెడు కొలెస్ట్రాల్ కంట్రోల్ తో పాటుగా బీపీ నియంత్రణకు సహకరిస్తుంది. డయాబెటిక్ బాధితులకు బ్లడ్ లో షుగర్ నియంత్రణ కు ఉపకరిస్తుంది. దీంతో.. ప్రతీ రోజు ఒక చిన్న అల్లం ముక్క తీసుకోవటం ద్వారా ఆరోగ్య పరంగా ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చని స్పష్టం చేస్తున్నారు.

## కొందుర్గు మండల కేంద్రంలో సియంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

- ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో మంజూరైన చెక్కులు
- స్థానిక నాయకుల చేత లబ్ది దారులకు అందింప చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**షాద్ నగర్ ప్రజావాణి జూన్06:** కొందుర్గు మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన మన్మారి సురేందర్,సోమారంపహాడ్ గ్రామానికి చెందిన బోల యాదయ్యలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో మంజూరైన సియంఆర్ఎఫ్ చెక్కుల ను కొందుర్గు మండల కేంద్రంలో లబ్ధిదారులకు స్థానిక నాయకుల చేత అందింపచేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కొందుర్గు మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్,మాజీ జడ్పిటిసి తనయుడు రామకృష్ణ,మాజీ పిఎసిస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి,ఉమేంత్యాల సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి,మహదేవ్ పూర్ సర్పంచ్ అనూషరవీందర్ రెడ్డి,విశ్వనాధ్పూర్ సర్పంచ్ శ్రీలత రాములు,గుంజల్ పహాడ్ సర్పంచ్ వెంకటేష్,మాజీ సర్పంచ్ ప్రేమ్ కుమార్,గోపాల్ నాయక్, నర్సిములు,నాయకులు దర్గారామచేంద్రయ్య, ఎ.యాదయ్య, డిప్యూటీ సర్పంచ్ రాజు,ఉదయ్ భాను,భాగాలరాములు, చిట్యల రవీందర్,కబీర్ శ్రీకాంత్,కబీర్ క్రిష్ణ,పిట్ట శేఖర్ యాదయ్య, సి.సతి రెడ్డి బోయ ప్రశాంత్ లతీఫ్ వెంకటయ్య,డిప్యూటీ సర్పంచ్ రాజు పామిడి నగేష్,పామిడి రమేష్,టేకులపల్లి..

# ప్రపంచంలోనే అరుదైన అష్టముఖ శివలింగం- మందసౌర్ పశుపతినాథ్ ఆలయాన్ని దర్శిస్తే ఆయురారోగ్య ఐశ్వర్యాలు మీ సొంతం!





ఆపదలో ఉన్న భక్తులను సదా ఆదుకునే శివయ్యను భోళాశంకరుడని, ఆపద్బాంధవుడని అంటారు. ఒక చెంబుడు నీళ్లతో అభిషేకం జరిపిస్తే చాలు కరుణించి కనకవర్షం కురిపించే శివయ్య స్వయంభువుగా వెలసిన ఆలయాలు దేశంలో అనేకం ఉన్నాయి. అలాంటి వాటిల్లో అతి ప్రాచీనమైన శివాలయం గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

అష్టముఖ లింగం

సాధారణంగా శివుడు లింగ రూపంలో దర్శనమిస్తాడు. భారత దేశంలో అతి తక్కువ చోట్ల మాత్రమే విగ్రహ రూపంలో మనకు దర్శనమిస్తాడు. అయితే మన దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అరుదుగా 8 ముఖాలతో శివుడు దర్శనమిచ్చే చోటు ఒకే ఒక దగ్గర ఉంది. ఈ 'అష్ట ముఖ' అంటే 8 ముఖాలు కలిగిన లింగమయ్యను దర్శిం చుకు ంటే ఐశ్వర్యం సిద్ధిస్తుందనేది భక్తుల విశ్వాసం.

మందసౌర్ పశుపతినాథ్!

మధ్యప్రదేశ్‌లోని మందసౌర్ పశుపతినాథ్ ఆలయం, శివనా నదీ తీరాన కొలువై ఉన్న అరుదైన 'అష్టముఖి' అనగా 8 ముఖాలు కలిగిన శివలింగానికి ప్రపంచ ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయంలోని శివలింగం ముదురు రాగి రంగులో ఉండే ఒకే రాతితో చెక్కారు. 4,600 కిలోల బరువు, 11.25 అడుగుల ఎత్తు కలిగిన ఈ విగ్రహం రెండు వరుసల్లో చెక్కి ఉంటుంది.

అష్టముఖ శివలింగం

దేశంలో ఎక్కడ లేని విధంగా ఈ ఆలయంలో శివలింగం 8 ముఖాలను కలిగి ఉంటుంది. ఇదే ఈ ఆలయంలోని ప్రత్యేకత. పై వరుసలోని నాలుగు ముఖాలు అత్యంత సున్నితంగా, శివుని బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు ఉండే వివిధ దశలను స్పష్టంగా ప్రతిబింబించేలా ఉంటాయి. కాగా, కింది వరుసలోని నాలుగు ముఖాలు మాత్రం అసంపూర్ణంగా లేదా పాక్షికంగా మాత్రమే దర్శనమిస్తాయి. ప్రతి ముఖంపై మూడో కన్ను కనిపించే ముఖాలకు మాత్రం తెరలు ఉంటాయి. అలాగే ప్రతి ముఖం అపారమైన శిరోజాలను కలిగి ఉంది. ఈ అష్టముఖ శివలింగాన్ని దర్శించగానే మనసంతా భక్తి భావంతో నిండిపోతుంది.

అష్టమూర్తి తత్వానికి ప్రతీక!

మందసౌర్ పశుపతినాథ్ ఆలయంలో గర్భాలయంలో వెలసిన ఈ శివలింగ మహేశ్వరుని అష్టమూర్తి తత్వానికి ప్రతీకగా భావిస్తారు. ఈ 8 ముఖాలు శివుని 8 రూపాలను, భవ, పశుపతి, మహాదేవ, ఈశాన, రుద్ర, శర్వ, ఉగ్ర, అశని అనే ఎనిమిది తత్వాలను సూచిస్తాయి.

స్వయంభువు లింగం వెనుక గాథ

ఈ క్షేత్రంలో వెలసిన భారీ శివలింగం మానవ నిర్మితం కాదు. శివనా నదిలో ఒక ఆవు ప్రతిరోజూ ఒక నిర్దిష్ట ప్రదేశంలో పాలు ఇవ్వడం ఆపేయడాన్ని గమనించిన 'పుణ్య దాస' అనే గొర్రెల కాపరికి, నదీ గర్భంలో ఉన్న ఈ లింగం అద్భుత రీతిలో లభించింది.

గుప్త సామ్రాజ్య కాలం నాటిది

పురావస్తు అంచనాల ప్రకారం, ఈ శివలింగం గుప్త సామ్రాజ్య కాలానికి అంటే క్రీ.శ. 5వ--6వ శతాబ్దం చెందినదిగా ఆలయ చరిత్ర ద్వారా తెలుస్తోంది. దీనిని ఔలికర్ వంశానికి చెందిన యశోవర్మన్ రాజు భావిస్తారు.

శివుని పాదాలను అభిషేకించి గంగ

భారీ వర్షాల సమయంలో శివనా నది నీటి మట్టం పెరిగి శివలింగ పాదాలను తాకుతుంది. భక్తులు దీనిని ఆ నది దేవునికి సమర్పించే నిరంతర 'అభిషేకం'గా భావిస్తారు. ఆలయ శిఖరంపై 100 కిలోల బరువున్న బంగారు పూత పూసిన కలశం ఉంటుంది, అందుచేతే ఈ ఆలయాన్ని అల్లంత దూరం నుంచే సులభంగా గుర్తించవచ్చు.

దర్శన ఫలం

ప్రపంచం నలుమూలల నుంచి ఈ విగ్రహ దర్శనం కోసం ప్రజలు ఎంతో భక్తిభావంతో ఇక్కడకు వస్తుంటారు. దీని వల్ల నిత్యం ఈ దేవాలయం శివ భక్తులతో కిటకిటలాడుతూ ఉంటుంది. శివుడికి ఇష్టమైన బిల్వపత్రాలతో ఇక్కడ పూజలు నిర్వహిస్తారు. ఈ ఆలయాన్ని దర్శించడం వల్ల సమస్త పాపాలు తొలగిపోయి, మోక్షం లభిస్తుందని భక్తుల ప్రగాఢ నమ్మకం.

ఇతర ఉపాలయాలు

ఈ దేవాలయ ప్రాంగణంలో గణపతి, పార్వతి, కార్తికేయ, గంగ, విష్ణు, లక్ష్మి తదితర దేవతా మూర్తులతో పాటు ఆది శంకరాచార్యుల విగ్రహం కూడా ఉంది. అష్టముఖ శివుడిని దర్శించుకున్న తర్వాత భక్తులు చాలా మంది ఈ దేవతా మూర్తుల విగ్రహాలను కూడా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. శివరాత్రి, శ్రావణ మాసం వంటి పర్వదినాల్లో ఇక్కడ పూజలు, ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయి. సాధారణ రోజులతో పోలిస్తే ఈ సమయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అత్యంత అరుదైన ఈ ఆలయాన్ని దర్శించడం వల్ల ఐశ్వర్యం సిద్ధిస్తుందని విశ్వాసం. మనం

# బిర్లా మందిర్‌కు 50 ఏళ్లు పూర్తి- హుస్సేన్ సాగర్ ఒడ్డున వెన్నెలలా మెరిసే ఆలయ విశేషాలివే!



తెల్లని పాలరాతి మందిరంలో వెలసిన శ్రీ వేంకటేశ్వరుని దర్శనం పాలకడలిలో శేషతల్పంపై శయనించే శ్రీ మహావిష్ణువును తలపిస్తుంది. హుస్సేన్ సాగర్ ఒడ్డున వెలసిన ఈ బిర్లామందిర్ భాగ్యనగరానికి తలమానికంగా నిలుస్తోంది. అతి ప్రాచీనమైన ఈ ఆలయం ఈ ఏడాదితో 50 వసంతాలు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవ సంబరాలు జరుపుకొంటున్న నేపథ్యంలో బిర్లా మందిర్ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

**బిర్లా మందిర్!**

హైదరాబాదుకు వచ్చినవారు బిర్లామందిర్ చూడకుండా వెనుతిరిగి వెళ్లరు! నిజానికి ఇది ఒక ఆలయం మాత్రమే కాదు భాగ్యనగర ప్రజల భావోద్వేగం. పగటిపూట చూస్తే పండువెన్నెలను తలపిస్తూ, మూర్తీభవించిన వెన్నెల రాశిలా దర్శనమిచ్చే బిర్లామందిర్ రాత్రి వేళ మిరుమిట్లు గొలిపే విద్యుద్దీప కాంతులతో అబ్బురపరుస్తుంది. ఇక్కడ ఆలయ విశేషాలు తెలుసుకునే ముందు అసలు భాగ్యనగరంలో బిర్లామందిర్ రూపుదిద్దుకోవడం వెనుక ఉన్న చరిత్ర గురించి తెలుసుకుందాం.

**బిర్లామందిర్ చరిత్ర**

ఎన్నో సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతూ ప్రసిద్ధి చెందిన హిందుస్థాన్ ఛారిటీ ట్రస్ట్ దేశవ్యాప్తంగా బాలాజీ ఆలయాలు నిర్మించాలనే సత్సంకల్పంతో బిర్లా ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసింది. ఆ విధంగా బిర్లా ఫౌండేషన్ దేశవ్యాప్తంగా పలు ప్రదేశాల్లో దాదాపు 35 బాలాజీ ఆలయాలను నిర్మించింది. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ఈ ఆలయాల్లో మొదటిది దేశ దిల్లీలో ఉంటే, రెండోది మన భాగ్యనగరంలో ఉండడం మన భాగ్యం!

**నగరం నడిబొడ్డున**

హైదరాబాద్ నగరం నడిబొడ్డున 280 అడుగుల ఎత్తున ఉన్న కాలాపహాడ్ అనే కొండపైన 1966లో బిర్లామందిర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అయితే ఆలయ నిర్మాణం పూర్తి కావడానికి దాదాపు 10 సంవత్సరాల సుదీర్ఘ సమయం పట్టింది. అచ్చమైన, స్వచ్ఛమైన పాలరాతితో నిర్మించిన బిర్లామందిర్ నిర్మాణంలో సుమారు 2 వేల టన్నుల పాలరాతి వాడారని ఆలయ చరిత్ర ద్వారా తెలుస్తోంది. పాలరాతికి ప్రసిద్ధి చెందిన రాజస్థాన్ నుంచి వచ్చిన పలరాతితోనే మొత్తం ఆలయాన్ని నిర్మించారు. మూలవిరాట్ దివ్య విగ్రహం రూపుదిద్దుకుంది ఇలాబిర్లామందిర్ గర్భాలయంలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి విగహాన్ని చూస్తే తిరుమల వెంకన్నను దర్శించిన అనుభూతి కలుగుతుంది. గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో దొరికే నల్లరాతి శిలతో, ప్రసిద్ధ శిల్పకళా నిపుణుడు గణపతి స్థపతి స్వామివారి దివ్య విగ్రహాన్ని తయారు చేయడం విశేషం. జీవకళ ఉట్టిపడేలా దర్శనమిచ్చే శ్రీనివాసుని విగ్రహం తయారీకి, ఆలయ నిర్మాణానికి సుమారు 10 సంవత్సరాల సమయం పట్టింది. 1976 లో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి అమృత హస్తాల మీదుగా స్వామి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ జరిగింది. ఆనాటి నుంచి ఎందరో భక్తులు బిర్లామందిర్ సందర్శించి తరిస్తున్నారు.

ఉత్తర దక్షిణాది మేలు కలయికతో నిర్మాణశైలి

బిర్లామందిర్ ఆలయ నిర్మాణ శైలి ఉత్తర దక్షిణ ఆలయ నిర్మాణాల శైలి మేళవింపుతో కనిపిస్తుంది. ఆలయ రాజగోపురం, గరుడ మందిరం తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణశైలిని పోలివుంటే, ముఖ మండపం, మధ్య మండపం, విమాన గోపురం పూరి జగన్నాథ స్వామి ఆలయ నిర్మాణ శైలిని పోలి ఉండడం విశేషం. మండపం పైకప్పు రాజస్థాన్?లోని మౌంట్ అబూ శిఖరాన్ని తలపిస్తుంది.

**ఆలయ విశేషాలు**

కొండపై వెలసిన శ్రీనివాసుని దర్శించుకోవడానికి మెట్ల మార్గంలో వస్తున్న భక్తులకు ముందుగా శ్రీకృష్ణుని నల్లరాతి విగ్రహం ఆహ్వానం పలుకుతుంది. అలాగే కొంచెం ముందుకు మధ్య మండపం, విమాన గోపురం పూరి వెళ్లగానే గణపతి, శివపార్వతుల ఉపాలయాలు దర్శనమిస్తాయి.

**స్వయంభు హనుమ**

బిర్లామందిర్ ఆలయ నిర్మాణం సమయంలో ఈ ప్రాంతంలో లభించిన హనుమ విగ్రహాన్ని అలాగే ఇక్కడ ప్రతిష్ఠించారు. అందుకే ఇక్కడ హనుమను స్వయంభువుగా కొలుస్తారు.

**శ్రీనివాసుని దివ్య దర్శనం**

ప్రకృతి అందాలు తిలకిస్తూ పాలరాతి మెట్లు ఎక్కి జయ విజయులను దాటుకుని గర్భాలయంలో వెలసిన శ్రీనివాసుని దర్శించగానే భక్తులు అనిర్వచనీయమైన దివ్యానుభూతికి లోనవుతారు. దాదాపు 11 అడుగుల నిలువెత్తు విగ్రహంగా, నుదుట వజ్రాన్ని ధరించిన వేంకటేశ్వరుడు భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతున్నాడు. స్వామికి ఇరువైపులా ఆండాళ్, పద్మావతి దేవి కొలువై ఉండగా స్వామికి ఎదురుగా ముకుళిత హస్తాలతో గరుడుడు దర్శనమిస్తాడు. ప్రధాన ఆలయానికి ఎదురుగా 45 అడుగుల ధ్వజస్తంభం, ఆలయ గోడలపై రామాయణ, మహాభారత ఘట్టాలకు సంబంధించిన చిత్రాలు దర్శించుకోవచ్చు.

**పూజోత్సవాలు**

బిర్లామందిర్?లో పూజలన్నీ పాంచరాత్ర ఆగమ శాస్త్రానుసారంగా జరుగుతాయి. ఉదయాన్నే స్వామికి సుప్రభాత సేవతో మొదలయ్యే పూజలు రాత్రి ఏకాంతసేవతో ముగుస్తాయి. ప్రతి శుక్రవారం అభిషేకం, ఆశ్వయుజ మాసంలో బ్రహ్మోత్సవాలు తిరుమల తరహాలో నిర్వహిస్తారు. ప్రతి మాసంలో వచ్చే స్వామి వారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం రోజు ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఇక వైకుంఠ ఏకాదశి, జన్మాష్టమి వంటి పర్వదినాలు విశేషంగా జరుపుతారు. భక్తుల పేరిట పూజలు జరపని ఏకైక ఆలయంబిర్లామందిర్ నిర్మించినప్పటి నుంచి ఇప్పటి వరకు భక్తుల పేరిట ఎలాంటి అర్చనలు, పూజలు జరపలేదు. రోజూ స్వామికి చేసే సేవలన్నీ లోకకల్యాణం కోసమేనని, ఆలయ నిర్మాణం నుంచి ఇదే సంప్రదాయం కొనసాగుతోందని అర్చకులు చెబుతారు. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ ఆలయాన్ని నిర్మించిన బిర్లా కుటుంబీకుల పేరుమీద కూడా ఈ 50 ఏళ్లలో ఒక్కరోజు కూడా పూజ చేయలేదంటే ఆశ్చర్యం కలుగుతుంది. ఉత్సవప్రియుడైన శ్రీనివాసుడు తాను జరిపించుకునే ఉత్సవాలని లోకకల్యాణం కోసమే కాబట్టి ఇక భక్తుల పేరిట ప్రత్యేక పూజలు అవసరం లేదని అంటారు.

భాగ్యనగరంలోని నాంపల్లి రైల్వే స్టేషన్ నుంచి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఆలయాన్ని భక్తులు తరచుగా దర్శిస్తుంటారు. బిర్లామందిర్ ఇక్కడ ఉండడం భాగ్యనగర వాసుల భాగ్యం. మనం కూడా వీలున్నప్పుడు బిర్లామందిర్ సందర్శించి ఆధ్యాత్మిక ప్రశాంతత పొందుదాం.

**ఓం నమో వేంకటేశాయ!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# ఆముదం - కొబ్బరి నూనె - పిల్లల్లో జుట్టు పెరగటానికి ఏది మంచిది?

కొందరు పిల్లల్లో జుట్టు చాలా నెమ్మదిగా పెరుగుతుంటుంది. ఇది తల్లులకు సహజంగానే కొంత ఆందోళన కలిగిస్తుంది. తమ పిల్లల జుట్టు ఆరోగ్యంగా, ఒత్తుగా పెరగడానికి ఏ నూనె వాడితే బాగుంటుందా అని ఆలోచిస్తుంటారు. సంప్రదాయపరంగా ఆముదం, కొబ్బరి నూనె అత్యంత ప్రజాదరణ పొందినవి. ఇవి జుట్టు కుదుళ్లను బలోపేతం చేయడం, స్కాల్ప్?ను హైడ్రేట్?గా ఉంచడం, చుండ్రు సమస్యలను తగ్గించడంతోపాటు జుట్టు వేగంగా పెరగడానికి.. ఈ రెండు నూనెలు వాటికవే ప్రత్యేకమైన ప్రయోజనాలను కలిగి ఉన్నాయంటున్నారు నిపుణులు. మరి, ఈ రెండింటిలో పిల్లల జుట్టుకు ఏది మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం!ఆముదం ప్రయోజనాలు : ఇందులో 'రిసినోలిక్ యాసిడ్' పుష్కలంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇది యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు కలిగి ఉంటుందంటున్నారు. ఆముదం స్కాల్ప్?లో రక్త ప్రసరణ మెరుగు పరచడానికి సహాయపడుతుందని తెలియజేస్తున్నారు. అలాగే, ఇది జుట్టు రాలడానికి కారణమయ్యే స్కాల్ప్ ఇన్ఫెక్షన్లను నివారిస్తుందట. ఈ క్రమంలో ఆముదంతో తలకు మసాజ్ చేయడం వల్ల స్కాల్ప్?కు అవసరమైన తేమ అందుతుందని, జుట్టు కుదుళ్లు బలంగా మారుతాయంటున్నారు. అంతేకాదు, జుట్టు రాలిపోయే సమస్య తగ్గి, వేగంగా పెరుగుతుందని సూచిస్తున్నారు. ఆముదం నూనెలో ఉండే రిసినోలిక్ ఆమ్లం, దాని ఉత్పన్నాలు తేమను అందించే గుణాన్ని కలిగి ఉంటాయని పేర్కొంది.టీనేజర్ల ఆలోచనలను పేరెంట్స్ – తల్లిదండ్రుల ప్రేమను పిల్లలు అర్థం చేసుకుంటే అన్నీ హ్యాపీడేసే!కొబ్బరి నూనె ప్రయోజనాలు : ఇది కూడా ఒక శక్తివంతమైన ఆయుర్వేద ఔషధం. ఇందులో ఉండే ఫ్యాటీ యాసిడ్స్ స్కాల్ప్?కు, జుట్టుకు మంచి పోషణను అందిస్తాయంటున్నారు నిపుణులు. ఆముదం లాగే, ఈ సహజ నూనెలో కూడా యాంట్రీ మైక్రోబయల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయని చెబుతున్నారు. ఇవి ఇన్ఫెక్షన్లను, చుండ్రును నివారిస్తాయని తెలియజేస్తున్నారు.



కొబ్బరినూనెతో తలపై బాగా మసాజ్ చేయడం వల్ల పొడిబారిన, చిక్కుబడిన జుట్టుకు తేమ అందుతుందని పేర్కొంటున్నారు. ఈ నూనెను క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల జుట్టు ఆకృతి మెరుగుపడటంతో పాటు సహజమైన మెరుపు వస్తుందని వివరిస్తున్నారు. కొబ్బరి నూనె వెంట్రుకలపై ఒక రక్షణ పొరను ఏర్పరిచి, క్యూటికల్ (వెంట్రుక పైపొర)ను మూసివేయడం ద్వారా తేమను నిలిపి ఏది బెస్ట్ : ఈ రెండు నూనెలు జుట్టు పెరుగుదలకు సహాయపడతాయి. కానీ, వేర్వేరు రకాలుగా పనిచేస్తాయంటున్నారు నిపుణులు. ఆముదం స్కాల్ప్ తేమను కాపాడుతుందని తెలియజేస్తున్నారు. అదే కొబ్బరి నూనె అయితే జుట్టులోకి చొచ్చుకుపోయి లోపల నుంచి బలాన్ని ఇస్తుందని అంటున్నారు. అందుకే, వీటిని కలిపి వాడితే ఎక్కువ ప్రయోజనం పొందవచ్చని సూచిస్తున్నారు.ఎలా వాడాలి : ఆముదం నూనెను కొద్దిగా వేడి చేసి, ఇతర తేలికపాటి నూనెలతో కలిపి తలకు మసాజ్ చేసి కనీసం 30 నిమిషాల పాటు ఉంచుకోవాలంటున్నారు నిపుణులు. ఈ విధంగానే కొబ్బరి నూనెను కూడా కొద్దిగా వేడి చేసి జుట్టు చివరల వరకు అప్లై చేసి అరగంట పాటు ఉంచి తలస్నానం చేస్తే సరిపోతుందని సూచిస్తున్నారు. ఈ రెండింటినీ సరిగ్గా వాడితే పిల్లల్లో జుట్టు సమస్యలు తగ్గి, సహజమైన మెరుపుతో స్కాల్ప్ తేమను కాపాడుతుందని తెలియజేస్తున్నారు. అదే కొబ్బరి నూనె అయితే జుట్టులోకి చొచ్చుకుపోయి లోపల నుంచి బలాన్ని ఇస్తుందని అంటున్నారు. అందుకే, వీటిని కలిపి వాడితే ఎక్కువ ప్రయోజనం పొందవచ్చని సూచిస్తున్నారు.ఎలా వాడాలి : ఆముదం నూనెను కొద్దిగా వేడి చేసి, ఇతర తేలికపాటి నూనెలతో కలిపి తలకు మసాజ్ చేసి కనీసం 30 నిమిషాల పాటు ఉంచుకోవాలంటున్నారు నిపుణులు. ఈ విధంగానే కొబ్బరి నూనెను కూడా కొద్దిగా వేడి చేసి జుట్టు చివరల వరకు అప్లై చేసి అరగంట ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొంటున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఈ మొక్కలతో ఇల్లు చల్లగా ఉంటుందట

ఇప్పుడు బయట ఎండ మండిపోతోంది. ఇంట్లోనూ ఉక్కపోత తప్పట్లేదు. దీన్ని నుంచి ఉపశమనం పొందడానికి ఏసీలను తెగ వాడేస్తున్నాం. అలా వాడటం అనేక ఆరోగ్య సమస్యలకు కారణం కావొచ్చుంటున్నారు నిపుణులు. దీనికి పరిష్కారంగా ఇంట్లోనే కొన్ని రకాల మొక్కల్ని పెంచుకుంటే గాలి శుద్ధి, ఆహ్లాదకర వాతావరణంతో పాటు చల్లగా కూడా ఉంటుందని సూచిస్తున్నారు. ఈ క్రమంలో ఇంట్లో ఎలాంటి పెంచుకుంటే మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం!కలబంద : ఎండా కాలంలో ఇంట్లో కలబంద మొక్కల పెంపకం ప్రయోజనకరంగా ఉంటుంది. కేశ సంరక్షణకు, చర్మ సౌందర్యానికి ఉపయోగపడే కలబంద. గది ఉష్ణోగ్రతలను క్రమబద్ధీకరించడంలోనూ ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు.వెదురు పామ్ : ఈ మొక్కలు కాంతి తక్కువ ఉన్న పరిస్థితుల్లోనూ పెరుగుతాయి. కాలుష్యాన్ని తొలగించి గాలి తాజాగా, చల్లగా ఉండేలా చేస్తాయి.మీ ఇంట్లో ఇద్దరు పిల్లలున్నారా? – మీరు ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే!బేబీ రబ్బర్ : ఇంట్లో పెంచుకునే అందమైన మొక్కల్లో బేబీ రబ్బర్ ఒకటి. ఈ మొక్కలు గాలిలో టాక్సిన్లు తొలగించి, నాణ్యతను మెరుగుపరిచి వాతావరణాన్ని చల్లగా ఉంచుతాయి. చిన్నగా ఉంటుంది. కాబట్టి, దీన్ని ఇంట్లో ఎక్కడైనా సులభంగా పెంచుకోవచ్చు. రోజూ నీరు పోయాల్సిన అవసరం లేదు. 2010లో టెక్సాస్ ఎ అండ్ ఎం యూనివర్సిటీ అధ్యయనం ప్రకారం, బేబీ రబ్బరు మొక్కలు



కార్బన్?డయాక్సైడ్ స్థాయిలను తగ్గించడంలో, ఇంట్లో గాలి నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి.ఇంట్లో ఉండే పచ్చని మొక్కలను చూడడం వల్ల కంటికి ప్రశాంతత కలిగి మనసు ఎంతో ఆహ్లాదంగా ఉంటుంది. ఈ మొక్కల్ని వారంలో నాలుగు రోజులు ఇంట్లో, రెండు రోజులు ఆరు బయట పెడితే ఎక్కువ కాలం ఉంటాయి. – ఎం. శ్రీధర్, ఉద్యాన శాఖ, అసిస్టెంట్ డైరెక్టర్

ఫైకస్ : దీన్ని చిన్నపాటి కుండీ లేదా తొట్టెలో ఇంట్లోనే పెంచుకోవచ్చు. ఈ మొక్క గాలిని శుద్ధి చేస్తుంది. ఫార్మాల్డి హైడ్, బెంజీన్, ట్రైక్లోరో ఎథిలీన్ వంటి గాలిలోని కాలుష్యాలను తొలగించడంతో పాటు వేడిని తగ్గించడంలో సాయపడుతుంది.లెమన్?గ్రాస్ : ఆక్సిజన్?తో పాటు యాంటీ ఆక్సిడెంట్లకు గొప్పగా పని చేస్తాయి. ఇవి గాలిని శుద్ధిచేసి పరిసరాలు తాజాగా ఉండేందుకు తోడ్పడతాయి.

ఫెర్న్ : ఎండాకాలంలో ఇంటిని చల్లగా ఉంచగల మొక్క ఇది. నిండా ఆకులతో కనువిందు చేసే ఫెర్న్ గాలిలో తేమను నిలిపే గుణం కలిగి ఉంటుంది. గాలిలోని కార్బన్?డయాక్సైడ్?ను గ్రహించి ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది. ఇంట్లో గాలి నాణ్యతను వె ం ర ం గ ం వ ర చ డ ం లో న ా సహాయపడుతుంది.స్నేక్ ప్లాంట్ : ఈ మొక్కలు ఫార్మాల్డిహైడ్, బెంజీన్ వంటి టాక్సిన్లను తొలగించడంతో ఇంట్లో గాలి శుభ్రపడుతుంది. ఇది రాత్రిపూట ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది.స్పైడర్ ప్లాంట్ : గాలిలో ఉండే కార్బన్?డయాక్సైడ్, ఫార్మాల్డి హైడ్?లను తొలగించడంలో స్పైడర్ ప్లాంట్?లు ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఇవి గాలిలో తేమను జోడించి ఇల్లంతా చల్లగా ఉండేలా చేస్తాయట.తులసి : తులసి ఇంట్లోని కార్బన్?డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికరమైన కాలుష్య కారకాలను గ్రహించి గాలిని శుద్ధి చేస్తుంది. ఇది రోజులో సుమారు 20 గంటల వరకు ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది.

# వైభవ్ వన్డే ప్రపంచకప్ కూడా ఆడాలి

**• మాజీ క్రికెటర్ లక్ష్మణ్ శివరామకృష్ణన్**




టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీకి వన్డే ప్రపంచకప్ 2027లో కూడా ఆడే అవకాశం ఇవ్వాలని మాజీ క్రికెటర్ లక్ష్మణ్ శివరామకృష్ణన్ అన్నారు. విశ్రాంతి ఇవ్వకుండా వరుసగా మ్యాచ్‌లు ఆడించాలని టీమిండియా మేనేజ్‌మెంట్‌కు సూచించారు. ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా శనివారం మాంచెస్టర్ వేదికగా జరిగిన రెండో టీ20తో వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. తద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన అతిపిన్న భారత ఆటగాడిగా వైభవ్ చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న 37 ఏళ్ల రికార్డ్‌ను 15 ఏళ్ల వైభవ్ బద్దలు కొట్టాడు. అయితే తన అరంగేట్రాన్ని వైభవ్ ఘనంగా మార్చుకోలేకపోయాడు. 10 బంతుల్లో 2 సిక్స్‌లతో 14 పరుగులే చేసి స్టంపౌట్‌గా వెనుదిరిగాడు. తాజాగా వైభవ్ సూర్యవంశీ గురించి మాట్లాడిన శివరామకృష్ణన్.. వన్డే ప్రపంచకప్‌లో ఆడించాలనే కొత్త డిమాండ్‌ను తెరపైకి తీసుకొచ్చాడు. వైట్‌బాల్ క్రికెట్‌లో టీమిండియా మ్యాచ్ విన్నర్‌గా ఎదుగుతాడని జోస్యం చెప్పాడు. విఫలమైనా అతనికి వరుసగా అవకాశాలు ఇవ్వాలని, విశ్రాంతి పేరిట పక్కన పెట్టవద్దని సూచించాడు. 'వైభవ్ సూర్యవంశీని ఆడించాలని నిర్ణయించుకున్న తర్వాత.. అతనికి తగినన్న అవకాశాలు ఇస్తూనే ఉండాలి. రాబోయే 20 ఏళ్ల పాటు భారత క్రికెట్‌కు అతను ఒక పెద్ద పెట్టుబడిగా మారుతాడు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అతనికి పూర్తి మద్దతు ఇవ్వాలి. కొన్ని మ్యాచ్‌ల్లో అతను సరిగ్గా ఆడకపోయినా.. అతన్ని జట్టు నుంచి తొలగించకూడదు. అంతేకాకుండా వైభవ్‌కు విశ్రాంతి ఇవ్వాల్సిన అవసరం లేదు. బౌలర్లకు అవసరమైనంత ఫిట్‌నెస్ బ్యాటర్లకు అవసరం లేదు. అతన్ని ఏడాది పొడవునా ఆడిస్తూనే ఉండాలి. ఎక్కువ మ్యాచ్‌లు ఆడటం, బ్యాటింగ్ చేయడం వల్ల అతని మానసిక బలంతో పాటు ఏకాగ్రత పెరుగుతుంది. వైభవ్ సూర్యవంశీ టీ20 ఫార్మాట్‌లో బాగా రాణిస్తే.. అతనికి 50 ఓవర్ల ప్రపంచకప్‌లో కూడా తప్పకుండా అవకాశం ఇవ్వాలి. అతను వైట్‌బాల్ క్రికెట్‌లో భారత ప్రధాన మ్యాచ్ విన్నర్‌గా ఎదుగుతాడు.'అని శివరామకృష్ణన్ జోస్యం చెప్పాడు.

# అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు నేమార్ రిటైర్మెంట్

న్యూజెర్సీ వేదికగా జరిగిన ఫిఫా వరల్డ్ కప్ రౌండ్ ఆఫ్ 16 పోరులో నార్వే చేతిలో బ్రెజిల్ 2-1 తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ దారుణ ఓటమి తర్వాత బ్రెజిల్ స్టార్ ఫుట్‌బాల్ ఆటగాడు నేమార్ అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. మ్యాచ్ ముగిసిన వెంటనే 34 ఏళ్ల నేమార్ భావోద్వేగానికి గురవుతూ.. తన 16 ఏళ్ల సుదీర్ఘ అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలుకుతున్నట్లు వెల్లడించాడు. 'సెలెకావో' (బ్రెజిల్ జట్టు)తో తన ప్రయాణం ముగిసిందని స్పష్టం చేశాడు. ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌లో నార్వే ఆటగాడు ఎర్లింగ్ హాలాండ్ చివరి నిమిషాల్లో వరుసగా రెండు గోల్స్ చేసి బ్రెజిల్‌కు గట్టి షాక్ ఇచ్చాడు. స్టాపేజ్ టైమ్‌లో నేమార్ పెనాల్టీని గోల్‌గా మలిచినప్పటికీ బ్రెజిల్‌కు ఓటమి తప్పలేదు. మ్యాచ్ అనంతరం నేమార్ మాట్లాడుతూ.. "నేను ఎంతో ప్రయత్నించాను, కానీ ఇక అంతా ముగిసింది. నేను ఇక్కడే ప్రారంభించాను, ఇక్కడే ముగించాను" అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. గాయంతోనే వరల్డ్ కప్‌కు వచ్చిన నేమార్.. ఆరంభ మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ఆ తర్వాత కోచ్ కార్లో అన్సెలొట్టి వ్యూహాల్లో భాగంగా స్కాలాండ్, నార్వే మ్యాచ్‌లలో సబ్‌స్టిట్యూట్‌గా మైదానంలోకి వచ్చాడు. బ్రెజిల్ జెర్సీలో పెనాల్టీ రూపంలో అతడు చేసిన చివరి గోల్ కేవలం ఓదార్పుగానే మిగిలిపోయింది. ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన బ్రెజిల్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. 2010లో సీనియర్ జట్టు తరఫున అరంగేట్రం చేసిన నేమార్.. బ్రెజిల్ చరిత్రలోనే అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా నిలిచాడు. మొత్తం 129 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 80 గోల్స్ సాధించాడు. నాలుగు ఫిఫా వరల్డ్ కప్‌లలో బ్రెజిల్ ఫుట్‌బాల్‌కు ఫేస్ ఐకాన్‌గా నిలిచినప్పటికీ, ప్రపంచకప్ ట్రోఫీని మాత్రం అందుకోలేకపోయాడు. అయితే, 2013లో ఫిఫా కాన్ఫెడరేషన్స్ కప్, 2016 రియో ఒలింపిక్స్‌లో కెప్టెన్‌గా బ్రెజిల్‌కు బంగారు పతకం, 2012 లండన్ ఒలింపిక్స్‌లో రజతం అందించాడు. కెరీర్ అంతటా గాయాలు వేధించినా, అంచనాల భారం వెంటాడినా బ్రెజిల్ అత్యుత్తమ ఫుట్‌బాలర్లలో ఒకడిగా నేమార్ నిలిచిపోతాడు. మ్యాచ్ ముగిశాక మైదానంలో నేమార్ కన్నీళ్లు పెట్టుకోగా.. సహచర ఆటగాళ్లు అతడిని ఓదార్చారు. ఈ ఓటమితో కోచ్ కార్లో అన్సెలొట్టి ఆధ్వర్యంలోని బ్రెజిల్ వరల్డ్ కప్ ప్రస్థానం కూడా ముగిసింది.



# శ్రేయస్ అయ్యర్ పేరిట చెత్త రికార్డు

ఇండియా నయా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీ కెరీర్ అత్యంత వరస్ట్ నోట్ తో స్టార్ట్ అయింది. అతని లీడర్‌షిప్ లో ఆడిన ఫస్ట్ మ్యాచ్ లో ఇండియా 34 రన్స్ తేడాతో ఐర్లాండ్ చేతిలో ఓడిపోయింది. అది ఏదో ఒక మ్యాచ్ లో జరిగిన పొరపాటు అనుకుంటే, రెండో మ్యాచ్ లోనూ ఐర్లాండ్ ఒక్క రన్ తేడాతో ఇండియాను ఓడించి అయ్యర్ సేనను 2-0 తో క్లీన్ స్వీప్ చేసి హిస్టారికల్ షాక్ ఇచ్చింది. ఆ తర్వాత ఇంగ్లాండ్‌తో జరగాల్సిన ఫస్ట్ టీ20 మ్యాచ్ వర్షం వల్ల కంప్లీట్‌గా వాషౌట్ అయింది. శనివారం జరిగిన సెండ్ టీ20 మ్యాచ్ లోనైనా ఫస్ట్ విక్టరీ కొట్టాలని అయ్యర్ చూసినప్పటికీ ఇంగ్లాండ్ 4 వికెట్ల తేడాతో ఇండియాను దారుణంగా దెబ్బకొట్టింది. ఈ ఓటమితో అయ్యర్ పేరిట ఒక అన్‌వాంటెడ్ వరస్ట్ రికార్డ్ నమోదైంది. ఇండియా తరఫున మూడు కంప్లీట్ మ్యాచులకు కెప్టెన్సీ చేసి ఒక్కటంటే ఒక్క మ్యాచ్ లోనూ విక్టరీ సాధించలేకపోయిన ఫస్ట్ ఇండియన్ కెప్టెన్ గా అయ్యర్ హిస్టరీ క్రియేట్ చేశాడు. ఈ మ్యాచ్ 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ మచ్-హైప్డ్ ఇంటర్నేషనల్ డెబ్యూతో ఎంతో గ్రాండ్ గా స్టార్ట్ అయింది. కానీ లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ తన వరస్ట్ బౌలింగ్ తో పండగ వాతావరణాన్ని కంప్లీట్‌గా పాడుచేశాడు. మ్యాచ్ లో బిష్ణోయ్ వేసిన 17వ ఓవర్ లో ఏకంగా 29 రన్స్ సమర్పించుకుని మ్యాచ్ ను ఇంగ్లాండ్ చేతుల్లో పెట్టాడు. ఆ ఓవర్ ఫస్ట్ రెండు బంతులనూ బిష్ణోయ్ నో బాల్స్ వేసి భారీ బ్లండర్ చేశాడు. టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్ ఓటమికి పగ తీర్చుకోవాలని చూస్తున్న ఇంగ్లాండ్ 22 ఏళ్ల యంగ్ ఆల్‌రౌండర్ జాకబ్ బెథెల్ (46 బంతుల్లో 76 నాటౌట్) ఈ లక్కీ ఛాన్స్ ను పక్కాగా యూజ్ చేసుకుని మూడు భారీ సిక్సర్లు బాదాడు. దీంతో 191 రన్స్ ఛేజింగ్‌ను ఇంగ్లాండ్ మరో ఓవర్ మిగిలి ఉండగానే చాలా ఈజీగా ఫినిష్ చేసి సిరీస్ లో 1-0 లీడ్ సాధించింది. నిజానికి ఇంగ్లాండ్ ఛేజింగ్ చాలా దారుణంగా స్టార్ట్ అయింది. ఇండియా స్పీడ్‌స్టర్ అర్ష్‌దీప్ సింగ్ ఫస్ట్ ఓవర్ లోనే ఓపెనర్లు ఫిల్ సాల్ట్, జోస్ బట్లర్ లను అవుట్ చేసి ఇండియాకు అదిరిపోయే బ్రేక్ త్రూ ఇచ్చాడు. కానీ ఆ ఆనందం ఎక్కువ సేపు నిలవలేదు. క్రీజులోకి వచ్చిన ఇంగ్లాండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ కేవలం 15 బంతుల్లోనే 3 సిక్సర్లు, 2 ఫోర్లతో 39 రన్స్ చేసి అర్ష్‌దీప్ సింగ్ ఓవర్ లోనే 27 రన్స్ పిండుకుని కౌంటర్ అటాక్ స్టార్ట్ చేశాడు. అక్షర్ పటేల్ బౌలింగ్ లో బ్రూక్ లెగ్ సైడ్ లో ఇషాన్ కిషన్ కు క్యాచ్ ఇచ్చి అవుట్ అయినప్పటికీ, అప్పటికే అతను ఇంగ్లాండ్ విక్టరీకి కావలసిన సాలిడ్ ఫౌండేషన్ (పునాది) సెట్ చేశాడు. ఆ తర్వాత బెథెల్ తో జాయిన్ అయిన టామ్ బాంటన్ (32 బంతుల్లో 39 రన్స్) ఫోర్త్ వికెట్ కు ఏకంగా 67 రన్స్ క్రూషియల్ పార్ట్‌నర్‌షిప్ బిల్డ్ చేశారు. ఈ ఇద్దరూ ఇండియన్ స్పిన్నర్లను చాలా ఈజీగా హ్యాండిల్ చేశారు. ఇంగ్లాండ్ స్పిన్నర్లతో పోలిస్తే ఇండియా మెయిన్ స్పిన్నర్లు రవి బిష్ణోయ్ (4 ఓవర్లలో 0/60), వరుణ్ చక్రవర్తి (4 ఓవర్లలో 1/37) లు పిచ్ నుంచి ఎలాంటి సపోర్ట్ రాబట్టలేకపోయారు. ఇంగ్లీష్ స్పిన్నర్లు బాల్ ను గాల్లో స్లోగా వేసి వికెట్లు తీస్తే, మనవాళ్లు మాత్రం ధారాళంగా రన్స్ సమర్పించుకున్నారు. ఇండియా బౌలింగ్ లో కేవలం అక్షర్ పటేల్ (4 ఓవర్లలో 1/19) ఒక్కడే ఎకనామికల్ గా బౌలింగ్ చేసి వన్ మ్యాన్ షో చూపించినా లాభం లేకపోయింది. ఇక మంగళవారం జరిగే మూడో టీ20లోనైనా గెలిచి, సిరీస్ సమం చేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. లేకపోతే సిరీస్ గెలిచే అవకాశం కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.



# ఇదే నా చివరి ప్రపంచకప్..

**• క్రిస్టియానో రొనాల్డో కీలక ప్రకటన**




పోర్చుగల్ ఫుట్‌బాల్ సూపర్‌స్టార్ క్రిస్టియానో రొనాల్డో తన అంతర్జాతీయ కెరీర్‌పై ఒక కీలక ప్రకటన చేశాడు. ప్రస్తుతం జరుగుతున్న 2026 ఫిఫా ప్రపంచకప్ టోర్నమెంటే తన కెరీర్‌లో చివరిదని ఆయన స్పష్టం చేశాడు. స్పెయిన్‌తో జరగనున్న రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌కు ముందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తన భవిష్యత్తు ప్రణాళికలపై వస్తున్న ఊహాగానాలకు తెరదించాడు. ఈ సందర్భంగా రొనాల్డో మాట్లాడుతూ.. "ఈ ప్రపంచకప్‌ను వీలైనంత ఎక్కువగా ఆస్వాదించాలనుకుంటున్నాను. ఎందుకంటే ఇదే నా చివరి ప్రపంచకప్. అయితే, రేపటి మ్యాచే ఈ టోర్నీలో నా చివరి గేమ్ కాకూడదని ఆశిస్తున్నాను" అన్నాడు. 41 ఏళ్ల రొనాల్డోకు ఇది ఆరో ప్రపంచకప్ కావడం విశేషం. ఈ టోర్నీలో ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌లు ఆడి మూడు గోల్స్ సాధించాడు. వీటిలో ఒకటి నాకౌట్ దశలో చేసినదే. తన సుదీర్ఘ కెరీర్‌లో ప్రపంచకప్‌లలో మొత్తం 11 గోల్స్ నమోదు చేశాడు. రిటైర్మెంట్‌పై పదేపదే ప్రశ్నలు అడగవద్దని మీడియాను కోరాడు. "నేను ఎప్పుడు రిటైర్ అవ్వాలనుకుంటే అప్పుడే అవుతాను. మీరు కోరుకున్నప్పుడు కాదు. ఈ ప్రశ్న అడగడం సమయం వృథా. నా దృష్టి మొత్తం రేపటి మ్యాచ్‌పైనే ఉంది" అని స్పష్టం చేశాడు. జట్టు పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, "జట్టుకు సహాయం చేయడానికి నేను ఎప్పుడూ నా శరీరం, ఆత్మతో కట్టుబడి ఉంటాను. నేను ఆడుతున్నానా? లేదా? అన్నది ముఖ్యం కాదు. నా పాత్ర ఎప్పుడూ కీలకమే" అని వివరించాడు. ఇది తన చివరి ప్రపంచకప్ అయినప్పటికీ, టోర్నీ గెలవాలనే లక్ష్యంతోనే పోర్చుగల్ జట్టు ఇక్కడికి వచ్చిందని రొనాల్డో ధీమా వ్యక్తం చేశాడు. "ప్రపంచకప్ గెలవగలమనే నమ్మకం లేకపోతే మేము ఇక్కడ ఉండేవాళ్లం కాదు. ఇది ఒక అందమైన అనుభవం. ప్రతీ గేమ్‌లోనూ మా ఆటను మెరుగుపరుచుకుంటున్నాం. ఇప్పటికే కొన్ని పెద్ద జట్లు టోర్నీ నుంచి నిష్క్రమించాయి. మా జట్టు చాలా ప్రశాంతంగా ఉంది, మేము బాగా శిక్షణ పొంది, మ్యాచ్‌కు సిద్ధమయ్యాం" అని అన్నాడు. మొత్తంగా ఈ ప్రపంచకప్‌తో తన ప్రస్థానానికి ముగింపు పలకనున్నప్పటికీ, జట్టును విజేతగా నిలపాలనే గట్టి పట్టుదలతో రొనాల్డో ఉన్నట్లు స్పష్టమవుతోంది.

# రీఎంట్రీ ఇవ్వనున్న సంజూ శాంసన్!



టీ20 ప్రపంచకప్ గెలిచిన జోష్‌లో ఉన్న భారత్‌కు యూకే పర్యటన తీవ్ర నిరాశను మిగిల్చింది. వరుస ఓటములతో సతమతమవుతున్న వేళ, జట్టులోకి ప్రపంచకప్ హీరో సంజూ శాంసన్‌ను తిరిగి తీసుకోవాలనే డిమాండ్ ఊపందుకుంది. భారత జట్టు 2026 టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత ఆడిన నాలుగు మ్యాచ్‌లలో ఒక్కటంటే ఒక్కటి కూడా గెలవకపోవడం అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. ఐర్లాండ్, ఇంగ్లాండ్ చేతుల్లో టీమిండియా వరుసగా పరాజయాలు చవిచూసింది. ఈ క్రమంలోనే ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి చోటు కల్పించడం కోసం, ఏకంగా ప్రపంచకప్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచిన సంజూ శాంసన్‌పై వేటు వేశారు. కేవలం మూడు ఇన్నింగ్స్‌లలో విఫలమయ్యాడనే కారణంతో భారత్‌కు మూడో ప్రపంచకప్ అందించిన స్టార్ ఆటగాడిని పక్కన పెట్టడంపై ఇప్పుడు సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుత భారత తుది జట్టును పరిశీలిస్తే అగ్ర వరుసలోని ఏడుగురు బ్యాటర్లలో అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, అక్షర్ పటేల్, శివమ్ దూబే ఇలా ఏకంగా ఆరుగురు ఎడమచేతి వాటం ఆటగాళ్లే ఉన్నారు. ఒకే శైలి కలిగిన ఆటగాళ్లు వరుసగా ఉండటం వల్ల ప్రత్యర్థి బౌలర్లకు లైన్ అండ్ లెంగ్త్ మార్చాల్సిన అవసరం లేకుండా పోతోంది. ఇది బౌలర్ల పనిని మరింత సులువు చేస్తోంది. ఈ తరుణంలో కుడిచేతి వాటం కలిగిన సంజూ శాంసన్‌ను జట్టులోకి తీసుకుంటే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. మిడిల్ ఆర్డర్‌లో సమతుల్యత వస్తుంది. రెండో టీ20కి ముందు తిలక్ వర్మపై వేటు పడుతుందని భావించినప్పటికీ, అతను 11 బంతుల్లో 24 పరుగులు చేసి జట్టుకు మంచి ముగింపునిచ్చాడు. దీంతో ఇప్పుడు అందరి కళ్లు ఇషాన్ కిషన్‌పైనే పడ్డాయి. ఈ పర్యటనలో ఇషాన్ ప్రదర్శన దారుణంగా ఉంది. ఐర్లాండ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌లలో కేవలం 13 పరుగులు చేసిన ఇషాన్, ఇంగ్లాండ్‌పై ఆడిన రెండు మ్యాచ్‌లలో 49 పరుగులు మాత్రమే చేశాడు. ముఖ్యంగా రెండో టీ20లో అతను 40 బంతుల్లో 49 పరుగులు చేసినప్పటికీ, అతని నెమ్మదైన బ్యాటింగ్ (122 స్ట్రైక్ రేట్) వల్ల మిడిల్ ఓవర్లలో భారత్ వెనుకబడి మ్యాచ్‌ను చేజార్చుకోవాల్సి వచ్చింది. పిచ్‌పై బంతి కాస్త స్వింగ్ అయినా, బౌన్స్ అయినా ఇషాన్ కిషన్ తీవ్రంగా ఇబ్బంది పడుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అతను అంతర్జాతీయ టీ20లలో సాధించిన 1390 పరుగులలో ఏకంగా 1100 పరుగులు భారతదేశంలోని ఫ్లాట్ పిచ్‌లపైనే వచ్చాయి. ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఐర్లాండ్ వంటి దేశాలలో అతని స్ట్రైక్ రేట్ మరియు సగటు చాలా పేలవంగా ఉంది. ప్రస్తుత యూకే పర్యటనలో మూడో స్థానంలో ఆడుతున్న ఇషాన్ నాలుగు మ్యాచ్‌లలో కలిపి కేవలం 62 పరుగులు మాత్రమే చేసి ఘోరంగా విఫలమయ్యాడు.



# తిలక్ వర్మ సరికొత్త ప్రపంచ రికార్డు

భారత క్రికెట్‌లో సరికొత్త శకం మొదలైంది. సీనియర్ల గైర్హాజరీలో యువ ఆటగాళ్లు మైదానంలో పరుగుల వరద పారిస్తూ సరికొత్త రికార్డులను తమ పేరిట లిఖించుకుంటున్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టీ20 ఇంటర్నేషనల్ సిరీస్‌లో టీమిండియా యువ సంచలనం, వైస్ కెప్టెన్ తిలక్ వర్మ అద్భుత ప్రదర్శనతో అంతర్జాతీయ క్రికెట్ ప్రపంచాన్ని నివ్వెరపరిచాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో ఈ తెలుగు కుర్రాడు చెలరేగి ఆడి సరికొత్త మైలురాయిని అందుకున్నాడు. టీ20 ఇంటర్నేషనల్స్ చరిత్రలో అత్యంత తక్కువ వయస్సులోనే 1500 పరుగుల మార్కును దాటిన మొట్టమొదటి భారతీయ బ్యాటర్‌గా తిలక్ వర్మ చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో అతడు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి దిగ్గజాలను సైతం వెనక్కి నెట్టడం విశేషం. క్రికెట్ మైదానంలో రికార్డులు సృష్టించడం, అవి బద్దలవడం సహజమే అయినా.. దేశానికి చెందిన ఇద్దరు యువ తారల మధ్య జరిగిన ఈ పరుగుల పోటీ అభిమానులకు అసలైన మజాను అందించింది. ఇంగ్లాండ్ పర్యటనలో జులై 1వ తేదీన జరిగిన మొదటి టీ20 మ్యాచ్‌లో ఓపెనర్ అభిషేక్ శర్మ తన తుఫాన్ బ్యాటింగ్‌తో అంతర్జాతీయ



## ఏంటి అమ్మడు.. ఇది నువ్వేనా..? అప్పుడు చైల్డ్ ఆర్టిస్ట్.. ఇప్పుడు హీరోయిన్.

తెలుగు టెలివిజన్ రంగంలో , వెండితెరపై తన నటనతో, క్యూట్ లుక్స్‌తో ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది యంగ్ బ్యూటీ ప్రణవి మానుకొండ (గ్రాతీఖుఖుజఱ మీఖుఅబనిశీఅఖు). చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత సీరియల్స్, వెబ్ సిరీస్‌లు, సినిమాలతో బిజీగా మారిన ఈ తెలుగు అమ్మాయి తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన కొన్ని ఫొటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ హల్‌చల్ చేస్తున్నాయి. బ్లాక్ కలర్ శారీలో ఆమె దిగిన అందమైన ఫొటోలు కుర్రకారు గుండెల్లో మంటలు రేపుతున్నాయి.సాంప్రదాయ కట్టులో వెస్ట్రన్ గ్లామర్ జోడించినట్లు ఉన్న ఈ లుక్ అందరినీ ఆకట్టుకుంటోంది. సాధారణంగానే బ్లాక్ కలర్ దుస్తుల్లో ఎవరైనా సరే చాలా ప్రత్యేకంగా కనిపిస్తారు. ఇక ప్రణవి మానుకొండ విషయానికి వస్తే, ఆమె ఎంపిక చేసిన ఈ నల్లటి శారీ ఆమె స్కిన్ టోన్‌కు పర్ఫెక్ట్‌గా సూట్ అయింది. సింపుల్ బ్లాక్ శారీకి గోల్డెన్ బోర్డర్ రావడం, దానికి మ్యాచింగ్‌గా స్లీవ్‌లెస్ బ్లౌజ్ ధరించడం ఆమె లుక్‌ను మరింత ఎలివేట్ చేసింది. దీనికి తోడుగా ఆమె పెట్టుకున్న పొడవాటి జుంకాలు, చేతికి వేసుకున్న గాజులు ఈ లుక్‌కు అదనపు ఆకర్షణగా నిలిచాయి. చిరునవ్వులు చిందిస్తూ ఆమె ఇచ్చిన పోజులు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి.సాంప్రదాయ కట్టులో వెస్ట్రన్ గ్లామర్ జోడించినట్లు ఉన్న ఈ లుక్ అందరినీ ఆకట్టుకుంటోంది. సాధారణంగానే బ్లాక్ కలర్ దుస్తుల్లో ఎవరైనా సరే చాలా ప్రత్యేకంగా కనిపిస్తారు. ఇక ప్రణవి మానుకొండ విషయానికి వస్తే, ఆమె ఎంపిక చేసిన ఈ నల్లటి శారీ ఆమె స్కిన్ టోన్‌కు పర్ఫెక్ట్‌గా సూట్ అయింది. సింపుల్ బ్లాక్ శారీకి గోల్డెన్ బోర్డర్ రావడం, దానికి మ్యాచింగ్‌గా స్లీవ్‌లెస్ బ్లౌజ్ ధరించడం ఆమె లుక్‌ను మరింత ఎలివేట్ చేసింది. దీనికి తోడుగా ఆమె పెట్టుకున్న పొడవాటి జుంకాలు, చేతికి వేసుకున్న గాజులు ఈ లుక్‌కు అదనపు ఆకర్షణగా నిలిచాయి. చిరునవ్వులు చిందిస్తూ ఆమె ఇచ్చిన పోజులు నెటిజన్లను ఈ ఫొటోలను ప్రణవి తన అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో పంచుకోగానే క్షణాల్లో వైరల్‌గా మారాయి. ఆమె అభిమానులు, నెటిజన్లు లైకులు, కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. “బ్లాక్ శారీలో తెలుగు అందం అద్భుతంగా ఉంది”, “అచ్చమైన తెలుగింటి ఆడపిల్లలా మెరిసిపోతున్నావు”, “సింప్లిసిటీకి కేరాఫ్ అడ్రస్” అంటూ కామెంట్ల రూపంలో ప్రశంసలు గుప్పిస్తున్నారు. గ్లామర్ డోస్ పెంచినప్పటికీ, ఎక్కడా శృతిమించకుండా ఎంతో హుందాగా ఈ ఫొటోషూట్ ఉండటంతో అందరి నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. ఈ

## రెండేళ్లు దూరంగా ఉన్నా.. క్షమించండి..



లెనిన్ చిత్రం ప్రి-రిలీజ్ ఈవెంట్లో యువ నటుడు అఖిల్ అక్కినేని ఎమోషనల్ స్పీచ్ ఇచ్చారు. చాలా కాలం తర్వాత అడియన్స్ ముందుకు వస్తున్న ఆయన.. తన మాటలతో ఆకట్టుకున్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా తాను ప్రేక్షకులకు దూరంగా ఉన్నానని, వారిని కమ్యూనికేట్ చేయలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. వైజాగ్‌లో జరిగిన ఒక ఈవెంట్‌లో, అలాగే ఈ ప్రి-రిలీజ్ వేడుకలో కూడా దీనికి క్షమాపణలు కోరారు. “ఇవాళ ఒక పాజిటివ్ మైండ్ సెట్ తో వచ్చాను, అది లెనిన్” అని ఆయన అన్నారు. తనను ప్రేక్షకులు తమ ఇంటి బిడ్డగా భావించి, ఇంటికి తీసుకెళ్లిపోవాలని కోరారు. అప్పుడే తాను సంతోషంగా ఉంటానని, ఆ ప్రయత్నమే లెనిన్ అని స్పష్టం చేశారు. ఈ చిత్ర దర్శకుడు మురళి కిషోర్ గురించి మాట్లాడుతూ, రెండు సంవత్సరాల క్రితం ఆయనను కలిసినప్పుడు చెప్పిన అద్భుతమైన కథ తన మనసులో రన్ అవుతున్న బాధ, ప్రయాణాన్ని ప్రతిబింబించిందని అఖిల్ అన్నారు. కథ వినగానే మురళిని కౌగిలించుకుని, ఈ కథను ఇంకెవరితోనూ చేయవద్దని కోరినట్లు గుర్తు చేసుకున్నారు. మురళి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ, తమ కృతజ్ఞతను జూలై 10న లెనిన్ చిత్రం ద్వారా చూపుతామని హామీ ఇచ్చారు.చిత్ర నిర్మాత వంశీతో తన అనుబంధాన్ని వివరిస్తూ, రెండు సంవత్సరాల క్రితం తాము పార్ట్‌నర్స్‌గా కలిసి ఒక గొప్ప సినిమా చేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. కేవలం హిట్ కొట్టడం లేదా బ్లాక్‌బస్టర్ సాధించడం మాత్రమే కాకుండా, అందరికీ ఒక మంచి సినిమాను, కొత్త అనుభూతిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఈ ప్రయాణంలో ఎంతోమంది చేతులు కలిపారని, వారి కృషే ఈరోజు తనను ఈ వేదికపై వర్క్ సాటిస్ఫాక్షన్‌తో నిలబెట్టిందని అన్నారు. ఎడిటర్ నవీన్ నూలి, కొరియోగ్రాఫర్‌లు, ఏడీలు, డీఓపీ లియోన్ బ్రిట్టో వంటి అనేక మంది చిత్ర బృంద సభ్యుల కృషిని ప్రశంసించారు.సంగీత దర్శకుడు తమన్ సినిమాకు ప్రాణం పోశారని, గత రెండు మూడు రోజులుగా బ్యాక్

## ఒకే ఒక్క సినిమాతో కుర్రాళ్లను కట్టిపడేసింది.



ఓరి దేవుడా సినిమాతో తెలుగుతెరకు పరిచయమైంది క్యూట్ బ్యూటీ మిథిలా పాల్కర్.. ఈ సినిమాలో మిథిలా అందంతో , క్యూట్ స్మైల్ తో స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచింది. తన స్మైల్ తో అభిమానులను మాత్రం గట్టిగానే సంపాందించి ఈ ముంబై ముద్దుగుమ్మ. తెలుగులో ఈ చిన్నది ఒకే ఒక్క సినిమా చేసింది. చేసింది ఒక్క సినిమానే కానీ కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్ గా మారింది ముద్దుగుమ్మ మిథిలా పాల్కర్.

పాల్కర్ 2014లో మరాఠీ భాషా షార్ట్ ఫిలిం మజా హనీమూన్‌లో తొలిసారిగా నటించింది.అలాగే ఈ బ్యూటీ హిందీ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. సినిమా కట్టి బట్టి ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది మిథిలా పాల్కర్. మరాఠీలో మురాంబ అనే సినిమాతో మెప్పించింది. ఈ సినిమాకు గాను ఫిల్మ్‌ఫేర్ మరాఠీ అవార్డు గెలుచుకుంది ఈ సుందరి. పాల్కర్ 2014లో మరాఠీ భాషా షార్ట్ ఫిలిం మజా హనీమూన్‌లో తొలిసారిగా నటించింది.అలాగే ఈ బ్యూటీ హిందీ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. సినిమా కట్టి బట్టి ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది మిథిలా పాల్కర్. మరాఠీలో మురాంబ అనే సినిమాతో మెప్పించింది. ఈ సినిమాకు గాను ఫిల్మ్‌ఫేర్ మరాఠీ అవార్డు గెలుచుకుంది ఈ సుందరి. సినిమా అభిమానులకు ‘కారవాన్’, వెబ్ ప్రియులకు ‘లిటిల్ థింగ్స్’ తెలిస్తే.. మిథిలా పాల్కర్ తెలిసినట్టే! ఆమె నటనకు ఎంత మంది ఫ్యాన్స్ ఉన్నారో.. ఆమె ఫ్యాషన్‌కూ అంతేమంది ఫాలోవర్స్ ఉన్నారు. సినిమాలతోనే కాదు వెబ్ సిరీస్ లతోనూ ఆకట్టుకుంది మిథిలా పాల్కర్. అలాగే 4వ ఫిల్మ్‌ఫేర్ అవార్డులు మరాఠీ, ఐరీల్ అవార్డ్స్ 2019, క్రిటిక్స్ ఛాయిస్ టెలివిజన్ అవార్డులు, ఫిల్మ్‌ఫేర్ ఞ అవార్డులు అందుకుంది మిథిలా పాల్కర్. సినిమా అభిమానులకు ‘కారవాన్’, వెబ్ ప్రియులకు ‘లిటిల్ థింగ్స్’ తెలిస్తే.. మిథిలా పాల్కర్ తెలిసినట్టే! ఆమె నటనకు ఎంత మంది ఫ్యాన్స్ ఉన్నారో.. ఆమె ఫ్యాషన్‌కూ అంతేమంది ఫాలోవర్స్ ఉన్నారు. సినిమాలతోనే కాదు వెబ్ సిరీస్ లతోనూ ఆకట్టుకుంది మిథిలా పాల్కర్. అలాగే 4వ ఫిల్మ్‌ఫేర్ అవార్డులు మరాఠీ, ఐరీల్



## ఏంటి మేడమ్.. ఇది మీరేనా!

పై ఫొటోలో ఉన్నదెవరో గుర్తు పట్టారా? ఈ తరం జనరేషన్ అయితే ఈ బ్యూటీని గుర్తు పట్టడం కొంచెం కష్టమే. పాత సినిమాలు బాగా చూసే వారైతే సులభంగా గుర్తు పట్టేసి ఉంటారు. అందులోనూ 1990-2000 జనరేషన్ ఆడియెన్స్ కు ఈ ముద్దుగుమ్మ బాగా పరిచయం. గతంలో తెలుగుతో పాటు పలు దక్షిణాది భాషల్లోనూ స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన ఈ అందాల తార ఇప్పుడు సహాయక నటిగా రాణిస్తోంది. అదే క్రమంలో సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటూ ఎప్పటికప్పుడు తన సినిమాలు, షూటింగ్స్, షోలు, ఇతర వ్యక్తిగత విషయాలను పంచుకుంటుంది. అంతేకాదు గ్లామరస్ ఫోటోషూట్స్‌తోనూ అలరిస్తుంటుంది. అలా తాజాగా ఓ ఫోటో షూట్ లో పాల్గొని అందుకు సంబంధించిన పిక్స్ ను సోషల్ మీడియాలో షేర్ చేసింది. అంతే క్షణాల్లో ఒక్కసారిగా ఈ ఫొటోలు వైరల్ గా మారాయి. ఎక్కువగా చీర, పంజాబీ డ్రెస్సులో కనిపించే ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు మాత్రం రిప్డ్ జీన్స్ (చిరిగిన) ప్యాంట్, వెరైటీ షర్ట్ ధరించి ఫోటోలకు పోజులిచ్చింది. దీంతో నెటిజన్లు ఆశ్చర్యపోయారు? ఏంటి మేడమ్ ఇది మీరేనా? అంటూ కామెంట్స్ పెడుతున్నారు. మరి ఈ హీరోయిన్ ఎవరో గుర్తు పట్టారా?50 ఏళ్లు దాటినా 20 ఏళ్ల హీరోయిన్ లా కనిపిస్తోన్న ఈ ముద్దుగుమ్మ మరెవరో కాదు సిమ్రాన్. ఒకప్పుడు దక్షిణాదిలో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన ఈ ముద్దుగుమ్మ కెరీర్ పీక్స్ లో ఉండగానే పెళ్లి చేసుకుంది. దీపక్ బగ్గాతో కలిసి వైవాహిక బంధంలోకి అడుగు పెట్టింది. ప్రస్తుతం ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు. కాగా ఇప్పుడు పిల్లలు బాగా పెద్దవడంతో మళ్లీ సినిమాలు చేస్తోంది సిమ్రాన్. సహాయక నటిగా బిజీ బిజీగా ఉంటోంది. గతేడాది శబ్దం, టూరిస్ట్ ఫ్యామిలీ, గుడ్ బ్యాడ్ అగ్లీ వంటి సూపర్ హిట్ సినిమాల్లో నటించిన సిమ్రాన్ ప్రస్తుతం రజనీకాంత్ ధర్మన్ సినిమాలో కనిపించనుంది. ఇప్పుడీ ఫొటో షూట్ కూడా రజనీ సినిమా కోసమే చేసినట్లు తెలుస్తోంది.

## మహేష్ బాబు ఇచ్చిన వాయిస్ ఓవర్ వెలకట్టలేనిది.



సూపర్‌స్టార్ మహేష్ బాబు, నమ్రతా శిరోద్కర్ జిఎంబి ఎంటర్‌టైన్‌మెంట్, ప్రముఖ దర్శకుడు వెంకటేష్ మహా దర్శకత్వంలో, వెర్సటైల్ యాక్టర్ సత్యదేవ్ కథానాయకుడిగా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సైకాలజికల్ థ్రిల్లర్ ‘రావు బహదూర్’ చిత్రాన్ని సగర్వంగా సమర్పిస్తున్నారు. వెంకటేష్ మహా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏంఎస్ మూవీస్, శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి, అనురాగ్ రెడ్డి ఎ శరత్ చంద్ర నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, పాటలు, టీజర్లు సినిమాపై అంచనాలు పెంచాయి. ‘రావు బహదూర్’ చిత్రం జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో సత్యదేవ్ విలేకరలు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.సినిమా చూసిన తర్వాత చాలా నమ్మకం వచ్చింది. మేము సినిమా మొదలుపెట్టినప్పుడు “మునుపెన్నడూ చూడని విధంగా తెలుగు సినిమా” అనే ట్యాగ్‌లైన్‌ను అనుకున్నాము. మహేష్ బాబు గారు ఈ సినిమా చూసిన తర్వాత కూడా అదే ట్యాగ్‌లైన్ చెప్పారు. ఇప్పటివరకు సినిమా చూసిన ఫిలిం మేకర్స్ కూడా “మునుపెన్నడూ చూడని తెలుగు సినిమా” అని చెబుతున్నారు. ఇదంతా మాకు సినిమా చూసిన తర్వాత వచ్చిన నమ్మకమే. ఇది కంప్లీట్ సైకాలజికల్ డ్రామా. మ్యాజికల్ రియలిజం, డార్క్ కామెడీ సబ్‌జానర్స్‌గా ఉంటాయి. ఏదైనా మెటాఫర్‌ను విజువల్‌గా చేసి చూపించడం మ్యాజికల్ రియలిజం. కాకపోతే, కొన్నిసార్లు ఇది హారర్‌లా అనిపించవచ్చు. టీజర్‌లో మీరు వేర్లు వెంటాడుతున్న విజువల్ ఒకటి చూసి ఉంటారు. మీరు థియేటర్‌లో చూస్తున్నప్పుడు అది ప్రేక్షకులకు చాలా క్లియర్‌గా అర్థమవుతుంది.ఈ కథ అనుకున్నప్పుడే మీ క్యారెక్టర్ మేకప్ ఇంత ఛాలెంజింగ్‌గా ఉంటుందని అనుకున్నారా అన్న ప్రశ్నకు జవాబిస్తూ.. మనం మామూలుగా చేసే సినిమాల కంటే 300 శాతం ఎక్కువగా ఈ సినిమాకు కష్టపడాలని తెలుసు. అలాగే ఇది హెవీ మేకప్ సినిమా అని కూడా తెలుసు. కమల్ హాసన్ గారు, సూర్య గారు, విక్రమ్ గారు ఇలాంటి హెవీ మేకప్ సినిమాలు ప్రయత్నిస్తుంటారు. అది చూస్తున్నప్పుడు నేను కూడా ఎప్పుడైనా అలాంటి సినిమా

## ఊరు నుంచి ఆ హీరోకి తలకాయ కూర పంపించా.



తెలుగు సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేసుకున్న నటుడు రచ్చ రవి. జబర్దస్త్ తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా మారిపోయాడు రచ్చ రవి. నందమూరి బాలకృష్ణతో జబర్దస్త్ రచ్చ రవికి ఏర్పడిన అనుబంధం, ఆయన వ్యక్తిత్వంపై రవి గతంలో ఒక ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. బాలయ్యతో తనకున్న ప్రత్యేకమైన జ్ఞాపకాలను, ఆయన పట్ల తనకున్న గౌరవాన్ని పంచుకున్నారు. రవి మాట్లాడుతూ.. రవి బాలకృష్ణకు ప్రత్యేకంగా తన స్వగ్రామం నుంచి ప్రేమగా తలకాయ కూర పంపిన ఘటనతో వారి బంధం మరింత బలపడిందని. బాలయ్య ఆ కూరను మెచ్చుకుంటూ, బాలయ్య తనకు స్వయంగా ఫోన్ చేసి, “టిఫిన్లో తిన్న, లంచ్లో తిన్న, ఫ్రిడ్జ్లో పెట్టుకొని మరీ తిన్న రవి. టేస్ట్ చాలా బాగుంది. అమ్మకు చెప్పు. అమ్మ దీవెనలు నాకు, నా దీవెనలు నీకు ఎప్పుడూ ఉంటాయి” అని చెప్పడం రవిని ఎంతగానో ఆశ్చర్యపరిచిందట. ఒక పెద్ద స్టార్ స్వయంగా ఇలా ఫోన్ చేసి అభినందించడం, ఆశీర్వదించడం రవికి జీవితంలో మరిచిపోలేని అనుభూతినిచ్చిందని తెలిపాడు.ఆ తర్వాత, దుబాయ్‌లో జరిగిన ఐఫా అవార్డుల వేడుకలో బాలకృష్ణ తనను “రచ్చ రవన్న” అని పిలవడం రవికి ఇంకో అద్భుతమైన క్షణంగా నిలిచిందని అన్నారు. “ఆయనకున్న హోదాకు నన్ను రవి అనొచ్చు, ఒరేయ్ అనొచ్చు, తమ్ముడు అనొచ్చు. కానీ బాలయ్య బాబు గారి నోట్లోకెళ్ళి రచ్చ రవన్న అని పిలిపించుకుంటే ఎట్లుంటది అన్న?” అని రవి ఆనందంగా పంచుకున్నారు. ఈ సంఘటన బాలకృష్ణ అందరి పట్ల చూపించే అపారమైన గౌరవానికి నిదర్శనమని రవి తెలిపారు.భగవంత్ కేసరి సినిమా షూటింగ్ సమయంలో బాలకృష్ణ ప్రదర్శించిన క్రమశిక్షణ, వినయం రవిని ఎంతగానో ఆకట్టుకున్నాయట. రాత్రిపూట షూటింగ్‌లు అయినప్పుడు, తెల్లవారుజామున రెండు గంటలకు కూడా, బాలకృష్ణ వెళ్లే ముందు డైరెక్టర్ అనిల్ రావిపూడి, నటి కాజల్, కెమెరామెన్‌కి చెప్పి, వారి అనుమతి తీసుకుని వెళ్లేవారట. “రచ్చ రవన్న ఎక్కడ ఉన్నాడు అని అడిగి, నేను వెళ్లొస్తా, మళ్ళీ నేను మూడన్నరకే లేవాలి” అని చెప్పి వెళ్లడం ఆయన ఉన్నత వ్యక్తిత్వానికి నిదర్శనమన్నారు. ఈ సంఘటనల ద్వారా బాలయ్య ఎంత పద్ధతిగా, మర్యాదగా ఉంటారో రవి తెలిపారు. సాధారణంగా బాలకృష్ణ గురించి వినే అనేక విషయాలు నిజం కాదని, స్వయంగా కలిశాక ఆయన మర్యాద, క్రమశిక్షణ తనను


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com